సమావేశము - II
వాల్యూం - I
నెం. 3

వెల : రూ. 46-00
25 ఫిబ్రవరి, 2019
సోమవారం,
(శక సం. 1940,
మాఘ బ - 6)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

1.	సంతాప ప్రతిపాదన	...	1
2.	ఉప సభాపతి ఎన్నిక	...	1
3.	ప్రభుత్వ బిల్లులు:	...	17
	1. తెలంగాణ ద్రవ్య వినిమయ (ఓట్ ఆన్ అకౌంట్) బిల్లు, 2019 (2019 సం.పు ఎల్. ఎ. బిల్లు నెం. 3)		
	2. తెలంగాణ ద్రవ్య వినిమయ బిల్లు, 2019 (2019 సం.పు. ఎల్. ఎ. బిల్లు నెం. 4)		
4.	రెండవ సమావేశపు గణాంకాలు	...	54

తెలంగాణ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ శ్రీ హనుమంత్ షిండే శ్రీ ముంతాజ్ అహ్మద్ ఖాన్ శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి శ్రీ బి. కమలాకర్ శ్రీ బి. సంజీవరావు శ్రీమతి బి. ప్రమీల శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ డి. శ్రీనివాసులు
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ కె. భాస్కర శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

(రెండవ సమావేశము - మూడవ రోజు)

సోమవారం, ఫిబ్రవరి 25, 2019

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

సంతాప ప్రతిపాదన

మిస్టర్ స్పీకర్:- సభ్యులు తమ తమ స్థానాలలో ఆసీనులు అవ్వండి. Now, I will take up the Condolence Motion.

హైదరాబాద్ జిల్లాలోని కార్వాన్ శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ బద్దం బాల్‌రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి గారు 1962లో జనసంఘ్‌లో చేరి క్రియాశీల రాజకీయాలకు శ్రీకారం చుట్టారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కూడా పనిచేశారు. వీరు 1985-1989, 1989-1994 మరియు 1994-1999లలో మూడు పర్యాయాలు కార్వాన్ శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. 1989 నుండి 1994 వరకు శాసనసభలో భారతీయ జనతా పార్టీ విప్‌గా పని చేశారు. వీరు ప్రజలకు ముఖ్యంగా అణగారిన వర్గాల వారికి నిస్వార్థ సేవలు అందించడం మరియు ఎస్.సి., ఎస్.టి.ల పురోగతికి ఎంతో కృషి చేశారు.

వీరు పలు సామాజిక సంస్థలకు మరియు కార్మిక సంఘాలకు సలహాదారుగా మరియు చీఫ్ పాట్రన్‌గా సేవలందించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని సేవలందించారు. వీరు 2019, ఫిబ్రవరి 23వ తేదీన అనారోగ్యంతో మరణించారు. వీరి వయస్సు 74 సంవత్సరాలు.

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటిద్దాం.

(సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది.)

Election of Deputy Speaker:

ANNOUNCEMENT

MR. SPEAKER:- I am to announce to the House that up to 5.00 P.M., on 23rd February 2019 i.e., the time and date fixed for receiving the nominations for Election to the Office of the Deputy Speaker, the following nominations have been received:

Sl. No.	Member nominated	Name of the Proposer
1.	Sri T. Padma Rao	Sri K. Taraka Rama Rao
2.	Sri T. Padma Rao	Sri Talasani Srinivas Yadav
3.	Sri T. Padma Rao	Sri Duddila Sridhar Babu
4.	Sri T. Padma Rao	Sri MD. Moazam Khan
5.	Sri T. Padma Rao	Sri T. Raja Singh

I am further to announce to the House that Sri T. Padma Rao has been elected unanimously to the Office of the Deputy Speaker, since Sri. T. Padma Rao is the only candidate who has filed the nomination. I heartily congratulate Sri T. Padma Rao and extend my best wishes to him in discharging his functions as Deputy Speaker of the 2nd Telangana Legislative Assembly.

Now, I request Sri T. Padma Rao to occupy the Chair. I also request the Hon'ble Chief Minister, Hon'ble Leader of Opposition, Hon'ble Minister for Legislative Affairs and all other Floor Leaders to conduct him to the Chair.

(ఉప సభాపతిగా ఎన్నికైన శ్రీ టి. పద్మారావు గారిని కరతాళ ధ్వనుల మధ్య గౌరవ ముఖ్యమంత్రి, గౌరవ ప్రతిపక్ష నాయకులు, గౌరవ శాసన సభ వ్యవహారాల మంత్రి, ఇతర పార్టీల నాయకులు సగౌరవముగా తోడ్కొని వెళ్లి అధ్యక్ష స్థానములో ఆసీనులను గావించారు)

(అధ్యక్ష స్థానంలో గౌరవ ఉప సభాపతి ఉన్నారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– గౌరవ ముఖ్యమంత్రి గారు...

10.10 ఉ. **SRI K.CHANDRASHEKHAR RAO (GAJWEL):-** Hon'ble Deputy Speaker Sir, ఈ రోజు తమరు మన శాసనసభ ఉపసభాపతిగా ఎన్నిక కావడం నాకు వ్యక్తిగతంగా చాలా సంతోషాన్ని, ఆనందాన్ని కలిగిస్తున్నది. గత ఇరవై సంవత్సరాల నుంచి మీతో ఉన్న సాన్నిహిత్యం, ఉద్యమ సందర్భంలో మీరు కనబరచినటువంటి ఏకాగ్రత మరియు దీక్ష, పట్టుదల ఎన్ని జన్మలెత్తినా కూడా మరిచిపోయే పరిస్థితి కాదు. 2001వ సంవత్సరంలో తెలంగాణ సమాజం, తెలంగాణ ప్రజలు ఒక ఎడారి ప్రయాణంలాగా, ఎటుపోతుందో, ఏమవుతుందో తెలియనటువంటి పరిస్థితుల్లో పిడికెడు మందితో ప్రారంభమైన ఉద్యమంలో తమరు అందరికంటే ముందు కదనరంగంలోకి దూకి, జంటనగరాల నుండి ఉద్యమానికి ప్రాతినిధ్యం వహించిన ఘట్టం ఎవరూ కూడా మరిచిపోలేనటువంటిది. అప్పటికే మీకు రాజకీయాలు కొత్త కాదు. కార్పొరేటర్‌గా ఎన్నుకోబడి, ప్రజాసేవలో ఉన్నారు. ఒకటి కాదు, రెండు పర్యాయాలు మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్‌కి కార్పొరేటర్‌గా తమరు ఎన్నుకోబడ్డారు. పార్టీ రాజకీయాల్లో కూడా చురుకైన పాత్ర పోషించారు.

వాటన్నింటిని వదులుకొని ఖచ్చితంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించాలి, అది ప్రజల ధర్మమైన కోరిక అని ఆ రోజు తమరు నిర్ణయం తీసుకుని, ఉద్యమంలోకి వచ్చారు. అన్నిటికీ మించి, అందరి ఆలోచనలకు మించి, తెలంగాణ రాష్ట్ర సమితి యొక్క ప్రథమ బహిరంగ సభ సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగింది. దాని కొరకు తమరు రాత్రింబవళ్లు శ్రమించి, ఏ విధంగా ఆ సభను విజయవంతం చేసారో మా కళ్లల్లో ఇప్పటికీ మెదులుతున్నది. కొత్త పార్టీ అయినా, కొత్త సంస్థ అయినా తమరు ఈ బహిరంగ సభ గురించి చాలా కష్టపడి, అన్ని విధాల ఆ సభను విజయవంతం చేసి, తద్వారా తెలంగాణ ఉద్యమం వైపు దేశం దృష్టిని ఆకర్షించడానికి తమరు పడిన శ్రమను తెలంగాణ ప్రజలు ఏ రోజున కూడా మరిచిపోరు. అదే విధంగా తమరు మూడుసార్లు శాసన సభకు ఎన్నుకోబడ్డారు. 2004, 2014 మరియు 2018లో జరిగిన ఎన్నికల్లో తమరు గెలవడం జరిగింది. ఒక నిగర్వి‌గా, నిరాడంబరుడిగా, క్రియాశీలత ఉన్నటువంటి గొప్ప వ్యక్తిగా తమకు పేరు ప్రతిష్టలు వచ్చాయి.

ఆ నేపథ్యంలోనే ఆనాటి సమైక్య పాలకులు ఈ శాసన సభలో ఎంత చెప్పినా వినలేదు. ఎంత అరిచినా, ఫీ పెట్టినా కూడా వినకుండా రంగారెడ్డి జిల్లా మరియు జంట నగరాలలో కల్లు దుకాణాలు అన్నీ మూసివేశారు. ఆ సందర్భంలో మనందరం దానిని వ్యతిరేకించి, పోరాటం చేసాము. అందులో తమరు అగ్రభాగాన ఉండి పోరాడారు. కాని ఆ రోజు ప్రభుత్వాలు వినలేదు. పెడచెవిన పెట్టారు. 2014లో తమరు ఎక్సైజ్ మంత్రి అయిన తరువాత at one pen stroke వాటన్నిటిని కూడా మళ్లీ తెరిపించి, ఆ గీత కార్మికులను మనం అద్భుతంగా ఆదుకోవడం జరిగింది. అది తమ నాయకత్వంలోనే సాధ్యమయింది. తమరు కూడా ఆ సామాజిక వర్గానికి చెందినవారే కాబట్టి, ఆ బాధ సమగ్రంగా తమకు తెలుసు కాబట్టి, క్యాబినెట్‌లో కూడా అందరు మినిస్టర్స్‌కి చెప్పి, వారిని ఒప్పించి, ఏకగ్రీవంగా మనం ఆ రోజు తీర్మానం పాస్ చేసాము. ఇక్కడ ఒక విషయం చాలా మందికి తెలియదు. హైదరాబాద్‌లో కల్లు దుకాణాలంటే చిన్న విషయం కాదు. ఇక్కడ జరిగే ఆ వ్యాపారానికి తెలంగాణలో సుమారు ముప్పై, నలభై తాలూకాలకు సంబంధం ఉంటుంది. అక్కడ ఉండే గీత కార్మికులు ఆ వృత్తి మీద ఆధారపడి, బతుకుతుంటారు. వెరసి లక్షమంది గీత కార్మికుల పొట్ట ఆనాడు సమైక్య పాలకులు కొడితే, తమరి ద్వారా వారందరూ తిరిగి పొట్టపోసుకోవడానికి ఈ అవకాశం కల్పించిన ఘనత తమకే దక్కుతుంది. అదే విధంగా తమ నాయకత్వంలోనే ఈత, తాటి వనాలు పెంచే కార్యక్రమంగాని, గౌడ సామాజిక వర్గం అనుభవించే కష్టాలు తొలగించడానికి అనేక చర్యలు తమ నాయకత్వంలోనే చేపట్టడం జరిగింది. తమరు ఎక్సైజ్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు చెట్ల పన్నుని కూడా శాశ్వతంగా రద్దుచేసిన ఘనత తమకు, తమ ద్వారా తెలంగాణ ప్రభుత్వానికి దక్కిందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

ఆ విధంగా తమరు ఉన్నత పదవులు అధిరోహించినా, సామాజిక వర్గానికి చెందిన సమస్యలుగాని, పేద ప్రజలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించడంలో అందరికన్నా అగ్ర భాగాన నిలిచారు. జంటనగరాలలో టిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడంలో కూడా తమరి పాత్ర అనిర్వచనీయమైనటువంటిది. కొన్ని సంఘటనలు గుర్తుకు వస్తుంటాయి. సికింద్రాబాద్ అమ్మవారి బోనాల పండుగ వచ్చిందంటే, గత ఇరవై ఏళ్లలో 14, 15 సంవత్సరాల పాటు, నేను ఎప్పుడన్నా బయట ఊరికి వెళ్లినప్పుడు తప్ప, అమ్మవారి బోనాలు అంటే అమ్మవారి పూజ, దర్శనం తరువాత, పద్మారావుగారి ఇంట్లో భోజనం తప్పనిసరి. తమరు అంత అథారిటీగా, ప్రేమతో పిలుస్తారు. అంటే అది ఒక రాజ్యాంగవిధితమైన డ్యూటీలాగా ఉండేది. ఎప్పుడైనా మేము మిస్ అయితే గిల్టీగా ఫీలయ్యేవాళ్లం. అంత ఆప్యాయంగా, అంత ప్రేమ భావంతో తమరు మమ్మల్ని మీ ఇంటికి పిలిచి, భోజనం పెట్టేవారు.

తమ నియోజకవర్గ ప్రజలను కూడా ఎంతో ప్రేమగా, పాత తెలంగాణ పద్ధతుల్లో సంభోదించేవారు. వృద్ధ మహిళలను కాని, మరొకరిని గాని, ముస్లిం సోదరులను గాని, చాలా ఆప్యాయతతో తమరు పలకరించే పద్ధతి చాలామందిని ఆకట్టుకునేది. ప్రజా జీవితంలో అటువంటి పద్ధతులను అవలంభించడం ద్వారా గొప్ప పేరు, ప్రఖ్యాతి సంపాదించుకోవచ్చు. ఎన్నికలలో కూడా అద్భుతమైన విజయం సాధించవచ్చునని తమరు నిరూపించారు. అది మా అందరికి, ముఖ్యంగా యువ శాసనసభ్యులకు ఆదర్శంగా ఉంటుంది. పదవి వచ్చినా రాకున్నా, గెలిచినా, గెలవకపోయినా తమరి నిగర్వితనం గాని, గొప్పతనాన్ని కూడా తమరు ఏనాడూ కూడా కోల్పోలేదు. గౌరవప్రదంగా, అదే చిరునవ్వుతో, సేమ్ బ్యాలన్స్‌తో ఓటమిలోను, గెలుపులోను ఒకటే పద్ధతిలో వ్యవహరించిన వ్యక్తి తమరు.

ఈ రోజు తమరు రాష్ట్ర ప్రజాస్వామిక అత్యున్నత వేదికపైన ఉప సభాపతిగా స్థానాన్ని అలంకరించడానికి పైన చెప్పినవన్నీ కూడా దోహదపడ్డాయి. అందుకు వ్యక్తిగతంగా నేను తమరిని అభినందించడమే కాదు, మొత్తం శాసనసభ్యుల పక్షాన, శాసనసభ పక్షాన సభా నాయకుడిగా తమరికి హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేసుకుంటున్నాను. తమరికి భగవంతుడు మరెన్నో ఉన్నత పదవులు, ఉన్నత శిఖరాలు అధిరోహించే అవకాశం కల్పించాలని, తమరు నిండు నూరేళ్లు సంపూర్ణమైన ఆరోగ్యంతో జీవించాలని, కుటుంబ సభ్యులతో వంద సంవత్సరాలు సంతోషంగా జీవితం గడపాలని, నూతన తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం యొక్క సేవలో తమ శేష జీవితం అంకితం కావాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క (మధిర):- అధ్యక్షా, ఉపసభాపతిగా తమరు ఎన్నికైనటువంటి ఈ శుభ సందర్భంలో మా కాంగ్రెస్ శాసనసభ పక్షం నుంచి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేసుకుంటున్నాను. తమరి ఎన్నిక కొరకు ఈ శాసనసభలో ఉన్నటువంటి అన్ని రాజకీయ పక్షాలు నామినేషన్స్ వేసి, పార్టీలకు అతీతంగా తమరిని ఉప సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అనేది సభా సాంప్రదాయాన్ని, ప్రజాస్వామ్య విలువలని కాపాడుకునే క్రమంలో ఈ సభ తన వివేచనని చాలా స్పష్టంగా ఈ ఎన్నిక ద్వారా తెలియజేసింది. స్పీకర్ లేదా డిప్యూటి స్పీకర్ ఎవరు ఆ స్థానంలో కూర్చున్నాగాని, సంపూర్ణమైనటువంటి అధికారాలతో, సభ అధ్యక్షుడిగా మీరు తీసుకునే నిర్ణయాలు అందరూ అంగీకరించేటటువంటి పద్ధతులలో ఈ శాసనసభ నడవాలని నేను కోరుకుంటున్నాను. మీరు క్రియాశీలకమైన రాజకీయాల్లోకి వచ్చేముందు, కార్మికనాయకుడిగా ఈ రాష్ట్రంలో ఉన్న పేద ప్రజల కోసం నిరంతరం తపించేటటువంటి ఒక యువ నాయకుడిగా తమరు రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు.

1970 దశకంలో శ్రీమతి ఇందిరా గాంధీగారు ఆనాడు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు, వారు గరీబీ హటావో అనే నినాదంతో తమరు స్ఫూర్తిని పొంది, పేదరికాన్ని నిర్మూలించడం కొరకు ఆ నాడు మీరు కాంగ్రెస్ యువ నాయకుడిగా బాధ్యతలు తీసుకుని, ఆ ప్రాంత ప్రజానీకం కొరకు పనిచేసిన తమరి చరిత్రను ఈ సందర్భంగా తప్పనిసరిగా గుర్తు చేసుకోవలసిన అవసరం ఉంది.

10.20 ఉ. అలాగే అదే స్ఫూర్తితో ఆనాడు హైదరాబాదు నగరంలో ఉన్నటువంటి అనేక కర్మాగారాల్లో పని చేస్తున్నటువంటి కార్మికుల కోసం మీరొక కార్మిక నాయకుడిగా అనేక మంది

ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, ఎన్నిసార్లు అరెస్ట్ అయినా, ఎన్ని నిర్బంధాలు ఎదురైనా తమరు వెనుకడుగు వేయలేదు. చివరి వరకు ఉద్యమ నాయకుడు కేసీఆర్ గారి వెంటే ఉన్నారు.

హైదరాబాదు, సికిందరాబాదు జంట నగరాల్లో ఉద్యమానికి, పార్టీకి ఒక వెన్నెముకగా వ్యవహరించినందున ఎప్పుడు ఏ కష్టం వచ్చినా, పద్మారావు ఎక్కడ అని కేసీఆర్ గారు అడిగే స్థాయిలో మీరు ఉన్నారు. అంత కమిట్‌మెంట్‌తో, అంత నిబద్ధతో మీరు పని చేశారు. అందుకే మేమందరం మిమ్మల్ని ప్రేమతో "పజ్జన్న" అని పిలుచుకుంటాము. మీరు చాలా భోళా మనిషి, మనసులో ఏమీ పెట్టుకోకుండా ఉన్నదున్నట్టు అనేస్తారు. అదే విధంగా మేమెవరం ఏమన్నా ఏమీ అనుకోరు. కాబట్టి, టి.ఆర్.ఎస్. పార్టీలో, ఉద్యమంలో మీరు అందరికీ ఇష్టమైన వ్యక్తి. 1986 సంవత్సరం నుండి మీరు కార్పొరేటర్‌గా, మూడు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేశారు. దాదాపు 32 సంవత్సరాలు ప్రజా జీవితంలో బాధ్యతలు నిర్వర్తించినప్పటికీ, మంచి ఉన్నతమైన పదవులు తమరు అలంకరించినప్పటికీ, ఇప్పటికి కూడా అదే బస్తీలో మీరు ఉంటారు. అదే బస్తీ వాసులతో కలిసిమెలసి జీవిస్తారు. సాదాసీదాగా ఉంటారు. 24గంటలూ పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ, మీ జీవనాన్ని కొనసాగిస్తున్నారు.

స్వతహాగా మీతో కలిసి పని చేసిన అనుబంధం నాకు ఉంది. పార్టీ ఆదేశానుసారం తమరి నాయకత్వంలో రెండు మూడు సార్లు కంటోన్మెంట్ బోర్డ్ ఎన్నికల్లో తమరితో కలిసి పని చేశాను. ఆ ఎన్నికల సందర్భంలో పాద యాత్రలో మీరు నడుస్తున్నప్పుడు, మేము మీతో పాటు నడవలేక ఇబ్బంది పడేవాళ్లము. బహుశా తమరికి ఇప్పుడు 64సంవత్సరాలు ఉండొచ్చు. గతసారి కంటోన్మెంట్ ఎన్నికల సమయంలో కూడా మీకు 60 సంవత్సరాలకు ఎక్కువే ఉన్నాయి. మీరు ఈ విధంగా నడుస్తుంటే మాకు ఇబ్బంది అవుతుందని నేను అప్పుడు అనేవాడిని. అంటే పార్టీ అప్పచెప్పిన పనిని అంత చురుకుగా, వంద శాతం ఒక సైనికుడిగా, కమిట్‌మెంట్‌తో పని చేసే తత్వం మీది. ఈ వయస్సులో కూడా మీరు చాలా యాక్టివ్‌గా ఉంటారు. ఎన్నికల సమయంలో రాత్రి మూడు గంటల వరకు పని చేసేవాళ్లము. మళ్లీ పొద్దున్నే 8గంటలకు తయారై ఎక్కడున్నావు ప్రశాంత్ అని ఫోన్ చేసేవారు. పార్టీకి ఒక ముఖ్యమైన సమర్పిత కార్యకర్తగా పని చేశారు. ఏదేమైనా, ఈ కొత్త బాధ్యతలో మీరు వంద శాతం విజయాన్ని సాధించాలని ఆ భగవంతుణ్ని మనసారా కోరుకుంటున్నాను. మున్ముందు మీకు ఆ భగవంతుడు ఎన్నో ఉన్నత పదవులు ప్రసాదించాలని, మీరు మీ కుటుంబం సంతోషంగా ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

10.30
ఉ.

جناب کوثر محی الدین (JANAB KAUSAR MOHIUDDIN): جناب ڈپٹی اسپیکر صاحب! آج آپ کا ڈپٹی اسپیکر کے عہدہ پر متفقہ طور پر انتخاب کیا گیا۔ میں میری اور میری پارٹی مجلس اتحاد المسلمین کی جانب سے آپ کو مبارکباد دیتا ہوں اور یہ کہنا چاہتا ہوں کہ آپ کی سیاسی زندگی میں جی ایچ ایم سی بننے سے پہلے بھی 1986 سے لے کر 1991 تک آپ نے بحیثیت کارپوریٹر کام کیا۔ اس کے بعد پھر دوبارہ الیکشن ہوا تو پھر ایک بار آپ بحیثیت کارپوریٹر منتخب ہوئے۔ اسی طریقہ سے آپ نے اپنی سیاسی زندگی میں کئی چیزیں حاصل کیں۔ میں امید کرتا ہوں کہ آپ آنے والے دنوں میں ہر کسی کو ایک نظر سے دیکھتے ہوئے ہاؤز کو اچھے طریقہ سے چلانے کی پوری کوشش کریں گے۔ آپ کے ڈپٹی اسپیکر بننے پر میں آپ کو ایک بار پھر مبارکباد دیتا ہوں۔ شکریہ۔

جناب محمد محمود علی (JANAB MOHAMMED MAHMOOD ALI): جناب ڈپٹی اسپیکر صاحب! آج بڑی خوشی کی بات ہے کہ پارٹی کے ایک سینئر قائد جنہوں نے تلنگانہ تحریک میں بہت جدوجہد کی، انہیں بحیثیت ڈپٹی اسپیکر منتخب کیا گیا ہے۔ میں آپ کو دل کی گہرائیوں سے مبارکباد دیتا ہوں اور محترم سی ایم صاحب کا دل کی گہرائیوں سے شکریہ ادا کرتا ہوں۔ اس کے ساتھ ہی ساتھ آپ کو متفقہ طور پر منتخب کیے جانے پر تمام پارٹیوں کو بھی مبارکباد دیتا ہوں۔ ڈپٹی اسپیکر صاحب! آپ کے ساتھ ہم لوگ بھی مسلسل کام کرتے رہے۔ آپ نے تلنگانہ تحریک میں بڑھ چڑھ کر حصہ لیا اور شروع ہی سے آپ تلنگانہ تحریک سے وابستہ رہے۔ آپ کے ساتھ ہمیں کئی بار کام کرنے کا موقع ملا۔ آپ کی سیاسی زندگی بلدیہ کے الیکشن سے شروع ہوئی۔ کارپوریٹر بننے کے بعد آپ مسلسل عوام کی خدمت کرتے رہے۔ خاص بات یہ ہے کہ تلنگانہ کی جو گنگا جمنی تہذیب ہے، آپ اس کی ایک مثال ہیں۔ آپ لوگوں سے پیار و محبت سے ملتے ہیں۔ میں نے بھی آپ کے ساتھ تلنگانہ تحریک کے موقع پر کئی گھروں کا دورہ کیا، ضعیف لوگوں سے بھی آپ پیار سے ملتے ہیں۔ میں نے خاص طور پر دیکھا کہ آپ مسلمانوں کے گھروں میں جا کر بڑے بزرگوں اور خواتین کے پلنگ پر بازو بیٹھ کر ان سے بڑے ہی پیار و محبت سے ملتے ہیں۔ نہ صرف آپ کے حلقہ اسمبلی میں بلکہ ساری ہی ریاست میں آپ کی بہت عزت ہے۔ الیکشن کے بعد بھی آپ مسلسل عوام کی خدمت کرتے رہے۔ ہمارے محترم سی ایم صاحب نے تلنگانہ تحریک کے دوران جس طرح سے آپ کو حکم دیا، آپ نے اس پر سختی سے عمل کرتے ہوئے تلنگانہ تحریک کو بڑی مضبوطی سے آگے بڑھایا۔ آج ہمارا جو سنہرا تلنگانہ نظر آ رہا ہے، اس میں آپ نے بھی بہت بڑا رول ادا کیا

یقیناً ہمارے محترم سی ایم صاحب نے بہت اچھے طریقہ سے تلنگانہ تحریک کو چلایا اور سب ہی کو ساتھ لے کر آج ہم نے تلنگانہ حاصل کیا۔ یہ تلنگانہ حاصل کرنا کوئی آسان کام نہ تھا۔ آپ سی ایم صاحب کے ہاتھ مضبوط کرنے کے لئے ہمیشہ کام کرتے رہے۔ اکثر ایسا ہوتا ہے کہ لوگ دن میں کاروبار کرتے ہیں اور جب ان کو کچھ مسائل درپیش ہوتے ہیں اور وہ رات کے وقت کسی سیاسی قائد سے ملنا چاہتے ہیں تو ایسا کرنا ان کے لئے ممکن نہیں ہوتا۔ لیکن آپ سے لوگ رات کے بارہ اور ایک بجے بھی آکر مل سکتے ہیں۔ یہ خاص بات ہے کہ آپ ہمیشہ عوام کے لئے دستیاب رہنے والے قائد ہیں۔ آج یقیناً ہمارے لئے فخر کی بات ہے کہ آپ کو ڈپٹی اسپیکر کا عہدہ دیا گیا۔ آپ یقیناً سب ہی کے ساتھ مکمل انصاف کریں گے۔ سکندرآباد کے لوگوں میں شروع سے ہی آپ کے پیار و محبت کا تذکرہ چاہے۔ سکندرآباد میں میرے بھی بہت سے پہچان کے لوگ رہتے ہیں اور وہ یہی کہتے ہیں کہ پدما راؤ صاحب سے ملنا ہو تو جب چاہے مل سکتے ہیں، ان کے پاس رات کے بارہ اور ایک بجے بھی جائیں تو وہ ہماری تکلیف سنتے ہیں اور اس کو دور کرتے ہیں۔ جب ایسے لوگوں کو کوئی بڑا عہدہ ملتا ہے تو بڑی خوشی ہوتی ہے۔ میں ہمارے سی ایم صاحب کا دل کی گہرائیوں سے شکریہ ادا کرتا ہوں اور آپ کو مبارکباد دیتا ہوں۔ یقیناً ہمیشہ اس ہاؤز میں آپ کی شفقت اور محبت رہے گی اور آپ سب کے ساتھ انصاف کریں گے۔ میں دل کی گہرائیوں سے مبارکباد دیتے ہوئے اپنی بات ختم کرتا ہوں۔ شکریہ۔

جناب ٹی۔ راجا سنگھ (JANAB T. RAJA SINGH): پہلے تو میں ڈپٹی اسپیکر کے عہدہ کے لئے متفقہ طور پر منتخب ہوئے ہم سب کے برادر عزیز پدما راؤ صاحب کو میری اور میری پارٹی بی جے پی کی جانب سے دلی مبارکباد پیش کرتا ہوں۔ ساتھ ہی ساتھ میں یہ کہنا چاہتا ہوں کہ آپ کے ساتھ ہمارا بہت ہی کم وقت گزرا ہے۔ آپ کے وزیر آبکاری و نشہ بندی بننے کے بعد آپ سے ہمارا تعلق بڑھا ہے۔ ہمیشہ ہی ہم نے دھول پیٹ کے مسئلہ کو لے کر آپ کے سامنے رکھا ہے۔ آپ نے ہمیشہ بازآبادکاری کے سلسلہ میں بہت اچھا کام کیا ہے۔ آپ کے حلقہ اسمبلی میں بھی ہمارے دو، چار دورے ہوئے۔ ان دوروں کے وقت ہم نے وہاں کی عوام سے پوچھا کہ آپ کے علاقہ کے ایم ایل اے اور منسٹر صاحب کیسے ہیں؟ لوگوں نے کہا کہ وہ تو ہمارے بازو بیٹھتے ہیں اور ہمارے ساتھ بیٹھ کر چائے پیتے ہیں۔ ایک منسٹر ہونے کے باوجود لوگوں میں اس طرح سے گھومنا اور ان سے اس طرح سے تعلق قائم رکھنا یہ ہر کسی کے بس کی بات نہیں۔ آپ ایک بہت اچھے قائد ہیں۔ اسی کو مدنظر رکھتے ہوئے سی ایم صاحب نے اور سبھی پارٹیوں کے قائدین نے آپ کے متفقہ طور پر ڈپٹی اسپیکر بننے میں اپنا تعاون دیا ہے۔ اس کے لئے میں آپ کو دل کی گہرائیوں سے مبارکباد دیتا ہوں۔ آپ اب ڈپٹی اسپیکر بنے ہیں۔ آپ کی دو آنکھیں ہیں۔ ہم آپ سے ایک ہی گزارش کرنا چاہتے ہیں کہ آپ ایک آنکھ اُدھر رکھئے اور دوسری آنکھ اِدھر رکھئے کیونکہ عوام کے مسائل کو اٹھانا ہم سب کی ذمہ داری بنتی ہے۔ اس لئے جتنا وقت آپ اس طرف کے قائدین کو دیتے ہیں، اتنا ہی وقت اگر اس طرف کے قائدین کو بھی عوام کی آواز اٹھانے کے لئے دیں تو بہت ہی اچھا رہے گا۔ میں آپ کا ایک بار پھر شکریہ ادا کرتا ہوں۔

శ్రీ కె. తారకరామారావు (సిరిసిల్ల):– అధ్యక్షా, శాసనసభకు ఉపసభాపతిగా ఎన్నికైనందుకు తమరికి నా హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నాను. గతంలో మీరు ఏ పదవి బాధ్యతను స్వీకరించినా నిబద్ధతతో పని చేసి ఆ పదవులకు అలంకారాన్ని తీసుకొచ్చిన విధంగా, ఈ ఉపసభాపతి పదవికి కూడా తప్పకుండా వన్నె తెస్తారనే సంపూర్ణమైన విశ్వాసం ఈ సభలో ఉండే ప్రతి సభ్యుడికి ఉన్నది. మీతో కలిసి దశాబ్దానికి పైగా పని చేసిన ఒక సహచరుడిగా మీ పట్టుదల, మీ సమర్థత అన్ని రకాలుగా దగ్గర నుంచి చూసిన వ్యక్తిగా మళ్లీ ఒకసారి మీకు హృదయపూర్వకంగా మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తూ మీరు ఈ కొత్త బాధ్యతను కూడా విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తూ, మరొక్కసారి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

శ్రీ టి. హరీష్ రావు (సిద్ధిపేట):– అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర రెండవ శాసనసభలో ఉప సభాపతిగా ఎన్నికైన మీకు హృదయపూర్వకంగా శుభాకాంక్షలను, అభినందనలను తెలియజేస్తున్నాను. గత 20 సంవత్సరాలు ఉద్యమ సహచరుడిగా, శాసనసభ్యుడిగా మరియు సహచర మంత్రిగా మీతో కలిసి పని చేసే అవకాశం దొరికింది. ఏ హోదాలో ఉన్నా ఏ పదవిలో ఉన్నా అందరి చేత పజ్జన్నగా ముద్దుగా పిలుచుకునే పేరు మీకు దక్కింది. చిన్నా, పెద్ద కులం మతం ఏ భేదాభిప్రాయాలు లేకుండా మేము కానీ, మీ నియోజకవర్గ ప్రజలు కానీ, పార్టీలో ఉండే కార్యకర్తలు కానీ, ఉద్యమకారులు కానీ అందరూ చాలా గౌరవంగా పజ్జన్న అని మిమ్మల్ని చాలా ఇష్టంగా, ముద్దుగా పిలుచుకుంటారు. మీరు కూడా ఎంతో ఆప్యాయతతో ప్రేమతో ప్రతి ఒక్కరిని పలకరిస్తూ ఎప్పుడూ చిరునవ్వుతో గత 20 సంవత్సరాల నుంచి పని చేయడం జరిగింది.

10.40 ఉ. అప్పట్లో తెలంగాణ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్నపుడు ఈ సభలో కూడా జై తెలంగాణ అనే నినాదం మీరు ఇచ్చినపుడు, దిక్కులు పిక్కటిల్లే విధంగా, సభ మొత్తం వినబడేటట్లు ఎంతో ఉద్యమ స్ఫూర్తిని చాటేవారు. మీరు ఎక్సైజ్ శాఖా మంత్రిగా చాలా ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. మా నియోజవర్గానికి వచ్చినపుడు, అక్కడ గీత కార్మికులకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి గారితో మాట్లాడి,

వారి సహకారంతో అనేక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందాక సభా నాయకుడు చెప్పినట్లుగా, జంట నగరాలలో కల్లు దుకాణాలు తెరిపించడంతో పాటు, ఇవ్వాళ తాటి మరియు ఈత చెట్లకు పన్నును కూడా రద్దు చేసిన ఒక విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకున్నారు. ఆ అదృష్టం మీకే దక్కింది. ఈరోజు గీత కార్మికులకు రూ.2.00 లక్షల నుంచి రూ.5.00 లక్షల వరకు ఎక్స్‌గ్రేషియా పెంచేటటువంటి గొప్ప నిర్ణయం మీరు తీసుకున్నారు.

ఈ రాష్ట్రంలో గుడుంబా బారినపడి ఎంతోమంది యువకులు చనిపోయినపుడు, అనేక మంది మహిళలు అతి చిన్న వయసులోనే వితంతువులుగా మారుతుంటే, ఆ గుడుంబా మహమ్మారీని సమూలంగా ఈ రాష్ట్రంలో లేకుండా నిర్మూలించే విధంగా ఆనాడు ఎక్సైజ్ శాఖా మంత్రిగా చర్యలు తీసుకోవడం నిజంగా చాలా గొప్ప నిర్ణయం. అదే విధంగా మీరు క్రీడా శాఖా మంత్రిగా ఉన్నపుడు సానియా మీర్జా, సైనా నెహ్వాల్, పి.వి. సింధు వంటి క్రీడాకారులు ఎన్నో గొప్ప అవార్డులను మన రాష్ట్రానికి తీసుకొచ్చి, తెలంగాణ రాష్ట్ర ఔన్నత్యాన్ని, గౌరవాన్ని కాపాడటమే కాకుండా, మీ హయాంలో ఈ రాష్ట్రం ఒలంపిక్స్‌లోగాని, ఏషియన్ గేమ్స్‌లో గాని అనేక విజయాలు సాధించగలిగింది. కాబట్టి మీ కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నాము.

ఉద్యమంలో మాకు బాగా గుర్తు. 2001లో జిహెచ్ఎంసి ఎన్నికల్లో మన పార్టీ రెండు కార్పోరేటర్ సీట్లను మాత్రమే గెలిచింది. ఆ రెండింటిలో మోండా మార్కెట్ నుంచి ఒక కార్పోరేటర్‌గా మీరు గెలిచి, జిహెచ్ఎంసిలో కూడా తెలంగాణ వాదాన్ని వినిపించిన నాయకులని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. కంటోన్మెంట్ ఎన్నికలు గాని, పరేడ్ గ్రౌండ్‌లో జరిగినటువంటి జల పోరాటం సమావేశంలో గాని ఇలా చాలా కార్యక్రమాలలో మీతో పనిచేసే అవకాశం వచ్చింది. ఏదైనా ఒక పార్టీ నాయకుడు మనకు బాధ్యత ఇచ్చినపుడు నిద్రపోకుండా రాత్రింబవళ్లు పనిచేయగలిగినటువంటి శక్తి, సామర్థ్యం కలిగిన నాయకులు మీరు. రాత్రి మొత్తం నిద్రపోకుండా తిరిగి ఉదయాన్నే అదే స్ఫూర్తితో పనిచేసి తెలంగాణ ఉద్యమంకోసం, నాయకుడు ఇచ్చినటువంటి బాధ్యతలు నెరవేర్చడం కోసం కృషి చేసినటువంటి మంచి నాయకులు మీరు.

మీరు డెప్యూటీ స్పీకర్‌గా ఈ సభ హుందాతనం పెరిగే విధంగా మీరు విజయవంతమవుతారనే సంపూర్ణ విశ్వాసం మాకు ఉంది. ఎందుకంటే పద్మం బురదలో కూడా వికసిస్తుంది. మీరు కార్పోరేటర్‌గా మంచి పేరు తెచ్చుకున్నారు, ఎంఎల్ఏగా మంచి పేరు తెచ్చుకున్నారు, ఎక్సైజ్ శాఖా మంత్రిగా కూడా కీర్తి గడించారు. ఉప సభాపతిగా కూడా మంచి పేరు సంపాదించి ఒక పద్మంలాగా వికసిస్తారనే సంపూర్ణమైన విశ్వాసం నాకు ఉంది. మీ ఇష్టదైవమైన కొమరవెల్లి మల్లన్న ఆశీస్సులతో మీరు ఈ కొత్త బాధ్యతలో సంపూర్ణంగా విజయవంతమై మంచి గౌరవాన్ని, మంచి భవిష్యత్తును, మంచి పేరు ప్రఖ్యాతులు పొందాలని ఆ కొమరవెల్లి మల్లన్నను నేను మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్(సనత్‌నగర్):- అధ్యక్షా, ఈరోజు అన్ని పక్షాలతో మాట్లాడి, ఉప సభాపతిగా మిమ్ములను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు, ముందుగా గౌరవ ముఖ్యమంత్రిగారికి నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మీ గురించి సభలో ఉన్న పెద్దలందరూ మాట్లాడారు. అందరు మాట్లాడినటువంటి అనుబంధాలు వేరు, మీకు, నాకు ఉన్నటువంటి అనుబంధాలు వేరు. జంట నగరాలు అంటే ఒకటి హైదరాబాద్, రెండు సికింద్రాబాద్. అయితే మన ఇళ్లు కూడా రోడ్డుకు అటువైపు, ఇటువైపు ఉన్నాయి. మన రెండు కుటుంబాలు పెద్ద కుటుంబాలు.

ఆరోజులలో లష్కర్ అని పిలువబడే ఏరియా కాలక్రమేణ సికింద్రాబాద్‌గా మారింది. మీరు అనుకోకుండా యాదృచ్ఛికంగా రాజకీయాల్లోకి రావడం, ఆ తర్వాత నేను కూడా రాజకీయాల్లోకి రావడం జరిగింది. ఇప్పుడు సభలో ఉన్న వారికి, బయటి ఉన్న వారికి తెలియని రహస్యం ఒకటి ఉంది. మనం ఏ పార్టీలో ఉన్నప్పటికీ ఒకరినొకరం ఏ రోజూ కూడా విమర్శించుకున్నటువంటి దాఖలాలు లేవు. బడుగు, బలహీన వర్గాలు మరియు వెనకబడిన తరగతులకు సంబంధించిన మన ఇద్దరం కూడా అంచలంచెలుగా ఎదిగి రావడం జరిగింది. అనుకోని పరిస్థితుల్లో 1986వ సంవత్సరంలో మీరు కార్పోరేటర్‌గా ఎన్నిక కావడం, మరి ఆ డివిజన్ కూడా మన ఇద్దరి ఇళ్లకు సంబంధించిన డివిజన్ కావడం, అక్కడ కూడా విశేష సేవలందించడం జరిగింది.

తెలంగాణ ఉద్యమం సందర్భంగా 2001లో కెసిఆర్ గారి నాయకత్వంలో మీరు టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఉద్యమ సమయంలో సికింద్రాబాద్‌తో పాటు హైదరాబాద్ జంట నగరాలలో మీరు అధ్యక్షుడిగా, ఉద్యమ నాయకుడిగా అనేక సందర్భాలలో రైల్ రోకో వంటి చాలా కార్యక్రమాలలో పాల్గొన్నారు. 2004వ సంవత్సరంలో ఎన్నికలు రావడం అనుకోకుండా మన ఇద్దరం ఒకరికొకరు పోటీగా నిలబడడం, అందులో మీరు గెలుపొందడం, నేను ఓడిపోవడం జరిగింది. 2008వ సంవత్సరంలో మళ్లీ ఉప ఎన్నికలు రావడం నేను గెలుపొందడం, మీరు ఓడిపోవడం జరిగింది. ఆ విభేదం తప్ప, మన ఇద్దరి మధ్య ఏ ఇతర విభేదాలు లేవు. తదుపరి అనుకోకుండా మీరు సనత్‌నగర్‌లో పోటీ చేయడం, నేను సికింద్రాబాద్‌లో పోటీ చేయడం, ఇద్దరం కూడా ఓడిపోవడం జరిగింది.

2014 ఎన్నికల సందర్భంలో మన ఇద్దరి మధ్య ఉన్నటువంటి చిన్న రహస్యాన్ని నేను అందరికి బహిరంగంగా చెప్పదలచుకున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇద్దరం ఒక్కొక్క పార్టీ నుండి 2014 ఎన్నికలలో పోటీ చేసినప్పటికీ, మన ఇద్దరం ఒక అండర్‌స్టాండింగ్‌తో మాట్లాడుకుని, పోటీ చేసిన విషయాన్ని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరం కూడా గెలవడం, గెలిచిన తరువాత నేను టిఆర్ఎస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఆ తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు నాకు అవకాశం కల్పించినపుడు, నేను మీతో మాట్లాడాను. మీలో నేను గమనించిన గొప్పదనం ఏమిటంటే, మొదటి రోజు నుండి ఇప్పటి వరకు నిరాడంబరంగా ఉండటం.

రాజకీయాల్లో ఉధృతంగా ముందుకు వెళ్లాలనే సంకల్పంతో పుట్టుకతో వచ్చినటువంటి జీవనశైలినే మీరు మెయిన్‌టెయిన్ చేయడమనేది మన కుటుంబాలు చేసుకున్న పుణ్యమే. మనకు ఈ విధంగా అవకాశాలు రావడానికి కారణం – ఎప్పుడూ నిరంతరంగా ప్రజల మధ్య ఉంటూ, సికింద్రాబాద్ అని పిలువబడే లష్కర్ ప్రాంతానికి మనం రెండు కళ్లలాగా ఉండి, అక్కడ ఉన్నటువంటి అన్ని వర్గాల పట్ల ఎప్పటికప్పుడు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. ఇంతకు ముందు గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, సికింద్రాబాద్‌లో జరిగే బోనాల పండుగకు మీరు లేకపోతే అసలు అక్కడ పండగే లేదనే విధంగా చెప్పారు.

ఈరోజు రాష్ట్రానికి గాని, దేశానికి గాని, ప్రపంచానికే చాటి చెప్పే విధంగా మనం అప్పటి నుండి ఇప్పటి వరకు దినదినం అభివృద్ధి చెందుతున్న బ్రహ్మాండమైనటువంటి మహంకాళి జాతర ఉత్సవాలను చేయడం జరుగుతోంది. వయసులో నాకంటే మీరు పెద్ద వారైనా అనేక కార్యక్రమాలలో మనం భాగస్వాములం అయ్యాము. మీ స్ఫూర్తిని మేము ఆదర్శంగా తీసుకుంటూ, మీకు చేదోడు వాదోడుగా ఉంటామని తెలియజేసుకుంటున్నాను. ఈ శుభ తరుణంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఉప సభాపతిగా మిమ్ములను ఎన్నిక చేయడం, అందుకు అన్ని పక్షాలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందుకు వారందరికి, ప్రత్యేకంగా ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అత్యున్నతమైన పదవి కాబట్టి విజయవంతంగా ఈ సభని నడిపించి, అందరి మన్ననలు పొందుతారని ఆశిస్తూ, మీకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

10.50 ఉ. **శ్రీ జి. జగదీష్‌రెడ్డి (సూర్యాపేట):–** అధ్యక్షా! మిమ్ములను ఉప సభాపతిగా నియమించినందుకు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గత నాలుగున్నర సంవత్సరాలు మంత్రిగా పని చేసిన సందర్భంలో ఎప్పుడు కలిసినా, చిరునవ్వుతో ఎటువంటి కల్మషం లేకుండా కనిపించే విధానం, ప్రతి ఒక్కరిని మీరు చిన్నాపెద్దా తేడా లేకుండా పిలిచే విధానం, మీ యొక్క గొప్పతనానికి నిదర్శనం. మీకు ఎన్ని పదవులు వచ్చినా, ఎంత ఎత్తుకు ఎదిగినా, పుట్టి పెరిగిన వాతావరణాన్ని మర్చిపోకుండా ఉండడమనేది మీ గొప్పదనం. ఉప సభాపతి పదవి కూడా మిమ్ములను మార్చదని, ఈ పదవికి మీ ద్వారా ఇంకా గొప్పగా వెలుగురావాలని, మీకు ఇచ్చిన బాధ్యతలను పూర్తి స్థాయిలో విజయం సాధిస్తారని, సాధించి తీరుతారనే నమ్మకం కూడా నాకు ఉంది. ఉప సభాపతిగా మిమ్ములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మిత్రులందరికి నా ధన్యవాదాలు.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి(మునుగోడు):– అధ్యక్షా! రాష్ట్రంలో ఏర్పడిన రెండవ శాసన సభకు మీరు ఉప సభాపతిగా ఎన్నికైనందుకు మీకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. మొట్టమొదటిసారి శాసన సభకు ఎన్నికైన నాకు సభలో మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు

తెలియజేస్తున్నాను. ఒక ఉద్యమకారునిగా మీకున్న గుర్తింపు, మీరు ఎక్సైజ్ మినిస్టర్‌గా చేసిన సేవల్ని దృష్టిలో పెట్టుకొని శాసనసభ ఉప సభాపతిగా ఎన్నిక కావడం చాలా సంతోషం. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల పాత్ర ఏమిటో అందరికి తెలుసు. ప్రజా సమస్యలను గురించి అధికార పార్టీల కంటే, ప్రతిపక్ష పార్టీలు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని తహతహలాడుతుంటాయి. కాబట్టి, మీరు ప్రజా సమస్యల గురించే మాట్లాడడానికి మంచి అవకాశం కల్పిస్తారనే నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నాను. ఇప్పుడే సభ్యులు దానం నాగేందర్ గారి దగ్గర తమరి బయోడేటా చూశాను. మీ వయస్సు 65 సంవత్సరాలంటే ఆశ్చర్యపోయాను. మీరు మా లాంటి యువకులకు స్ఫూర్తి. మీరు శాసన పరిషత్తులో మేము అడిగే ప్రశ్నలకు చాలా చురుకుగా సమాధానాలు ఇస్తుంటే మేమందరం మీ స్ఫూర్తితో పనిచేశాము. మా సహకారం మీకు ఎల్లవేళల ఉంటుంది. ఒక ఉద్యమకారునిగా మీరు చేసిన సేవలు ఎన్నటికి మర్చిపోలేనివి. ఈ సభా గౌరవాన్ని కాపాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మీరు మరిన్ని పదవులు చేపట్టి మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాను. కొత్తగా ఎన్నికైన శాసన సభ్యుడిని, గతంలో పార్లమెంట్ సభ్యుడిగా పని చేసినా, అప్పుడు ఉద్యమ సమయం కాబట్టి ఎక్కువ సమస్యల మీద మాట్లాడకున్నా తెలంగాణ కోసం పార్లమెంట్ సభ్యునిగా నా గొంతు వినిపించాను. శాసన పరిషత్తులో ఎన్నికైన తర్వాత కూడా మీరు నన్ను చూశారు. అదేవిధంగా మూడోసారి ఈ సభకు వచ్చాను. నా అనుభవంలో శాసన పరిషత్తు సభాపతి స్వామిగౌడ్, లోక్ సభ సభాపతి శ్రీమతి మీరాకుమార్, ఇప్పుడు మిమ్ములను చూస్తున్నాను. ప్రజాసమస్యలపై పోరాడుతున్న మాలాంటి సభ్యులకు మీరు మాట్లాడే అవకాశం ఎక్కువగా కల్పించాలని కోరుకుంటూ, ఈ పదవిలో మీరు విజయం సాధించాలని భగవంతుని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ (హుజూరాబాద్):- అధ్యక్షా! 2001వ సంవత్సరం నుంచి కేసీఆర్ గారి అడుగుజాడల్లో ఉద్యమ సహచరుడిగా కొనసాగి ఈ రోజు మిమ్ములను ఉప సభాపతిగా ఎన్నుకున్నందుకు ముఖ్యమంత్రిగారికి మరియు సభ్యులందరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ సభలో ఒకప్పుడు మీరు మేము సభ జరగాలంటే జరగాలి, జరగవద్దంటే జరగవద్దు అనే విధంగా ఉండేది. మీ గొంతు లేకుంటే ఈ శాసన సభ మూగబోయేది. మనం ఏడు, పది మంది సభ్యులున్నా మీరు ఈ సభలో గొంతెత్తితే మిగతా వారమందరం మీతో గొంతు కలిపి సభను మొదలుపెట్టిన చరిత్ర మరువలేనిది. ఇక్కడున్న సభ్యులు మరియు మంత్రులందరు పద్మారావుగారికి ఇంత గొంతు ఎలా వచ్చిందయ్యా అని అడిగేవారు. ఏడు, పది మంది సభ్యులున్నా వంద మంది పెట్టుగా మన గొంతుతో తెలంగాణ మూడున్నర కోట్ల ప్రజల ఆత్మగౌరవాన్ని ఆవిష్కరించిన ఉద్యమ సహచరులు మీరు. మనకు ఒక గమ్మత్తయిన అనుభవం ఎదురైంది. శిబూ సోరెన్ గారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం జరుగుతున్న సమయంలో మన ఆశయాన్ని సపోర్ట్ చేసిన సందర్భంగా, మిమ్ములను, నన్ను మరియు ఏనుగు రవీందర్ రెడ్డిగారిని గౌరవ ముఖ్యమంత్రిగారు మనందరినీ జార్ఖండ్ ఎన్నికలకు పంపించడం జరిగింది. మనం ఎమ్మెల్యేలమైనా మనకు అక్కడ అంగరక్షకులు లేరు, మన దగ్గర గన్స్‌లేవు. ఆ రాష్ట్రంలో ముగ్గురం 300 కి.మి. వెళ్లి, తిరుగు ప్రయాణం అవ్వాలి. ఐతే అక్కడి వారు మీరు ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ సమయంలో వెళ్లడం అంత శ్రేయస్కరం కాదు, మిమ్ములను కిడ్నాప్ చేస్తారని చెప్పినా మాకు ఎలాంటి భయంలేదని కారు స్టార్ట్ చేశారు. అప్పుడు నేనొక వ్యంగ్యాస్త్రం సంధించా. అన్నా మీ కటింగ్ బీహార్ వారిలాగా ఉందని. అన్నా మిమ్ములను చూడగానే ఇక్కడి వారు మా ప్రాంతం వారేనని అనుకుంటారు కొంతవరకు రక్షణ ఉంటుందని అనుకున్నాం. అనుకున్నట్టుగానే మధ్యరాత్రి పూట కొంత మంది మమ్ములను రాడ్లు, గునపాలతో ద్విచక్ర వాహనాలతో వెంబడించారు. మన అదృష్టం బాగుంది కాబట్టి, బతికి బట్టకట్టాము. అలాంటి అనుభవాలు మనకు ఎదురైనవి. మీరు ఎంత నిష్పక్షపాతంగా వ్యవహరిస్తారనే విషయం ఉద్యమ సహచరులందరికి బాగా తెలుసు. ఈ సభలో ఉన్న పాత సభ్యులందరికి కూడా తెలుసు. రాబోయే కాలంలో కూడా అనుభవం కలుగుతుంది. తెలంగాణ ప్రజలు, తెలంగాణ ఉద్యమకారులు, మా ఉద్యమ సహచరుడికి అరుదైన గౌరవం దక్కినట్టుగా సంబరపడతారు. రాబోయే కాలంలో ఈ సభను గొప్పగా నడపడంలో అదే ఒరవడి కొనసాగించడంలో మీరు గొప్ప పాత్ర పోషిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

11.00 ఉ. **శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి (మెదక్):-** అధ్యక్షా, మీరు ఉప సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మీకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రతిపక్షాలు సహకరించినందుకు వారికి కూడా ధన్యవాదాలు. ముఖ్యంగా మీరు మీ రాజకీయ జీవితాన్ని ప్రారంభించినప్పుడు, 2001లో మీరు కార్పోరేటర్‌గా నిలబడ్డ సందర్భంలో ప్రచార నిమిత్తం మీ డివిజనుకు నేను రావడం జరిగింది. అప్పుడే మీరు మాకు పరిచయం కావడం జరిగింది. అప్పటి నుంచి కూడా మీరు అంచెలంచెలుగా ఎదిగి, ఒక కార్పోరేటర్ స్థాయి నుంచి తెలంగాణ ఉద్యమంలో పాదం మోపి, ఉద్యమంలో కూడా అనేక అవాంతరాలు, ఇబ్బందులు, ఆటుపోట్లు ఎదుర్కొని, ఒక శాసన సభ్యునిగా 2004లో ఎన్నిక కావడం, తదనంతరం మలిదశ ఉద్యమంలో కూడా చాలా కీలకమైన పాత్ర పోషిస్తూ 2014లో మళ్లీ ఎన్నికలలో గెలవడం, మంత్రిగా మీ పాత్ర సమర్థవంతంగా నిర్వహించడం జరిగింది.

మీరు మెదక్ ప్రాంతానికి చాలా సందర్భాలలో రావడం జరిగింది. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలోనే మొదటిసారిగా ఎక్సైజ్ భవనాన్ని ప్రారంభించడానికి మీరు మెదక్ రావడం జరిగింది. ఆ సందర్భంలో మా ప్రాంత ప్రజలకు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించారు. ఈత చెట్ల పెంపకం, గుడుంబా నియంత్రణ విషయంలో మీరు తీసుకున్న చొరవ ఆ సందర్భంగా చెప్పడం జరిగింది. 2001లో ఉద్యమంలో చాలా సందర్భాలలో మనం కలిసి పని చేయడం జరిగింది. ముఖ్యంగా బోనాల పండుగ సందర్భంగా తప్పకుండా నన్ను ఒక ఆడబిడ్డగా ఇంటికి పిలిచి, బోనంతోబాటు అమ్మవారి దర్శనం చేయించడం, భోజనం పెట్టడంలాంటివన్నీ మరచిపోలేని సంఘటనలు. ఉద్యమ సమయంలో రాస్తా రోకోలు కావచ్చు, ధర్నాలు కావచ్చు, హైదరాబాదు నగరంలో జరిగిన ఏ మీటింగు లోనైనా మీ పాత్ర చాలా కీలకం. మనం చాలా సందర్భాలలో కలిసి పని చేయడం జరిగింది. చాలా ఆఫీసులను దిగ్బంధం చేసిన సందర్భంలో నేను మీతో కలిసి పని చేయడం జరిగింది. అలాంటి మీరు ఈరోజు ఉన్నత స్థానాన్ని అధిరోహించినందుకు తమరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. నేను కూడా డెప్యూటీ స్పీకర్‌గా పని చేశాను కాబట్టి ఆ సీటు గురించి తెలుసు. ఆ స్థానం చాలా అత్యున్నతమైనది. ఆ స్థానం యొక్క గౌరవం ఇంకా ఇనుమడించే విధంగా, సభను సజావుగా నడపడం కోసం, సభలో అర్థవంతమైన చర్చలు జరిగి ప్రజలకు ఉపయోగపడే విధంగా మీరు వ్యవహరిస్తారని విశ్వసిస్తున్నాను. ఎందుకంటె మీకు కన్విన్సింగ్ నేచర్ ఉంది. మీరు ఎవరినైనా కన్విన్స్ చేస్తారు కాబట్టి అటువంటి నేచర్‌తో ఈ సభను నడుపుతారని భావిస్తూ, మీకు ఆ సమర్థతను, ధైర్యాన్ని, ఆయురారోగ్యాలను ఆ భగవంతుడు ఇవ్వాలని కోరుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

جناب احمد بن عبد اللہ بلعلہ (JANAB AHMED BIN ABDULLAH BALALA): جناب ڈپٹی اسپیکر صاحب! میں میری اور میری پارٹی کی جانب سے آپ کو ڈپٹی اسپیکر کے عہدہ پر متفقہ طور پر منتخب ہونے پر دل کی گہرائیوں سے مبارکباد دیتا ہوں۔ آپ نے اپنا سیاسی سفر 1986 میں بحیثیت کارپوریٹر شروع کیا۔ میں اور آپ 2002 سے بحیثیت کارپوریٹر ساتھ رہے۔ 1986 میں احمد پاشاہ قادری صاحب اور ممتاز احمد خان صاحب کے ساتھ آپ بحیثیت کارپوریٹر رہے۔ اس کے بعد آپ بحیثیت رکن اسمبلی اپنے خدمات انجام دیتے آرہے ہیں۔ گزشتہ میعاد میں آپ کو جو قلمدان دیا گیا تھا، اس میں آپ نے بخوبی اپنے کاموں کو انجام دیا۔ عوام کو جہاں کہیں بھی تکلیف رہی، ہم نے آکر آپ سے نمائندگی کی کہ فلاں مقامات پر وائن شاپس سے لوگوں کو تکلیف ہو رہی ہے اور لوگ اعتراض کر رہے ہیں تو آپ نے ہمیشہ ہمارا ساتھ دے کر عوام کی بات پر ہمارے کاموں کو انجام دیا۔ میں آپ کو اپنی جانب سے دلی مبارکباد پیش کرتا ہوں۔ جب بھی اسمبلی کا اجلاس ہوتا تھا، آپ، ہم اور کے ٹی آر صاحب باہر بیٹھ کر چائے پیتے تھے اور ہم آپ سے انکل کہہ کر مخاطب ہوتے تھے۔ آج آپ کو اتنے بڑے عہدے سے نوازا گیا تو آپ کو ہم دلی مبارکباد پیش کرتے ہیں اور امید کرتے ہیں کہ آپ بہترین انداز میں ہاؤز چلاتے ہوئے اور سب کے ساتھ انصاف کرتے ہوئے زیادہ سے زیادہ وقت دیں گے۔ شکریہ۔

శ్రీ కొప్పుల ఈశ్వర్ (ధర్మపురి):- అధ్యక్షా, ఈరోజు మీరు నూతనంగా డెప్యూటీ స్పీకర్‌గా ఎన్నికై సభ నిర్వహణ సాగిస్తున్న సందర్భంలో మీకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు గత ప్రభుత్వ మంత్రివర్గంలో మీకు స్థానం కల్పించడం, తెలంగాణ రాష్ట్రంలో రెండోసారి ఎన్నికైన ప్రభుత్వంలో ఉప సభాపతిగా ఒక ఉద్యమకారుడికి అత్యున్నతమైన గౌరవం కల్పించడం చాలా సంతోషమని భావిస్తున్నాను. ఎందుకంటే ఆనాటి ఉద్యమ సమయంలో హైదరాబాదు నగరంలో ఎక్కడ ఏ సభ జరిగినా వాటి ఏర్పాట్లకు సంబంధించిన విషయంలో కెసిఆర్ గారికి మీరు ఎంత నమ్మకంగా ఉండేవారో మాకు తెలుసు. ఆనాడు జింఖానా గ్రౌండ్స్‌లో లక్షలాది ప్రజలతో ఏర్పాటు చేసిన సభా నిర్వహణలో మీరు చేసిన శ్రమను, మీరు చూపించిన చొరవను అభినందిస్తూ,

సభ ముగిసిన తర్వాత ముఖ్యమంత్రిగారు వేదిక పైనే మిమ్మల్ని మనస్ఫూర్తిగా ఆలింగనం చేసుకున్న సందర్భం మరచిపోలేనిది. ఉద్యమ సమయంలో మీరు ఆ సభ నిర్వహణ కోసం చేసిన శ్రమ చాలా గొప్పది.

మీరు మీ రాజకీయ జీవితంలో ప్రజా ప్రతినిధిగా రెండు పర్యాయాలు హైదరాబాదు నగరంలో కార్పొరేటర్‌గా ఎన్నిక కావడం, ఆ తర్వాత ఉద్యమంలోకి వచ్చి అనేక కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. రెండోసారి కార్పొరేటర్‌గా ఎన్నిక జరుగుతున్న సందర్భంలో పార్టీ ఆదేశాల మేరకు ఇన్‌ఛార్జ్‌గా మీ డివిజనుకు రావడం జరిగింది. ఆనాడు మీ లైఫ్ స్టైల్ చూశాం. మీరు ప్రత్యక్షంగా ప్రజలతో ఎంత గొప్పగా మమేకం అవుతారో చూశాం. మిమ్మల్నే కాదు, మీ ఇంట్లో ఉన్న పరిస్థితిని చూసిన తర్వాత. రాజకీయాలలో ఉన్న వారెవరైనా అలాంటి పద్ధతిని అలవరచుకోవడం అవసరం అనిపించింది. ఇంట్లో ఉండే మా సోదరీమణి ఇంటికి వచ్చిన ప్రతి ఒక్కరినీ గొప్పగా, ఆత్మీయంగా పలకరించి మర్యాదలు చేయడం చూశాం. ఇంటికి వచ్చిన వారికి భోజనం పెట్టకుండా పంపిన పరిస్థితులు లేవు. మీ లైఫ్ స్టైల్ చూసిన తర్వాత మేము గమనించిందేమంటే, మీకొక సమయం, సందర్భం ఉండదు. రాజకీయ నాయకులంటే ఒక రెస్ట్రిక్టెడ్ లైఫ్‌లో ఉండే వాళ్లను చూస్తుంటాం. పద్మన్న ఎప్పుడు నిద్రపోతడంటే, రాత్రి రెండు గంటల వరకు ఈ గద్దె మీదే కూర్చుంటాడు, అక్కడకి వచ్చిన వాళ్లతో మాట్లాడుతుంటారని అక్కడి వాళ్లు చెబితే విని మేము చాలా ఆశ్చర్యపోయాం. మీరొక అరుదైన రాజకీయ నాయకునిగా, మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషిగా, ఉద్యమ సమయంలో మీరు పోషించిన పాత్ర చాలా గణనీయమైనది. మీరు ఉప సభాపతిగా ఒక అత్యున్నత స్థానంలో ఉండి, ఈ సభా కార్యక్రమాలు చాలా గొప్పగా, సజావుగా నడిపించగలరనే నమ్మకం వ్యక్తం చేస్తూ, మీకు ఇటువంటి అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి గారికి మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తూ, మీరు పది కాలాల పాటు ఈ వ్యవస్థలో, ఇంకా ప్రజా జీవితంలో కొనసాగాలని కోరుకుంటూ ముగిస్తున్నాను.

శ్రీ ఎస్. నిరంజన్‌రెడ్డి (వనపర్తి):- గౌరవ అధ్యక్షా, తమరు ఈ సభలో ఉప సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా నా హృదయపూర్వక శుభాకాంక్షలు. అదే విధంగా తమరి ఎంపికలో ప్రధాన నిర్ణయం తీసుకున్న మాన్య ముఖ్యమంత్రివర్యుల వారికి, అదే విధంగా సహకరించిన గౌరవ విపక్ష నేతలందరికీ నా ధన్యవాదాలు. తమరితో నాకు గల అనుబంధం ప్రత్యేకమైనది. ఉద్యమ సాన్నిహిత్యం, కలిసి పని చేసిన అనుభవం ఉంది. దాదాపు రెండు దశాబ్దాల పాటు ఆరోజు ఉద్యమ తొలినాళ్లలో, నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతంలో ఉన్న పది జిల్లాలలో ఆయా జిల్లాలలో కెసిఆర్ గారికి సహకరిస్తూ, తెలంగాణ మలిదశ ఉద్యమంలో భాగస్వాములై, తొలి అడుగులు వేసిన కొద్ది మందిలో జంట నగరాలలో ప్రత్యేకత పొందిన తొలి నాయకులు తమరు.

11.10 ఉ. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సందర్భంలో రెండు, మూడు సంవత్సరాలు గడచిన తరువాత రెండేళ్ల ముగింపులో 2002, నవంబర్ చివరి వారంలో 45 రోజులపాటు తలపెట్టిన ఆనాటి జలసాధన ఉద్యమం తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఒక కీలక ఘట్టంగా చరిత్రలో నిలిచిపోయింది. 45 రోజులపాటు తెలంగాణ ప్రాంతమంతటా రైతాంగాన్ని, ప్రత్యేకించి నీటివనరులను సద్వినియోగం చేసుకోవడం కోసం తెలంగాణ హక్కును, వాటాను దక్కించుకోవడం కోసం, తెలంగాణ ప్రాంతంలో నీళ్లు ఉన్నా, నదులున్నా, ఇక్కడుండే పరిస్థితుల వల్ల నిర్లక్ష్యానికి గురైన తీరును, మన హక్కులను కాలరాయబడిన తీరును దృష్టిలో పెట్టుకొని నిర్విరామంగా 45రోజుల పాటు తెలంగాణలో ఉండే శ్రేణులందరూ ఆయా గ్రామాల్లో విస్తారంగా ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించి సమైక్యపాలకుల మీద బలమైన ఒత్తిడిని తీసుకొని రావడానికి నాటి ఉద్యమం ఎంతో తోడ్పడింది. దాని ముగింపుగా 45వరోజున మహానగర నడిబొడ్డులోని జింఖానా గ్రౌండ్స్‌లో టిఆర్ఎస్‌పార్టీ కేసీఆర్ నాయకత్వాన తలపెట్టిన ముగింపు సభ అద్వితీయమైన రీతిలో జరిగింది. ఆ సభ ఏర్పాట్లల్లో నిమగ్నమై ఆ సభను అత్యంత విజయవంతంగా నడిపించడంలో తమరి పాత్ర ప్రత్యేకమైనదని నేను గుర్తు చేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా అదే గుర్తు చేశారు. ఆనాటి సమైక్య పాలకులకు వెన్నులో చలి పుట్టించిన తొలి మహా కేక అది.

అక్కడి నుంచి తెలంగాణ ప్రజల్లో క్రమేపి ఈ దఫా కేసీఆర్‌గారి నాయకత్వాన కచ్చితంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంటాం, ఈ ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ ముందుకుపోతామనే ప్రబలమైన విశ్వాసాన్ని పెంపొందించ గలిగాము. దాన్ని తొలి విజయంగా మనం చూడవచ్చు.

తొలివిజయాన్ని నమోదు చేసుకున్న దాంట్లో తమరి పాత్ర ఎనలేనిది. కాలక్రమంలో కలిసి పనిచేసే క్రమంలో తమరు మూడు పర్యాయాలు శాసనసభ్యుడిగా మరియు మంత్రిగా పని చేయడం జరిగింది.

ప్రణాళికా ఉపాధ్యక్షుడిగా గౌరవ ముఖ్యమంత్రిగారు నన్ను నియమించిన తరుణంలో, 2014-2018వ సంవత్సర కాలంలో తమరు మంత్రిగా ఉన్న సందర్భంలో నా ప్రత్యేక విజ్ఞప్తి వల్ల, ఆనాడు సమైక్య పాలనలో వివిధ రంగాల్లో ప్రతిభ, నైపుణ్యం, నిష్ణాతులైన వాళ్లు ఎన్నో రకాల మెళకువలున్నటువంటి వాళ్లు వివిధ రంగాల్లో ఉన్నవాళ్లందరి యొక్క ప్రతిభను ఆనాడు గుర్తించలేదు, గౌరవించలేదు. ఆ సందర్భాలు రాలేదు. సందర్భాలు వచ్చినా వాటిని విస్మరించడం జరిగింది. కానీ, తమరి దృష్టికి ఆ విషయాన్ని తీసుకొని వచ్చినప్పుడు పాలమూరు ఆకలి జిల్లాగా, వలసల జిల్లాగా పేరు పొందిన ప్రాంతం నుంచి అద్భుతాలైన ఆణిముత్యాల్లాంటి యువకిశోరాలు క్రీడా రంగంలో జాతీయస్థాయిలో వాళ్ల ప్రతిభను కనబరిచారని మీ దృష్టికి తీసుకొస్తే మీరు పెద్ద మనస్సుతో వాళ్లకు నగదు పారితోషకంతోబాటు ప్రభుత్వ పరంగా గుర్తింపు ఇచ్చిన ఘనత క్రీడల మంత్రిగా ఆనాడు మీరు చూపడం జరిగింది. రాళ్ల నవత అనే అమ్మాయి చపక్‌తకరా ఈవెంట్‌కు జాతీయ కెప్టెన్‌గా పని చేస్తున్నది. ఉమ్మడి పాలమూరు జిల్లా పెబ్బేరుకు సంబంధించిన దళిత అబ్బాయి జాతీయ స్థాయిలో వాలీబాల్ జట్టుకు కెప్టెన్‌గా పని చేశాడు. కిక్ బాక్సింగ్‌లో రాజు అనే యువకుడు జాతీయస్థాయిలో అవార్డు తీసుకున్నాడు. ఇటువంటి మరుగున పడిన ఆణిముత్యాలను కూడా తమరు క్రీడాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో వాళ్లను గౌరవించి, గుర్తించి తెలంగాణలో కూడా ఇంత గొప్ప వాళ్లు ఉన్నారు. తెలంగాణ రాష్ట్రం వెనుకబడి లేదు, ఎవరికీ తీసిపోదని నిరూపించడానికి అవకాశం కల్పించిన తమరికి మరొక్కసారి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

తమరు మంత్రిగా ఉన్న సందర్భంలో తెలంగాణ ప్రాంతంలో వచ్చిన తొలి హాకీ అకాడమిని వనపర్తి జిల్లాకు కేటాయించి తమరు ప్రారంభించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రివర్యులు, గౌరవమంత్రివర్యులు, గౌరవ సభ్యులు, విపక్షనేతలందరూ సంభోదించినట్లుగా ఉపసభాపతి స్థానానికి తమరు మరింత వన్నె తెస్తారని ఆశిస్తూ, తమరు విధి నిర్వహణలో సంపూర్ణమైన విజయాన్ని సాధించాలని ఆకాంక్షిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ దానం నాగేందర్ (ఖైరతాబాద్):- అధ్యక్షా, ఈ రెండవ శాసనసభకు మీరు ఉప సభాపతిగా ఎంపికయ్యేందుకు ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకొని అన్ని పార్టీల మద్దతుతో ఏకగ్రీవంగా మీరు ఎన్నుకోబడినందుకు ముందుగా నేను శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ప్రత్యేకంగా మీకు, నాకు ఉన్న అవినాభావ సంబంధం గురించి ఈ సభలోని చాలా మంది సభ్యులకు తెలియదనుకుంటున్నాను. మీరు మొట్టమొదటగా కార్పొరేటర్‌గా పోటీ చేయడానికి నేను మీ దగ్గరికి వచ్చినప్పుడు అప్పుడు కార్పొరేటర్ సీట్లను డిసైడ్ చేసే కమిటీలో నేను కూడా భాగస్వామిగా ఉండేవాడిని. అది మీకు కూడా తెలుసు. ఆ రోజుల్లో రాజకీయాలకు ఆమడ దూరం ఉండే తత్వం మీది. దాని తరువాత రాను రాను మీరు ఎంత చురుకైన పాత్ర పోషించారనేది కూడా ఈ సందర్భంగా చెబుతాను. ఆరోజు కార్పొరేటర్‌గా మీరు పోటీ చేయాలని బి-ఫార్మ్ తీసుకొని మిమ్మల్ని వెతికి పట్టుకోవడానికి ఆరోజు రాత్రి రెండున్నర గంటల సమయం అయింది. ఎందుకంటే ఆ మరుసటి రోజే బి - ఫార్మ్ సబ్‌మిట్ చేయాల్సి ఉండింది. కార్పొరేటర్‌గా పోటీ చేయమని మేం మిమ్మల్ని కోరగా ఈ రాజకీయాలు నాకొద్దు, మనిద్దరికి మంచి ఫ్రెండ్‌షిప్ ఉంది, మన ఇరు కుటుంబాల మధ్య మంచి అవినాభావ సంబంధాలున్నాయని చెప్పినప్పుడు నేను మిమ్మల్ని రిక్వెస్ట్ చేయడమే కాకుండా ఫోర్స్ చేస్తే మీరు పోటీచేసినప్పుడు ప్రచారానికి ఎవ్వరు రాకుండానే అంటే బి-ఫార్మ్ ఇచ్చేంతవరకే మా పాత్ర ఉండింది. దాని తరువాత మీరు చేసినటువంటి ప్రచారాన్ని గమనిస్తే ఆరోజు ఏ రకమైన స్ఫూర్తితో పనిచేసుకుంటూ వచ్చారో ఇప్పుడు కూడా ఇందాక మిత్రులు రాజగోపాల్‌రెడ్డి గారు చెప్పినట్లుగా అదే రకమైన స్ఫూర్తితో పనిచేస్తున్నారు. మీకు సుమారు 64 సంవత్సరాలు ఉంటాయి. ఇందాక హరీష్‌రావు గారు చెప్పినట్లుగా పజ్జన్నా అని పిలిచేవారం. ఇప్పుడు మిమ్మల్ని అధ్యక్షా అని సంభోదిస్తుంటే నాకు చాలా గర్వంగా ఉంది. ఎందుకంటే మా సొంత అన్ననే ఆ సభా వేదికపైన ఉప

సభాపతిగా ఉన్నారనే భావన నాకు కలగడం చాలా ఆనందంగా ఉంది. మీకు మా నాన్న గారితో ఉన్నటువంటి చొరవ గానీ మా పెదనాన్న గారు హైదరాబాదు మేయర్‌గా, డెప్యూటీ మేయర్‌గా యాదవరావు గారు ఉన్నప్పుడు పజ్జు చాలా మంచి సమయంలో కార్పోరేటరయ్యారని అన్నారు. ఎందుకంటే వారు కార్పోరేటర్‌గా ఉన్నప్పుడు ఈ సదుపాయాలు లేవు. కానీ మీకు కార్పోరేటర్‌గా మంచి పేరు వచ్చే అవకాశమున్నదని అంటే నాకిప్పుడే గుర్తుకొచ్చింది.

మిమ్మల్ని ఈ శాసన సభకు ఉప సభాపతిగా ఎన్నుకున్నారంటే ఆరోజుల్లోనే పెద్దలు ఆ విధంగా ఆలోచించారని నేను భావిస్తున్నాను. మీకు పక్షపాతం ఉండదనే విషయమే ప్రతిపక్ష సభ్యులకు తెలియదు. మీరు ఎవరి మీదైనా ద్వేషం పెంచుకోవడం వంటివి లేకుండా అందరూ మనవాళ్లే అనే భావన ఉంటుంది. ఇందాక రాజగోపాల్‌రెడ్డి గారు మాట్లాడుతూ మీకు 64 సంవత్సరాల వయసు ఉన్నప్పటికీ ఇంత యాక్టివ్‌గా ఉండటానికి గల రహస్యమేమిటని అడిగితే భోజనం తక్కువ తింటారు, చాయి ఎక్కువ తాగుతారని చెప్పాను. మా ఇంటికి వచ్చినప్పుడు ఎన్నిసార్లు మా నాన్న గారు పజ్జు భోజనం చెయ్యి అంటే, లేదు కాక నేను తినను అనేవారు. మేం వాళ్ల ఇంటికెళితే మాత్రం అందరికీ భోజనం పెట్టేవాడు. కానీ, మా ఇంటికి వస్తే మాత్రం కేవలం చాయి తాగేవాడు. మా అమ్మను పిన్నీ అని పిలిచేవారు. అలాంటి మిమ్మల్ని ఈరోజు ఆ స్థానంలో చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. మీకు ఇలాంటి అవకాశం రావడమనేది మీరు ఉద్యమ సందర్భంలో చేసినటువంటి కృషి వల్లనే వచ్చిందని సభ్యులందరూ చెబుతున్నారు. గతంలో ఒకసారి సోనియాగాంధీ గారు, గులాంనబీ ఆజాద్ గారు నన్ను ఢిల్లీకి పిలిపించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చే ప్రక్రియ మొదలైందని చెప్పారు. ఆ సంతోషంతో నేను అదే స్టేట్‌మెంట్ ఇచ్చి ఢిల్లీ నుంచి హైదరాబాదుకు వచ్చిన సందర్భంలో మీరు, హరీష్‌రావు గారు, ఈటెల రాజేందర్ గారు మా ఇంటికి వచ్చి, ఏంటి ఈ స్టేట్‌మెంట్ ఇచ్చావు, అది కరెక్టేనా అని అడిగితే ఆ స్టేట్‌మెంటు కరెక్టే అన్నా అని చెప్పాను. భవిష్యత్తులో మీకు ఇంకా మంచి అవకాశాలు రావాలని, మీరు ఉప సభాపతిగా ఉన్నందున ఈ సభా గౌరవాలు ఇంకా పెరిగే విధంగా చేస్తారనే విశ్వాసం నాకున్నది. ప్రజలతో మీకున్న సంబంధాల వలన అందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చే శక్తి మీకున్నది. మున్ముందు కూడా భగవంతుడు మీకు ఇంకా ఎన్నెన్నో మంచి పదవులు కల్పించాలని కోరుతూ, ఈ ఎంపిక విషయంలో ప్రత్యేకంగా గౌరవ ముఖ్యమంత్రి గారికి నా హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

11.20 ఉ.

శ్రీ జాజుల సురేందర్ (ఎల్లారెడ్డి):- అధ్యక్షా, బలహీన వర్గాల నుండి ఉప సభాపతి ఎన్నికకు సహకరించిన వివిధ పార్టీలకు, నాయకులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీరు ఉప సభాపతిగా ఎన్నిక కావడం మాకు ఎంతో ఆనందదాయకం. మీతోని మాకు దాదాపు 20 సంవత్సరాల అనుబంధం ఉంది. మిమ్మల్ని పజ్జన్నా అని ఎంతో ఆప్యాయంగా పిలుచుకునే వారం, మాకు తమరు మంచి సూచనలు ఇస్తుండేవారు.

పరేడ్ గ్రౌండ్‌లో జలసాధన సభ ముగించుకొని తిరిగి మా కార్యకర్తలతో కామారెడ్డికి వెళ్తున్న సందర్భంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఆ రోడ్డు ప్రమాదంలో నలుగురు మరణించగా, ముప్పై మందికి గాయాలు కాగా వారిని గాంధీ ఆసుపత్రిలో అడ్మిట్ చేసినప్పుడు మీరు మా వెన్నంటి ఉండి వారం రోజులు మాకు సహకరించిన తీరు ఎన్నటికీ మరచిపోలేనిది. మీరు ఏ పదవిలో ఉన్నా, పదవిలో లేని విధంగానే అందరితో కలుపుగోలుగా ఉండే విధానం చాలా సంతోషదాయకం. అబ్కారీ, క్రీడా శాఖల మంత్రిగా పని చేసిన విధానం మరచిపోలేనిది.

మీ నాయకత్వంలో బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యలపై అర్థవంతమైన చర్చలు జరిగి వారికి న్యాయం జరుగుతుందని ఆశిస్తూ, నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ బాల్క సుమన్ (చెన్నూరు):- అధ్యక్షా, నాకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముందుగా, తెలంగాణ రాష్ట్ర రెండవ శాసనసభలో మొట్టమొదటిసారి మాట్లాడుతున్నందుకు, నేను ఇంత దూరం రావడానికి దోహదపడినటువంటి డా.బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి, అదేవిధంగా మా నాయకుడు, మా మార్గ నిర్దేశకుడు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు

తెలియజేసుకుంటున్నాను. చాలా సంతోషం అధ్యక్షా, నేను ముప్పై ఏండ్ల వయసులో పార్లమెంట్ సభ్యుడిగా పార్లమెంట్‌లో అడుగుపెట్టడం జరిగింది. ముప్పై ఐదు ఏండ్ల వయసులో రెండవ తెలంగాణ శాసనసభలో శాసనసభ్యుడిగా చెన్నూరు నుండి ప్రాతినిథ్యం వహిస్తున్నాను. ఈ సందర్భంగా మీరు ఇక్కడ ఉప సభాపతిగా ఎన్నిక కావడం చాలా సంతోషం. ఎందుకంటే, మిమ్మల్ని మేము వ్యక్తిగతంగా చాలా ఇష్టపడతాం. దాదాపు దశాబ్దానికి పైగా ఉద్యమంలో పని చేసిన సమయంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రక్కనే మీరు ఉండి మాకు ఎన్ని అండదండలు అందించినారో మేము మరచిపోలేం. కేసుల పాలైనప్పుడు గానీ, జైళ్లల్లో ఉన్నప్పుడు గానీ, అనేక సందర్భాల్లో విద్యార్థి విభాగానికి రాష్ట్ర అధ్యక్షుడిగా, టిఆర్ఎస్ విద్యార్థి విభాగం ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షుడిగా ఉన్న సందర్భంలో ఏ కార్యక్రమం ఉన్నా కూడా నేనున్నా అంటూ మీరు పూర్తిస్థాయిలో వెనుదన్నుగా ఉంటూ మమ్మల్ని ముందుకు ప్రోత్సహించారు. కాబట్టి, మీ తోడ్పాటును, మీరు అందించిన సహకారాన్ని మేము ఎన్నడూ మరచిపోలేము.

అంతే కాకుండా మీ మనస్తత్వం, వ్యక్తిత్వం, మీనోరు చాలా మంచిది అధ్యక్షా. ఒక విషయం నాకు చాలా గుర్తు. ఇక్కడ చెప్పచ్చో, చెప్పరాదో నాకు తెలియదు కానీ, నేను టిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సందర్భంలో 2012లో నేను ప్రేమ వివాహం చేసుకోవడానికి సిద్ధమైనప్పుడు ఆనాడు నాకు ఏమీ లేదు. కాబట్టి, మా అత్త, మామ నాకు పిల్లనివ్వడానికి కొంత వెనుకకు వెళ్లారు. ఆ అమ్మాయి తమరి సామాజిక వర్గానికి చెందిన అమ్మాయే. మీరు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి గారు, శ్రావణ్ గారు మూడు నెలల కాలంలో దాదాపు రెండు విడతలుగా మా అత్త మామల దగ్గరకు వెళ్లి ఈ అబ్బాయి ఖచ్చితంగా ఎమ్మెల్యే అవుతాడు, ఉన్నత స్థానంలో ఉంటాడు, కెసిఆర్ గారికి, వారి కుటుంబానికి దగ్గరగా అని, మంచి పిల్లవాడని చెప్పి వారిని ఒప్పించి నాకు పెళ్లి కావడంలో మీరు ప్రముఖ పాత్ర వహించి, అన్ని రకాలుగా నాకు దగ్గరగా ఉండి నా పెళ్లి జరిపించినందుకు మీకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

అదే విధంగా ఉద్యమాల్లో మేము రైల్ రోకో చేసిన సందర్భంలో గానీ, రాస్తారోకో చేసిన సందర్భంలో, దీక్షలు చేసిన సందర్భంలో గానీ, నామీద, కిషోర్ గారి మీద, పిడమర్తి రవి గారి మీద కేసులు పెట్టినప్పుడు గానీ, పోలీసుల నిర్బంధం సమయంలో మేము ఎక్కడ దాక్కోవాలో తెలియని సందర్భంలో హైదరాబాద్‌లో చాలాచోట్ల మమ్మల్ని పదిరోజులు, ఇరవై రోజులు భద్రంగా ఉంచి అన్నిరకాలుగా సహకరించినటువంటి విషయాలని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. కాబట్టి, ఆనాడు మీరు మాకు, టిఆర్ఎస్ పార్టీకి వెన్నుదన్నుగా ఉన్నారు. ఎందుకంటే, 2003లో హైదరాబాద్‌కు వచ్చినప్పుడు మేమంతా చిన్న పిల్లలం. అప్పుడు కొత్తలో టిఆర్ఎస్ పార్టీ నాయకులంటే మాకు తెలిసినవి రెండే, రెండు పేర్లు. అందులో ఒకటి శ్రీ టి.పద్మారావు గారు, రెండవది శ్రీ నాయిని నర్సింహారెడ్డి గారు.

మొదటి నుండి పార్టీ ఏ కార్యక్రమం తీసుకున్నా, ఎక్కడ బహిరంగ సభ అయినా మా యూనివర్సిటీ విద్యార్థులకు గానీ, మా అందరికీ కూడా వాహనాలు, భోజనాలు ఏర్పాటు చేయడంలో గానీ, ఏ కార్యక్రమమైనా మాకు అండగా ఉండడంలో మీది ప్రముఖమైన పాత్ర. ఈరోజు మేము శాసనసభ్యుడిగా ఉన్నటువంటి సందర్భంలో మీరు శాసనసభ ఉప సభాపతిగా ఎన్నిక కావడం మా అందరికీ చాలా సంతోషం. ఎందుకంటే, మీరొక కార్పొరేటర్‌గా, శాసనసభ సభ్యుడిగా, టిఆర్ఎస్ పార్టీ జంట నగరాల అధ్యక్షులుగా, టిఆర్ఎస్ పార్టీ నాయకులుగా, మంత్రివర్యులుగా ఆబ్కారీ మరియు క్రీడా శాఖలు నిర్వహించిన తీరు నిజంగా అభినందనీయం. కాబట్టి, మీరు ఈ స్థానంలో కూడా మంచిగా రాణిస్తారని, మరీ ముఖ్యంగా మాలాంటి యువకులకి సభలో మాట్లాడడానికి ఎక్కువ అవకాశాలు ఇస్తారనే విశ్వాసం ఉంది. కాబట్టి, మీ నాయకత్వంలో సమర్థవంతంగా సభా కార్యక్రమాలు ముందుకు సాగుతాయనే నమ్మకం నాకు ఉంది. మీ నుండి నేను రెండు విషయాలు నేర్చుకున్నాను. ఒకటి – మీలాగా ఎప్పుడూ ఉత్సాహంగా ఉండాలని, రెండవది – మీలాగా రాజకీయాల్లో ఎప్పుడు అజాత శత్రువులాగా బ్రతకాలని అనుకుంటాను. అన్ని పార్టీల వారు పార్టీలకు అతీతంగా అందరూ మిమ్మల్ని అభిమానిస్తారు. మీరు నిండు నూరేళ్లు గొప్పగా జీవించాలని, ఆ భగవంతుని దీవెనలు మీకు పుష్కలంగా ఉండాలని కోరుకుంటున్నాను. మీరు ఉప సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి సహకరించిన ప్రతిపక్ష పార్టీలకు కూడా హృదయపూర్వక కృతజ్ఞతలు

తెలియజేస్తున్నాను. ఇలాంటి సంప్రదాయాలు కొనసాగితే మన శాసనసభ ఔన్నత్యం గొప్పగా పెరుగుతుంది. గౌరవనీయులు శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు సభాపతిగా మరియు మీరు ఉప సభాపతిగా ఉండడం తెలంగాణ రాష్ట్రానికి, మనందరికీ మంచిదని తెలియజేస్తూ, మరొక్కసారి మీకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ ముగిస్తున్నాను. ధన్యవాదాలు.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్‌నగర్):- రాజ్యాంగబద్ధమైన అత్యున్నతమైనటువంటి ఉప సభాపతి స్థానానికి మిమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి కృషి చేసిన గౌరవనీయులు, పెద్దలు ముఖ్యమంత్రి గారికి మరియు వారికి సహకరించినటువంటి ప్రతిపక్ష పార్టీ సభ్యులకు, మిగతా సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

ఒక గీత కార్మికుని బిడ్డగా, కార్మికునిగా, కార్మిక సంఘ నాయకుడిగా కార్పొరేటర్‌గా, కెసిఆర్ గారి నాయకత్వంలో గొప్ప తెలంగాణ ఉద్యమ నాయకుడిగా, శాసనసభ్యుడిగా, మంత్రిగా, ఈరోజు ఉప సభాపతిగా అంచలంచెలుగా ఎదిగి ఆ ఉన్నతమైన స్థానంలో మీరు ఉన్నందుకు నాకు చాలా గర్వంగా ఉంది. మీరు ఈ ఉన్నతమైన స్థానానికి రావడానికి కారకులైనటువంటి గౌరవ ముఖ్యమంత్రి గారికి మరొక్కసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

మీకు, నాకు దాదాపు 25 సంవత్సరాలకు పైగా అనుబంధం ఉంది. స్వర్గీయ శ్రీ పి.జనార్ధన్ రెడ్డి గారు ఉన్నప్పటి నుండి ఉద్యమ సమయంలో గానీ, గీత కార్మికులపై జరుగుతున్న అన్యాయాలపైన ఏమి చేస్తే బాగుంటుందనేది చర్చించినప్పుడు గానీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం తమరు మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత గీత కార్మికుల వృత్తిని కాపాడుకోడానికి ఏమి చేస్తే బాగుంటుందనే విషయంలో మాట్లాడడానికి గౌరవ ముఖ్యమంత్రి గారి వద్దకు వెళ్లినప్పుడు, గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ మీ మంత్రి గారు ఉన్నారు, మీరున్నారు మీకు ఏమి కావాలో వ్రాసుకొని రండి నేను సంతకం పెడుతాను, జీఓ విడుదల చేస్తానని చెప్పిన సందర్భంలో, ఈ వృత్తిని కాపాడుకోడానికి ఏమి చేస్తే బాగుంటుందని మీ దగ్గర మాట్లాడినప్పుడు తమరు చూపిన స్ఫూర్తి, పట్టుదల మాకు ఈరోజు వరకు గుర్తున్నాయి.

ఆనాడు తెలంగాణ ఉద్యమ సమయంలో, ఒక ఉద్యోగ సంఘ నాయకుడిగా, ఉద్యమ సంఘ నాయకుడిగా మేమేమి కార్యక్రమాలు చేయాలన్నా కూడా మా వెనుక ఉన్న నాయకుడు కెసిఆర్ గారి వద్దకు వెళ్లినప్పుడు ట్యాంక్‌బండ్‌పైన సభలు గానీ, నెక్లెస్ రోడ్డులో సభలు గానీ, లోయర్ ట్యాంక్‌బండ్‌లో సభలు గానీ, నిజాం కళాశాల మైదానంలో అతి పెద్ద సభ గానీ, ఏ సభ పెట్టాలన్నా అక్కడ ఏర్పాటు చేసేటువంటి టెంట్లు, భోజనాలు, మిగతా పనులన్నీ గౌరవనీయులు కెసిఆర్ గారు మీకు అప్పజెప్పినప్పుడు అక్కడ అర్ధరాత్రి వరకు కూడా ఉండి, నాలుగు గంటల తరువాత మీరు ఇంటికి వెళ్లిపోయి సభలు విజయవంతం చేసే విధంగా, మళ్లీ మధ్యాహ్నం అందరికీ భోజనాలు అందాయా లేవా అని మీరు ఆరోజు ప్రదర్శించినటువంటి అద్భుతమైనటువంటి తీరు ఈరోజు వరకు కూడా మాకు గుర్తుంది అధ్యక్షా.

11.30 ఉ.

మీకు గర్వం అనేది తెలియదు. ఎప్పుడు ఏ చిన్నపిల్లవాడు మీ దగ్గరకు వచ్చి, పెద్దన్నా అంటే, చెప్పు తమ్మీ అని ఆప్యాయంగా పలకరించేటటువంటి మనస్తత్వం మీది. నేను ఎమ్మెల్యేను, మంత్రిని అనేటటువంటి గర్వం అనేది తమరు ఎరుగరు. తమరి నియోజక వర్గ పరిధిలో చిన్న చిన్న షాపులు, కట్టల మీద కూర్చుని, సాదాసీదా వ్యక్తిగా తమరు ప్రజలతో గడుపుతూ, వారి సమస్యలు, కష్టసుఖాలు తెలుసుకుంటూ ఉంటారు. నేను తమరిని వెదుక్కుంటూ అనేకసార్లు మీ ఇంటికి వచ్చినప్పుడు, ఇప్పుడే బయటకు వెళ్లారు అని మీ కుటుంబ సభ్యులు నాతో చెప్పేవారు. ఒకరోజు తమరిని అలా వెదుక్కుంటూ, గల్లీలో ఉండే చిన్న బార్బర్‌షాపులో తమరు కటింగ్ చేయించుకుంటూ నాకు కనిపించారు. చిన్నచిన్న దుకాణాలు, కార్మికులు అంటే తమరికి అటువంటి ఇష్టం ఉండేది. మీరు అనుకుంటే వాళ్లే మీ ఇంటికి వస్తారు. కాని నాకే అక్కడికి వెళ్లడం ఇష్టం అని మీరు చెప్పారు. జీవితంలో అహంకారం అనేది లేకుండా, మేము కూడా ఆ విధంగా ఉండాలని మేము నేర్చుకున్నాము. ఎదిగేకొద్దీ ఒదిగి ఉండాలనే విషయానికి పెద్దన్న అయిన మీరు అందుకు నిదర్శనం. ఆ విధంగా మేము కూడా మా నియోజక వర్గాలలో మిమ్మల్ని ఆదర్శంగా తీసుకుని, ప్రజలతో కలిసిమెలిసి ఉండటానికి ప్రయత్నిస్తున్నాము.

ఏ పని అప్పగించినా, ఆ పనిని విజయవంతంగా చేయడం మీలో ఉన్న గొప్ప లక్షణం. నాయకుడు ఒక పని మనకు అప్పగించినప్పుడు ఇది చిన్న పనా, పెద్ద పనా అని చూడకుండా, ఆ పని సక్రమంగా చేయడం, గర్వం లేకుండా ఉండడం, కష్టపడే మనస్తత్వం కలిగి ఉండడం, ఎప్పుడూ నవ్వుతూ ఉండడం, ఆ లక్షణాలతో మిమ్మల్ని చూసి ఎంతోమంది నేర్చుకునే రీతిలో ఉండేది. ఎదిగేకొద్దీ ఒదిగి ఉండే మీరు ఇటువంటి గొప్పస్థానంలోకి రావడం చాలా గర్వంగా ఉంది.

నా కూతురు సీత పెళ్లి సందర్భంగా ఒక సంఘటనను ఇక్కడ నేను గుర్తుచేసుకోవలసి ఉంది. నేను శుభలేఖను ఇవ్వడానికి తమరి ఇంటికి వచ్చినప్పుడు, ఏవైనా పనులు ఉన్నాయా, నాకు చెప్పు, నేను చేస్తా అని అన్నారు. మీరు కూడా మా కుటుంబ సభ్యులే కదా అన్నారు తమరు. పెళ్లికి హాజరైనప్పుడు, గౌరవ ముఖ్యమంత్రిగారు వస్తున్నారని తెలిసి, భోజనాలు నేను చూసుకుంటా, నువ్వు పెళ్లి దగ్గర ఉండు, వచ్చే వాళ్లని రిసీవ్ చేసుకో అని నాతో చెప్పి, ఒక సామాన్య వ్యక్తిలా తమరు ప్రవర్తించిన తీరు మాకు చాలా గుర్తుంది. మొన్నటికి మొన్న, అబ్కారీ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత, నేను తమరి ఇంటికి వచ్చి, అన్నా మీ ఆశీస్సులు కావాలన్నప్పుడు, నా భుజంమీద చెయ్యి వేసి, ఇంట్లోకి తీసుకువెళ్లి, నాకు 64 ఏళ్లు, నువ్వు యువకుడివి, కష్టపడి పనిచేయాలి, ఇంకా బాగా చెయ్యి, నీకు ఏ ఇబ్బంది వచ్చినా నన్ను అడుగు అంటూ ఎంతో ఆప్యాయత కనబరిచారు. అటువంటి గొప్ప వ్యక్తి, ఈ రోజు అంచెలంచెలుగా ఎదిగి, రాజ్యాంగంలోని అత్యున్నతమైన ఉప సభాపతిగా మీరు అక్కడ కూర్చోవడం మాకు చాలా గర్వంగా ఉంది. ఈ బాధ్యతను కూడా మీరు తప్పకుండా విజయవంతంగా నిర్వహిస్తారని, ఇంతకుముందు మన గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ఖచ్చితంగా వంద సంవత్సరాలు ఆయురారోగ్యాలతో జీవించాలని మనసారా కోరుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చాలామంది గౌరవ సభ్యులు మాట్లాడతామని చెప్పడం జరిగింది. కాని సమయాభావం వలన అందరికీ అవకాశం కల్పించలేకపోతున్నాను.

తెలంగాణ శాసనసభా నాయకులు, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావుగారు, శాసనసభ సభాపతి శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డిగారు, గౌరవ మంత్రులు, గౌరవ ప్రతిపక్ష నాయకులు, వివిధ పక్షాల నాయకులు మరియు గౌరవ శాసన సభ్యులు – నూతనంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్ర రెండవ శాసన సభకు నన్ను ఉప సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ప్రజాస్వామ్య వ్యవస్థకు చట్టసభలే పట్టుకొమ్మలు. ప్రజాస్వామ్యంలో అత్యున్నత స్థానాన్ని కలిగి ఉన్న ఈ శాసనసభకు గౌరవ ఉపసభాపతిగా ఎన్నికైన తరువాత సభలో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తానని, అర్థవంతమైన చర్చలు ఈ సభలో చోటు చేసుకోవాలని, ఇందుకోసం సభ్యులందరికీ సముచిత అవకాశం కల్పించాలనేది నా వ్యక్తిగత అభిప్రాయం. చట్టసభలు ఎక్కడైతే స్ఫూర్తివంతంగా, ఉపయుక్తమైన చర్చలు జరిపి, ప్రజోపయోగ కార్యక్రమాలకు నెలవులుగా ఉన్నట్లయితే, అక్కడ మంచి ఫలితాలు ఆవిష్కరించబడి, ఆ సమాజం అభివృద్ధి చెందుతుంది. నేను గౌరవ ఉపసభాపతిగా ఎన్నికకావడానికి మీరంతా ఏ విధంగా సహకరించారో, అదే విధంగా ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా, తెలంగాణ శాసనసభను హుందాగా, సత్సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించేందుకు ఇదే సహకారాన్ని అందించాలని గౌరవ సభ్యులందరిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. వర్తమాన కాలానికే కాకుండా, భావితరాల వారికి స్ఫూర్తివంతంగా సభాకార్యక్రమాలను నిర్వహించేందుకు నేను శాయశక్తులా కృషిచేస్తానని హామీ ఇస్తున్నాను. మన శాసనసభ ప్రతిష్టను ఇనుమడింపజేసేందుకు, ఉపసభాపతిగా నా ఎన్నికను అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవం చేసి, సత్సంప్రదాయం నెలకొల్పినందుకు మరొకసారి వారికి నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

ప్రజాస్వామ్యంలో అధికార పక్షమైనా, ప్రతిపక్షమైనా మన అంతిమ లక్ష్యం ఉన్నతమైన మానవీయ విలువలను పెంపొందించడమే కాబట్టి, మనమంతా కలిసి పనిచేసినట్లయితే, అద్భుతమైన ఫలితాలను సాధించగలుగుతాము. మన శాసనసభకు దేశంలోనే ఒక ప్రత్యేకత ఉంది. అర్థవంతమైన చర్చలు జరుగుతాయని, చక్కని పంథాలో సభ జరుగుతుందని మన శాసనసభకు మంచి పేరు ఉంది. ఈ ప్రతిష్టను మరింతగా

ఇనుమడింపజేసేందుకు మీ అందరి సహకారం తీసుకుని, మీరు నాకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి, సభా గౌరవం మరింతగా పెరిగేందుకు కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను.

ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ, సత్సంప్రదాయాలకు శ్రీకారం చుడుతూ, మన శాసనసభ ఇతర శాసనసభలకు మార్గదర్శకంగా నిలిచేలా మనమంతా కలిసి పనిచేద్దామని కోరుకుంటున్నాను. అదే విధంగా ఈ సభాకార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రముఖ పాత్ర వహించవలసి ఉంటుంది. పత్రికా ప్రతినిధులందరూ సహకరిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నన్ను ఏకగ్రీవంగా ఉపసభాపతిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి మరొకసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

టీ విరామం కొరకు సభను వాయిదా వేయడమైనది.

(టీ విరామం కొరకు సభ ఉ.11.37 గం.లకు వాయిదాపడింది)

11.50 ఉ. (The House re-assembled at 11.58 A.M., with Hon'ble Speaker in the Chair)

MR.SPEAKER:- Now, I will take up the Government Bills. I request the Hon'ble Chief Minister to introduce the Telangana Appropriation (Vote on Account) Bill, 2019.

ప్రభుత్వ బిల్లులు

THE TELANGANAAPPROPRIATION (VOTE ON ACCOUNT) BILL, 2019 (L.A. BILL NO.3 OF 2019)

SRI K. CHANDRASHEKAR RAO:- Speaker Sir, with your permission, I beg to move :

"That leave be granted to introduce, the Telangana Appropriation (Vote on Account) Bill, 2019"

MR.SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Appropriation (Vote on Account) Bill, 2019 be introduced"

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

MR.SPEAKER:- I request the Hon'ble Chief Minister to move the motion for taking into consideration the Telangana Appropriation (Vote on Account) Bill, 2019"

SRI K. CHANDRASHEKAR RAO:- Speaker Sir, with your permission, I beg to move :

"That the Telangana Appropriation (Vote on Account) Bill, 2019 be taken into consideration."

MR.SPEAKER:- Motion moved.

THE TELANGANA APPROPRIATION BILL, 2019 (L.A. BILL NO.4 OF 2019)

MR.SPEAKER:- I request the Hon'ble Chief Minister to introduce the Telangana Appropriation Bill, 2019.(L.A. Bill No.4 of 2019)

SRI K. CHANDRASHEKAR RAO:- Speaker Sir, with your permission, I beg to move :

"That leave be granted to introduce, the Telangana Appropriation Bill, 2019"

MR.SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Appropriation Bill, 2019, be introduced"

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

MR.SPEAKER:- I request the Chief Minister to move the motion for taking into consideration the Telangana Appropriation Bill, 2019"

SRI K. CHANDRASHEKHAR RAO:- Speaker Sir, with you permission, I beg to move:

"That the Telangana Appropriation Bill, 2019 be taken into consideration."

MR.SPEAKER:- Motion moved. Now we will take up the discussion on both the Bills together i.e., the Telangana Appropriation (Vote on Account) Bill, 2019 and Telangana Appropriation Bill, 2019.

12.00 మ. అప్రాప్రియేషన్ బిల్లుపైన చర్చను ప్రారంభించవల్సిందిగా ప్రతిపక్ష నాయకులు గౌరవనీయులు శ్రీ మల్లు భట్టి విక్రమార్కగారిని కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, 2019-20 వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అప్రాప్రియేషన్ బిల్లుపై

మాట్లాడటానికి అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణ రెండవ శాసనసభలో ప్రతిపక్ష నాయకుడిగా మీ ముందు ఉండి నేను మాట్లాడటానికి అవకాశం కల్పించిన మా కాంగ్రెస్ శాసనసభాపక్షానికి, శాసనసభాపక్ష ఆలోచనలకు అనుగుణంగా నన్ను నియమించిన మా పార్టీ అధ్యక్షుడు శ్రీ రాహుల్ గాంధీ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. టిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలు, మీరు చెప్పిన వాగ్దానాలు, మీ పరిపాలన వంటి అనేక అంశాలను దృష్టిలో పెట్టుకొని ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు. రెండవసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా గౌరవ శ్రీ కె.చంద్రశేఖర రావుగారు సభా నాయకుడుగా గెలిచి, రెండవసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టినందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నాను.

ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ఇప్పుడు ప్రవేశపెట్టడం అవసరమా, కాదా అనే అంశాలు రాష్ట్ర ప్రభుత్వ ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఉత్పన్నమైన అంశాలకు సంబంధించి సభలో ఉన్న సభ్యులుగా మాకు కానీ, రాష్ట్ర ప్రజానీకానికి కానీ గెలిచి వచ్చిన ప్రభుత్వం పూర్తి స్థాయిలో యాన్యువల్ బడ్జెట్ పెట్టడానికి అవకాశం ఉన్నప్పటికీ, ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ఎందుకు ప్రవేశపెడుతున్నారనే అనుమానాలు, అపోహలు కూడా వస్తున్నాయి. ఇటువంటి సందర్భంలో నాకుగా నేను లోతుగా ఆలోచన చేశాను. సహజంగా ఈ దేశంలో యాన్యువల్ బడ్జెట్స్, ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్స్ తప్పనిసరి పరిస్థితిలో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌కు సంబంధించి ఆయా ప్రత్యేకమైన పరిస్థితిలో అవసరాల రీత్యా, ముఖ్యంగా ఆయా ప్రభుత్వాలు ఎన్నికలకు వెళుతున్నప్పుడు, లేకపోతే యాన్యువల్ బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు అప్రాప్రియేషన్ బిల్లు పాస్ చేసుకోవడానికి సమయం ఎక్కువగా పడుతుందని అనుకున్నప్పుడు తాత్కాలిక అవసరాలను తీర్చుకోవడం కోసం, ఆయా అవసరాలను పూడ్చుకోవడం కోసం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ పెట్టుకొని ముందుకు పోతున్న ఆనవాయితీని మనం చూస్తూ వచ్చాము. ఆ ఆనవాయితీ కూడా దాదాపు రెండు నెలలు కోసం మాత్రమే ఎక్కువగా పెట్టుకుంటూ వచ్చారు. తప్పనిసరి పరిస్థితిలో అవసరం అనుకుంటే మూడు మాసాలు లేకుంటే, మ్యాగ్జిమమ్ నాలుగు నెలలకు మాత్రమే బడ్జెట్ పెట్టుకోవచ్చనే ఒక assumptions మనం రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ బుక్‌లో చూస్తున్నాము. కానీ, ఈ ప్రభుత్వం ఎందుకో ఆరు మాసాలకు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఇది ఎక్కువ కాలంగా నేను భావిస్తున్నాను. నేను గౌరవ ముఖ్యమంత్రిగారి ప్రసంగం కూడా విన్నాను. కేంద్ర ప్రభుత్వ ఎన్నికలు జరుగుతున్నాయి, ఎన్నికలు జరిగే సందర్భంలో వచ్చే ప్రభుత్వాలు వారి వారి ప్రయారిటీస్ మారి రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే రాబడుల్లో, వారి ప్రయారిటీస్ బేస్ చేసుకొని వ్యత్యాసాలు విపరీతంగా పెరిగిపోయినప్పుడు మన బడ్జెట్ మీద ఆ ప్రభావం ఉంటుంది కాబట్టి, దానిని దృష్టిలో పెట్టుకొని నేను ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశ పెడుతున్నానని ముఖ్యమంత్రిగారు వివరించారు.

నాకు తెలిసి రాష్ట్ర బడ్జెట్‌కు సంబంధించి రాష్ట్ర రెవెన్యూ, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన రాబడులు, కేంద్రం యొక్క ప్రయారిటీలు మారితే సెంట్రలైజ్ పాలసీ స్కీమ్స్ ద్వారా వచ్చే రాబడుల అంచనాలను బట్టి పెద్దగా ఏమీ తేడా లేకపోవడం గత కొన్ని సంవత్సరాలుగా చూస్తూ వచ్చాను. తొమ్మిది వేల కోట్ల రూపాయల నుంచి, పదివేల కోట్లకు మించింది ఎక్కడా లేదు. ఎనిమిది వేల నుండి తొమ్మిదిన్నర పది వేల మధ్యలోనే ఉంది. మిగతా రాష్ట్ర రాబడులు గాని, నూతనంగా రాష్ట్రాలకు వచ్చినటువంటి జి.ఎస్.టి. వాటా గాని-ఆల్‌రెడి జి.ఎస్.టి. కౌన్సిల్ మన రాష్ట్రవాటాని ఫిక్స్ చేసింది. మధ్యలో కొన్ని రాష్ట్రాల వాటాను పెంచమని అడుగుతున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వ మార్పిడితో వచ్చే మార్పు జి.ఎస్.టి. వాటాలో ఉంటుందని నేను అనుకోవడంలేదు. జి.ఎస్.టి. కౌన్సిల్ తీసుకునే నిర్ణయాలను బట్టి, అనేక రాష్ట్రాల ముఖ్యమంత్రులు గాని, అందులో ఉన్న మెంబర్స్ పైన ఆధారపడి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ మార్పిడి, ఆ మార్పిడి ద్వారా వచ్చిన ప్రాధాన్యాలతో వచ్చే వ్యత్యాసం మొత్తం మీరు పెట్టిన ఈ లక్షా ఎనభై రెండు వేల కోట్ల రూపాయల బడ్జెట్‌లో మహా అంటే తొమ్మిది వేల నుండి పది వేల కోట్ల రూపాయల కంటే పెద్దగా ప్రభావం ఉంటుందని నేను అనుకోవడంలేదు. సరే సబ్జెక్ట్ టు కరక్షన్-కేవలం ఈ తొమ్మిది వేల కోట్ల రూపాయల అంచనాల తేడా కోసమే మనం ఫుల్ ఫ్లెడ్జ్‌గా యాన్యువల్ బడ్జెట్ పెట్టుకోవడానికి మనకి అవకాశం ఉన్నప్పటికీ, ఈ కొద్ది పాటి

మొత్తం కోసం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ పెట్టుకోవడం అనేది నాకు పెద్దగా సహేతుకంగా అనిపించడం లేదు.

కారణమేమంటే, రెండవసారి ఎన్నికలకు పోయాము. ఈ ఎన్నికల్లో ప్రజలకు మీరు, మేము పెద్ద ఎత్తున అనేక రకాలైన హామీలను ఇచ్చాము. గతంలో మీరు చేసిన పనులు పెంచుతూ, మీరిచ్చిన రైతుబంధు పథకం హామీ కావచ్చు, పింఛన్లు పెంచుతామని ఇచ్చిన హామీ కావచ్చు, లేకపోతే నిరుద్యోగ భృతిని మీరు ఇస్తామని చెప్పిన హామీ కావచ్చు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి మీరు కట్టి ఇచ్చే విధానం, ఇండ్లు కట్టి ఇచ్చే ప్రదేశమే కాకుండా ఇంకా ఎవరికైనా సొంతంగా స్థలం ఉంటే, వారు అప్లై చేసుకుంటే వారికి నేరుగా ఆరు లక్షల రూపాయలు ఇస్తామనే హామీ కావచ్చు-మీరూ హామీలిచ్చారు. మేమూ హామీలిచ్చాము. అనేక రకాలైన హామీలిచ్చిన తరువాత ఏర్పడిన ప్రభుత్వం, వెంటనే సభా సమావేశాలు జరుగుతాయి, బడ్జెట్ సమావేశాలు జరుగుతాయి. ఆ బడ్జెట్‌లో నిధులు ఈ హామీలన్నింటికీ కేటాయించబడతాయి, మాకు వెంటనే నిధులు వస్తాయి, ఆ హామీల ద్వారా మా జీవితాల్లో మార్పు వస్తుందని ఆశగా ఎదురు చూసే ప్రజానీకానికి ఈ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో చెప్పిన అంశాలు పెద్దగా ఉపయోగ పడే విధంగా నాకు కనపడడంలేదు. నేను మీ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి తెలిపేదేమనగా, ఓట్ ఆన్ అకౌంట్ కాకుండా యాన్యువల్ బడ్జెట్ పెట్టి ఉంటే, మీరు ఇచ్చినటువంటి హామీలకు గాని, మనం డిస్కస్ చేసిన అంశాలకు గాని, ఎన్నికల ద్వారా ప్రజలకు కల్పించిన ఆశలకు గానీ, మేలు జరిగేదేమోనని నేను భావిస్తున్నాను.

రాష్ట్ర ముఖ్యమంత్రి గారు 5 సంవత్సరాల తర్వాత ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెడుతూ ఈ రాష్ట్ర అవసరాలను తీర్చడం కోసం రాబడులను పెంచుకుని, ప్రజల అవసరాలను తీర్చడం కోసం చేసుకోవల్సిన కార్యకలాపాలను మనం సరిగా అంచనా వేయలేకపోయాము. ఇప్పుడు సరి చేసుకోవాల్సిన అవసరం ఉందని వారు చెప్పడం నేను విన్నాను.

12.10 మ. గతంలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో గాని, ఈరోజు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో గాని, మనం రాబడిని పెంచుకునే కార్యక్రమాలు గాని, రాష్ట్ర అవసరాలు తీర్చే కార్యక్రమాలు గాని, లోతుగా అధ్యయనం చేసి ముందుకు పోలేదేమోనన్న భావన నాకు కలుగుతుంది. ఈ తెలంగాణ రాష్ట్రాన్ని కొన్ని లక్ష్యాల కొరకు తెచ్చుకున్నాం. అవి నీరు కావచ్చు, నిధులు కావచ్చు, నియామకాలు కావచ్చు, ఆత్మగౌరవం కావచ్చు, స్వయం పరిపాలన కావచ్చు. రకరకాలుగా ఉన్నటువంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని తెచ్చుకున్నటువంటి ఈ తెలంగాణ రాష్ట్రానికి, మనం ఈ నిధులను ఏ రకంగా పెంచుకుంటూ పోయాం, రాబడిని ఏ రకంగా తయారు చేసుకోగలిగాం? నాకు తెలిసి పెద్దగా అనుకున్న లక్ష్యాలను చేరుకునే దిశలో మనం పురోగతి సాధించింది ఏమి లేదని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే, నిరుద్యోగ భృతి మేము అనౌన్స్ చేశాము, వారు (పాలకపక్షాన్ని ఉద్దేశించి) కూడా అనౌన్స్ చేశారు. ఈ రాష్ట్రాన్ని తెచ్చుకున్నదే ప్రధాన ఉద్దేశ్యం ఇక్కడ ఉన్న నిరుద్యోగ యువకులు పెద్ద ఎత్తున ఉన్నారని ప్రత్యేక రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని, ఆ ఉద్యోగాల వలన జీవితాలలో మార్పు వస్తుందని భావించారు. కానీ 5 ఏళ్లు గడిచినా, ఉద్యోగాలు రాలేదు కాబట్టే మనం ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకపోవడం వల్ల నిరుద్యోగ భృతిని ప్రకటన చేసే దుస్థితికి వచ్చాం. అది మేమైనా సరే, మీరైనా సరే. నేను అనుకుంటున్నాను, ఈ ఉద్యోగ అవకాశాలను, రాబడులను పెంచుకోవడానికి నూతనంగా ఏర్పడిన ఈ ప్రభుత్వం సక్రమంగా వాడుకోలేదేమోనన్న భావం నాకు స్పష్టంగా కలుగుతోంది.

ఉదాహరణకు, ఆనాడు ఇక్కడ ఉన్నటువంటి నీరుగాని, వనరులుగాని ఒక ప్రణాళికతో చేసుకొని ఉండి ఉన్నట్లయితే బాగుండేది. ప్రత్యేక రాష్ట్రం సందర్భంగా విభజన చట్టం ద్వారా ఈ రాష్ట్రానికి వచ్చినటువంటి హక్కులు. ఆ హక్కులు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కావచ్చు, లేకపోతే బయ్యారం స్టీల్ ప్లాంట్ కావచ్చు, ఎయిమ్స్ కావచ్చు ఇతరత్రా ఇన్సెంటివ్స్ కావచ్చు. వాటిని మనం గత ఐదు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వంతో వారికి (పాలకపక్షాన్ని ఉద్దేశించి) ఉన్న సాన్నిహిత్యంతో పోరాడి తెచ్చుకున్నట్లయితే కొద్దిగానైనా మనం రెవెన్యూను పెంచుకోవడానికి, ఉద్యోగ అవకాశాలు పూర్తి చేసుకోవడానికి ఆస్కారం ఉండేదని నేను భావిస్తున్నాను. గత ఐదు సంవత్సరాలుగా దాంట్లో మనం చేసింది ఏమి లేదని చెప్పడానికి నాకు ఎటువంటి సందేహం లేదు. వారు ఇన్నిసార్లు ప్రధాన మంత్రిని కలిసామని చెబుతున్నారు. చాలా సందర్భాలలో కలిసారు కూడా. అనేక రకాలైన రిప్రజంటేషన్‌లు కూడా

ఇచ్చారు. విభజన చట్టం ద్వారా వచ్చినటువంటి అంశాలను మనం ఏమైన మన రాష్ట్రానికి తెచ్చుకోవడం కోసం వీరేమైనా ప్రయత్నం చేశారా అంటే, నాకేమి కనబడటం లేదు. దానితోపాటు ఇంకొకటి ఈ విభజన చట్టంలోని సెక్షన్-1, పేజీ 25లో "The Central Government shall take appropriate fiscal measures including offer of tax incentives to the successor States to promote industrialization and economic growth in both the States" అని చాలా స్పష్టంగా చెప్పారు. అంటే మనకు కూడా దీనిమీద ఏమైనా దృష్టిసారించి ఇన్సెంటీవ్స్ తెచ్చుకోవడం గాని, ఇండస్ట్రియలైజేషన్ గ్రోత్ పెంచుకోవడానికి గాని ఏమీ ప్రయత్నం చేయలేదని నా అభిప్రాయం.

ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో ఇవే కాకుండా ప్రత్యేకంగా ఈ ప్రాంతానికి ఉపయోగపడేటటువంటి కొన్ని ప్రాజెక్టులు ఇనిషియేట్ చేశారు. ఉదాహరణకు NIMZ అధ్యక్షా. ఈ NIMZ (National Investment and Manufacture Zone)కి గౌరవ ముఖ్యమంత్రి గారి జిల్లాలోనే 2012-2013లో in principle approval కూడా వచ్చింది. దీని కోసం ఆ రోజుల్లోనే కొంత ల్యాండ్ అక్వైర్ చేయడం జరిగింది. ఆనాడు ప్రభుత్వం డిజైన్ చేసిన ప్రాజెక్టులను, నూతనంగా ఏర్పడిన రాష్ట్రం దీని మీద దృష్టి సారించినట్లయితే, investment flow దాదాపు ఒక రూ.30,000 కోట్లు వచ్చేది. దానివల్ల దాదారు 3 లక్షల మంది నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు వచ్చేవి.

హైదరాబాద్, రంగారెడ్డి పరిసర ప్రాంతాలలో దాదాపు 202 స్క్వేర్ కిలోమీటర్స్‌లో ITIR Information Technology Investment Region ను ఎస్టాబ్లిష్‌చేయడం ద్వారా దాదాపు రూ.3.11 లక్షల కోట్ల worth of revenue generate అవ్వడానికి అవకాశం ఉండేది. అలాగే దీంట్లో 2.19 లక్షల కోట్ల రూపాయలు ఇన్వెస్ట్‌మెంట్స్ రావడానికి, 2.35 లక్షల కోట్ల worth of IT exports ఈ ప్రాంతం నుంచి పోవడానికి అవకాశం ఉండేది. దానివల్ల 15 లక్షల మందికి డైరెక్ట్ ఎంప్లాయిమెంట్, 50 నుంచి 53 లక్షల మందికి ఇన్‌డైరెక్ట్ ఎంప్లాయిమెంట్ కల్పించే విధంగా ఆనాడు దీనిని డిజైన్ చేశారు.

ITIR, NIMZ తోపాటు ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ దగ్గరలో ఉన్న రాయదుర్గ్‌లో గేమింగ్ సెక్టార్‌ని డెవలప్ చేయడం కోసం foundation stone వేయడం జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు ఉన్నటువంటి డిమాండ్ ప్రకారం ఆనాడు రాయదుర్గ్‌లో foundation stoneకు సంబంధించిన Gaming, Animation, Media and Entertainment sector ని డెవలప్ చేసి ఉన్నట్లయితే, దాదాపు ఒక వంద ఎంటర్‌ప్రైజెస్ ఈ ప్లేస్‌లో రావడానికి అవకాశం ఉండేది. నేరుగా ఒక 15 వేల మంది ప్రొఫెషనల్స్‌కి ఇందులో ఉపాధి కల్పించడానికి అవకాశం ఉండేది, ఇక్కడి నుంచి పెద్ద ఎత్తున 500 US million dollars ఎగుమతి చేయడానికి అవకాశం ఉండేది.

అంటే నేను చెప్పేది ఏమిటంటే, విభజన చట్టం హక్కు ద్వారా వచ్చిన వాటి మీద మనం దృష్టిసారించలేదు. ఆనాడు రాష్ట్రవిభజన కంటే ముందున్న ఉమ్మడి ప్రభుత్వం హైదరాబాద్ చుట్టూ ఏర్పాటు చేసిన వీటి మీద మనం దృష్టి సారించలేక వదిలి వేశాం. ఇవి ఏమైన చేసి ఉన్నట్లయితే, ఈ నాలుగైదు సంవత్సరాలలో పెద్ద ఎత్తున ఈ రాష్ట్రానికి రాబడి వచ్చి ఉండేది, నిరుద్యోగ సమస్య తీరి ఉండేదని నేను భావిస్తున్నాను. ఇది చేయకపోవడం వల్ల ఈ రాష్టానికి పెద్ద ఎత్తున నష్టం జరిగిందని చెప్పడానికి నాకు ఎటువంటి సందేహం లేదని మీ ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. దయచేసి ఇప్పటికైన గౌరవ ముఖ్యమంత్రి గారు వీటన్నింటి మీద దృష్టి సారించి, ఈ రాష్ట్ర రాబడిని పెంచుకునే విధంగా ప్రయత్నం చేయవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

12.20 ని. అలాగే ఇంకొక ప్రధానమైన సమస్య నీళ్లు, నిధులు. నీళ్లకు సంబంధించి తెలంగాణ రాష్ట్రంలో ప్రధానంగా గోదావరి నదిపైన దృష్టిపెట్టింది. గోదావరి నదిపైనా, కృష్ణానదిపైనా సాధ్యమైనంత వరకు ట్యాప్ చేశాం. ఇంకా కొన్ని ప్రాజెక్టులను మీరు డిజైన్ చేశారు చాలా సంతోషం. గోదావరి నదిపైన అప్పటికే మొదలుపెట్టిన ప్రాజెక్టు అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల కాని, ఇందిరా సాగర్, రాజీవ్ సాగర్ ప్రాజెక్టులను రీ డిజైనింగ్ చేయకుండా ఉన్న వనరులను వినియోగించుకొని ముందుకు పోయినట్లైతే ఇప్పటికే వాటి అంచనాల ప్రకారం నాకు తెలిసినంత వరకు ఇందిరా సాగర్, రాజీవ్ సాగర్ ప్రాజెక్టులకు మిగిలివున్న పేమెంట్ కేవలం 15వందల కోట్ల రూపాయలు మాత్రమే. అంటే సంవత్సరానికి 500 కోట్ల రూపాయలు మీరు చేసినట్లైతే ఖమ్మం జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు నీళ్లు

సాగులోకి వచ్చేవి. ఒకవేళ అందులోనుంచి ఆనాడు ఆంధ్రలో పోయిన లక్షా 25 వేల ఎకరాలు తీసివేసినా కూడా రెండు లక్షల 75వేల ఎకరాలకు నీళ్లు పారేది. అయిదు సంవత్సరాలైన అక్కడి నుంచి చుక్క నీరు రాలేదు. దానికి వేరే స్కీమ్ పేరు పెట్టి, రీ-డిజైన్ చేసి 13వేల కోట్ల రూపాయలకు అంచనాలు పెంచారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన నీళ్లు, రాకుండా పోయాయి, నిధులు కూడా వృధా అయ్యాయి. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు సంబంధించి ఆనాడు డిజైన్ చేసిన దాని ప్రకారం 38 వేల కోట్ల రూపాయలైతే 10వేల కోట్ల రూపాయలు అప్పటికే ఖర్చు చేసి వుంటే ఇంకా మిగిలివున్న 28 వేల కోట్ల రూపాయలు అంటే దాదాపు సంవత్సరానికి 10 వేల కోట్ల రూపాయలు మీరు కేటాయిస్తే పదహారున్నర లక్షల ఎకరాలకు ఇప్పటికే నీరు పారేది. లక్ష కోట్ల రూపాయలు ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద ఖర్చుపెట్టామని చెప్పారు. రాబోయే అయిదు సంవత్సరాలలో ఇంకొక లక్షా 25 వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టబోతున్నామని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం ఖర్చుపెట్టిన లక్ష కోట్ల రూపాయల ద్వారా గోదావరి నుంచి ఒక్క చుక్క నీరు కూడా రాలేదు. అదే మీరు పాత ప్రాజెక్టులను కొనసాగించినట్లైతే కేవలం 30వేల కోట్ల రూపాయలతో ఈ రోజు దాదాపు 20లక్షల ఎకరాలకు తెలంగాణ రాష్ట్రానికి గోదావరి జలాలతో పంటలు సాగు అయ్యేవని చాలా స్పష్టంగా భావిస్తూ తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ విధంగా నిధులను సక్రమంగా వినియోగించుకోలేదు. రావాల్సిన నీళ్లను తెచ్చుకోలేదు. విభజన చట్టం ద్వారా రావాల్సిన వాటిని తెచ్చుకోలేదు. గత ప్రభుత్వాలు మొదలుపెట్టిన వాటిని కూడా మనం సక్రమంగా వాడుకోలేకపోయాం. కాబట్టే ఈరోజు మన రాష్ట్రానికి రావాల్సిన రాబడులు పెద్ద యెత్తున రాలేదు. అవసరాలు తీరలేదని చెప్పడానికి నాకు ఎలాంటి సందేహం లేదు. అవసరాలు తీర్చుకోవడం కోసం కేంద్ర ప్రభుత్వం వైపు చూస్తున్నాం. వచ్చే కేంద్ర ప్రభుత్వం పెద్ద యెత్తున నిధులు మంజూరీ చేస్తే వాటితో లోటు బడ్జెట్ పూర్తి చేసుకొని ఇంకా సాధించుకోవచ్చునే ఆలోచన చేస్తున్నారు.

మీరు ఇచ్చిన లెక్కల్లో కొన్నింటిని మీ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. గ్రాంట్స్ ఇన్ ఎయిడ్‌లో 2016-17వ సంవత్సరంలో 13వేల 557కోట్ల రూపాయలు రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో మీరు చూపించారు. Actuals వచ్చేవరకు 9వేల 757 కోట్ల రూపాయలు మాత్రమే వచ్చాయి. 2017-18 సంవత్సరంలో రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో 23వేల 759కోట్ల రూపాయలు చూపించారు. Actualsకు వచ్చేసరికి 8వేల 42కోట్ల రూపాయలకు వచ్చింది. అలాగే 2018-19వ సంవత్సరానికి కూడా budget estimatesలో 29వేల 42 కోట్ల రూపాయలు చూపించారు. నవంబర్ 2018 వరకు 5,373 కోట్ల రూపాయలు మాత్రమే వచ్చాయి. డిసెంబరు వరకు ఎంత వచ్చిందో నాకు తెలియదు. ఒకవేళ పెరిగితే ఇంకో వెయ్యి కోట్ల రూపాయలు పెరగవచ్చు. ఎటు చూసినా తొమ్మిది, పది వేల కోట్ల రూపాయలకు దాటడం లేదు.

అలాగే అప్పుల గురించి కూడా మనం సభలో చాలా సీరియస్‌గా చర్చించాల్సిన అవసరముంది. ఎందుకంటే మనం ఇరిగేషన్ ప్రాజెక్టులకి, త్రాగు నీటి ప్రాజెక్ట్‌కి ఇతరత్రా మిగతా అవసరాలకు కూడా కార్పొరేషన్ పెట్టి అప్పుల రూపేణ తీసుకువస్తున్నారు. నిన్న మా గౌరవ సభ్యులు శ్రీధర్ బాబు గారు అప్పుల గురించి మాట్లాడుతూ, భవిష్యత్తు తరాలకు తెలంగాణ రాష్ట్రానికి అప్పులు పెనుభారంగా మారబోతుంది అంటే ముఖ్యమంత్రిగారు అప్పులు పెనుభారం ఏమీ కాదు అప్పులు అవసరమై చేశాము అని చెప్పారు. ఏ డెవలప్‌మెంట్‌కైనా అప్పులు అవసరమే కానీ, ఆ అప్పులను మనం సక్రమంగా వినియోగిస్తున్నామా, లేదా అనేది కూడా చాలా అవసరం. ముఖ్యమంత్రిగారు అమెరికా గురించి, జపాన్ గురించి కూడా మాట్లాడారు. దాని గురించి చెప్పే ముందు. అప్పుల భారం బడ్జెట్‌ను ఏ విధంగా కబళించివేస్తుందో ఆ బ్యాలెన్స్‌ను ఏ విధంగా మనం పూడ్చుకోబోతున్నామనే విషయాన్ని చూస్తే ఈ బడ్జెట్‌లో 2019-20 సంవత్సరానికి సంబంధించి వివిధ పద్దుల క్రింద లెక్కలు మనం సహజంగా చెల్లించాల్సింది-ప్రభుత్వం ఇచ్చిన సమాచారం ప్రకారం ఒక లక్షా 34వేల 5వందల కోట్ల రూపాయలు చెల్లించాల్సి వస్తోంది. వృద్ధాప్య పింఛన్, సామాజిక పింఛన్ కలిసి దాదాపు 12వేల కోట్ల రూపాయలు అయ్యేటట్లుగా కనిపిస్తోంది. నిరుద్యోగ భృతికి 5వేల కోట్ల రూపాయలు, పంట రుణమాఫీకి పెంచిన దానితో 6వేల కోట్ల రూపాయలు, స్వయం సహాయక సంఘాలకు 2వేల కోట్ల రూపాయలు, పంట రుణాలపై వడ్డీ రాయితీ వెయ్యి కోట్ల రూపాయలు, ఫీజు రియంబర్స్‌మెంట్‌కు

సంబంధించి 2వేల కోట్ల రూపాయలు, పరిశ్రమలకు చెల్లించాల్సిన ప్రోత్సాహకాలు వెయ్యి కోట్ల రూపాయలు, ధాన్యం కొనుగోలుకై సివిల్ సప్లైకి చెల్లించాల్సిన అప్పు 3,500కోట్ల రూపాయలు, రైతుబంధు వ్యవసాయ పెట్టుబడి సహాయానికి 13వేల కోట్ల రూపాయలు, ఉద్యోగుల జీతాలు, పెన్షన్లకు 36 వేల కోట్ల రూపాయలు, అప్పులు గ్యారెంటీలపై వడ్డీ 18వేల కోట్ల రూపాయలు ఈ మొత్తం కాగా ఇప్పటివరకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు మరియు వాయిదా వేసిన చెల్లింపులు సుమారు 35వేల కోట్ల రూపాయలున్నాయి. మొత్తం కలిసి ఒక లక్షా 34వేల 500ల కోట్ల రూపాయల వరకు ఉంది. మీరు ప్రవేశ పెట్టిన ఒక లక్షా 82కోట్ల రూపాయల బడ్జెట్‌లో రెవెన్యూ రిసీట్స్ మనం చూస్తే, గత నాలుగు, అయిదు సంవత్సరాల నుంచి సరాసరి 19.5%, 19.7%నుంచి నేరుగా 20 శాతం దాకా గ్యాప్ కన్పిస్తోంది. ఉదాహరణకు రెవెన్యూ రిసీట్స్ 2015-16 తీసుకుంటే బడ్జెట్ estimates మీరు వేసింది 94,132 కోట్ల రూపాయాలు, రివైజ్డ్ estimtes కు వచ్చేసరికి 79,313 కోట్ల రూపాయాలు actual కి వచ్చేసరికి 76,134కోట్ల రూపాయలకు వచ్చింది. అంటే Actuals కి వచ్చేసరికి 17,998 కోట్ల రూపాయలు రెవెన్యూ రిసీట్స్‌లో తేడా కనిపించింది. అలాగే 2016-17వ సంవత్సరానికి వచ్చేసరికి బడ్జెట్ estimates లో ఒక లక్షా 925 కోట్ల రూపాయలు రెవెన్యూ రిసీట్స్‌లో మీరు estimates వేస్తే రివైజ్డ్‌కి వచ్చేసరికి 87వేల 70కోట్ల రూపాయలకు వచ్చింది. Actualsకి వచ్చేసరికి 18వేల 107కోట్ల రూపాయలకు తగ్గింది.

12.30 మ. యాక్చువల్స్‌కి వచ్చేసరికి రూ.82818 కోట్లకు వచ్చింది. అంటే ఇక్కడ కూడా రూ.18807 కోట్లు తగ్గింది. అలాగే 2017-18 సంవత్సరానికి రూ. 1,13,083 కోట్లు అంచనా వేస్తే, సవరించిన అంచనాల వరకు వచ్చేసరికి అది రూ. 1,08,148 కోట్లకు వచ్చింది. యాక్చువల్స్‌కి వచ్చేసరికి అది రూ.88716 కోట్లకు వచ్చింది. అంటే ఇక్కడ కూడా రూ.24372 కోట్ల గ్యాప్ కనిపించింది. 2018-19 సంవత్సరానికి రూ.1,30,975 కోట్లకు అంచనాలు వేస్తే, సవరించిన అంచనాలకు వచ్చే సరికి అది రూ.1,19,300 కోట్లకు వచ్చింది. అలాగే యాక్చువల్స్ చూస్తే రూ.67855 కోట్లు వచ్చింది. ప్రస్తుతం సభకు సమర్పించిన అంచనాలు తొమ్మిది మాసాలకు అంటే డిసెంబర్ వరకు వేసినవి. 2019-20 సంవత్సరానికి మీరు పెట్టిన రెవెన్యూ రిసీట్స్ అంచనాలు రూ.1,38,380 కోట్లు. మీరు చెల్లించవలసింది రూ.1.34,000 కోట్లు. ఆ ఫిస్కల్ డెఫిసిట్‌కి నేను అప్పులను జమ చేయలేదు. అది కూడా జమ చేసి చెబుతాను. రూ.1.82 లక్షల కోట్లు రెవెన్యూ రిసీట్స్‌లో పెట్టుకోవడానికి మీరు దాదాపుగా రూ. 43 వేల కోట్ల పైచిలుకు అప్పుల ద్వారా సమీకరిస్తున్నామని చెప్పారు. అంటే రూ.43 వేల కోట్లు అప్పుల రూపేణా .....

శ్రీ కె. చంద్రశేఖర రావు:- విక్రమార్క గారూ, మీరు చెప్పేది మాకైతే ఏమీ అర్థం కావడం లేదు. ఏమి లెక్క మీరు చెప్పేది? ఒక అర్థం ఉండాలండీ. బడ్జెట్ లెక్కా, అప్పుల లెక్కా? ఏమి లెక్కండీ అది? ప్రజలను, హౌస్‌ను మిస్‌లీడ్ చేయవద్దు కదా. మీకు అర్థం కాక, జనానికి అర్థం కాకుండా చేస్తూ కన్ఫ్యూజ్ అవుతామంటే ఎలా? అత్యంత సహజంగా ప్రతి రాష్ట్రంలో, కేంద్రంలో జరిగే ఎస్టిమేట్స్ అవి. తగ్గింది తగ్గిందంటే దేంట్లో తగ్గిందో మీరు చెప్పగలుగుతారా? ఒట్టిగా చెప్పడం కాదు, గాలి దుమారం మాటలు కరెక్టు కాదు. మీరు చెప్పే లెక్కలు వింటుంటే మేమే కన్ఫ్యూజ్ అవుతున్నాం, మీరు చెప్పే లెక్కలు ఎవ్వరికీ అర్థమయ్యే పరిస్థితి లేదు. అర్థవంతంగా ఉంటే బాగుంటుంది, అర్థం పర్థం లేకుండా మాట్లాడుతూ, మీరు చెల్లించాల్సి ఉంది, చెల్లించాల్సి ఉందంటే, చెల్లించవలసింది ఉండదా? ఒక సంవత్సరం మీద దేనికి ఎంత చెల్లించాలో ఎస్టిమేట్స్ ఆటోమేటిక్‌గా ఉంటాయి. మీరు చెల్లించాల్సి ఉందంటే, ఖచ్చితంగా ఉంటుంది కదా. ఉండకపోతే అది లెక్క ఎలా అవుతుంది? మీరు చెబుతున్నది ఏదైతే ఉందో అది నూటికి నూరు శాతం ఇన్‌కరెక్ట్. ఎందుకంటే మీరు గ్రోత్ చెప్పడం లేదు. గత సభలో కూడా మీకు చెప్పాను. మీకు ఏమి రాజకీయాలున్నాయో మాకు తెలియదు. మన రాష్ట్రాన్ని మనమే శపించుకోవద్దని చెప్పాం. భారత ఆర్థిక వ్యవస్థ ఇస్తున్న సర్టిఫికేట్ ప్రకారం We are number one State in the Country. మాకు కళ్లు ఉన్నాయి కానీ కనబడవు, భారత ప్రభుత్వం చెబుతున్నది మాకు వినబడదు అంటే మేము చేయగలిగిందేమీ లేదు. గ్రోత్ యాస్పెక్ట్ మీరు చెప్పడం లేదు. రాష్ట్రంలో వచ్చిన గ్రోత్ మీకు కనిపించడం లేదా? అది మేము చెప్పం కదా, కాగ్ చెబుతుంది, సెంట్రల్ ఫైనాన్స్ మినిస్ట్రీ చెబుతుంది. ఆ ఫిగర్స్ అన్నీ మీరు ప్రక్కన పెట్టి , కాకి

లెక్కలు చెబుతూ, అది తగ్గింది, ఇది తగ్గింది, మీరు చెల్లించవలసి వుందంటే, చెల్లించాల్సి ఉండదా? నాకు అర్థం కాదు.

అప్పుల విషయంలో మీరు పప్పులో కాలు వేస్తున్నారు. మేము తీసుకున్న అప్పులు ఇంకొక రూ.50వేల కోట్లున్నాయి. మీకు అర్థం కానట్లుంది. అది కూడా జోడించి చెప్పాలి. వాస్తవానికి ఉన్న అప్పులు కూడా మీరు చెప్పలేకపోతున్నారు. ఆ లెక్కల్లోకి పోతున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలి. సభలో ఒక ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతుంటే, బయట జనం సీరియస్‌గా తీసుకుంటారు, ఫండింగ్ ఏజన్సీస్ కూడా సీరియస్‌గా తీసుకుంటాయి కాబట్టి మీరు చాలా బాధ్యతతో మాట్లాడాలనే ఉద్దేశ్యంతో చెబుతున్నాను. నేను చెప్పను, నేను ఇదే చెబుతానంటే అది మీ విజ్ఞతకే వదలివేస్తున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- ముఖ్యమంత్రి గారూ, నేను చెప్పే లెక్కలు కాకి లెక్కలు కాదు, గాలిలో కూడా చెప్పడం లేదు. ఇవి మీరిచ్చిన పుస్తకాల్లోంచి తీసిన లెక్కలే. ఒకవేళ మీరు దబాయించి మాట్లాడుతాం, గాలి దుమారం మాటలు మాట్లాడుతున్నారంటే I am sorry, I cannot help it. నేను చెప్పేది పూర్తిగా విన్న తర్వాత, ఇది వాస్తవమా కాదా చెప్పండి. నేనేమి చెబుతున్నానంటే.. మీరు వేసిన బడ్జెటు ఎస్టిమేట్స్ యాక్చువల్ రియలైజేషన్‌కి వచ్చేసరికి డిఫరెన్స్ 20 శాతం దాకా వస్తోంది, ఈ సంవత్సరానికి కూడా ఆ రకంగానే వస్తోంది, it is a reality.

శ్రీ కె. చంద్రశేఖర రావు:- దానికి సంబంధించిన అవగాహన మీకు లేకపోతే మేము చేయగలిగిందేమీ లేదు. బడ్జెట్ ప్రాసెస్‌లో ఆటోమేటిక్‌గా ఆ సవరణలు ఉంటాయి. అదేదో తప్పు జరిగినట్లు చిత్రీకరించడానికి మీరు ప్రయత్నం చేస్తే కరెక్టు కాదని చెబుతున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- మీరు కనీసం దానినైనా ఒప్పుకున్నారు. ఇది తప్పు, ఒప్పు అని చెప్పడం లేదు. జరుగుతున్న వాస్తవాన్ని మీదృష్టికి తీసుకొస్తున్నాను. బడ్జెట్ అంచనాలు ఇలాగే ఉంటాయి, సవరించిన బడ్జెట్ అంచనాలు ఇలాగే ఉంటాయి, యాక్చువల్స్‌కు వచ్చేసరికి తగ్గుతోంది, ఇది వాసవం కాదా?

శ్రీ కె. చంద్రశేఖర రావు:- గత పది సంవత్సరాల లెక్కలు ఇప్పుడు నాదగ్గర ఉన్నాయి. గతంలో మీరు పది సంవత్సరాలు ప్రభుత్వంలో ఉన్నారు కదా. ఆ లెక్కలు ఇంతకన్నా ఘోరంగా ఉన్నాయి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- మనం తెలంగాణ రాష్ట్రం గురించి మాట్లాడుతున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వం సరిగా లేదనే కదా మనం ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకుంది. ఇంకా దాని గురించి మాట్లాడడం ఎందుకు? తెలంగాణ రాష్ట్రం వచ్చి ఐదేళ్లు అయిపోయింది, ఇది ఆరో బడ్జెట్. ఇంకా ఉమ్మడి రాష్ట్రం లెక్కలెందుకు? అది బాగుండి ఉంటే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మీరెందుకు పోరాటం చేయాలి, మేము కేంద్రంలో కూర్చొని బిల్లు ఎందుకు ప్రవేశపెట్టాలి, మా వాళ్లు ఎందుకు రాజీనామా చేయాలి, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రం ఎందుకివ్వాలి? ఉమ్మడి రాష్ట్రంలో బాగా జరగలేదనే కదా! మళ్లీ దాని గురించి ఎందుకు? పదే పదే ఉమ్మడి రాష్ట్రంలోని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నారు, అది బాగుంటే ఇదంతా ఎందుకు? మీరు తప్పు చేశారని నేను చెప్పడం లేదు. ఉన్న లెక్కల ద్వారా వాస్తవాలను సభ దృష్టికి తీసుకొస్తున్నాను. దీని వల్ల జరిగే ప్రమాదం ఏమిటో చెబుతున్నాం. ఇవి లెక్కలు కాదంటే ఎలా? ఇవి మీరిచ్చిన పుస్తకాలలో ఉన్నవే కదా!

శ్రీ కె. చంద్రశేఖర రావు:- Sir, if the Member is not able to understand, I cannot help. తెలుగులో ఇచ్చిన పుస్తకాల్లో కూడా ఉంటుంది, వాటిని బడ్జెట్ అంచనాలు అంటారు. సర్వసాధారణంగా, అత్యంత సహజంగా ఈ దేశంలో పరిపాలించే 29 రాష్ట్ర ప్రభుత్వ లెక్కల్లో కూడా ఈ అంచనాలు, సవరణలు ఉంటాయి. That is the reason, why supplementary budget పెడతారు. అది కేంద్రంలో కూడా పెడతారు. బడ్జెట్ ప్రవేశపెట్టే ప్రతిసారీ జరిగే ఆనవాయితీ. అది కూడా మేము అర్థం చేసుకోం, మేము అలాగే మాట్లాడుతామంటే మీ ఇష్టం, మాట్లాడండి, మేమేమీ అడ్డు రాము, మీరెంత సేపు మాట్లాడుతారో మాట్లాడండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- బడ్జెట్ ఎస్టిమేట్స్ ఉండవు, రివైజ్డ్ ఎస్టిమేట్స్ ఉండవు, యాక్చువల్స్ ఉండవు అని నేను చెప్పలేదు. సహజంగా ఉండే ప్రక్రియ గురించే చెబుతున్నాను. మీ రివైజ్డ్ ఎస్టిమేట్స్ ఇలా ఉన్నాయి, యాక్చువల్స్‌కి వచ్చేసరికి ఇలా ఉన్నాయి, రాబడి ఇలా ఉంది, ఈ రకంగా ఉందని చెబుతున్నాను. ఈ సంవత్సరానికి సంబంధించి ఇంత తక్కువ

ఉందని చెబితే అది కరెక్టు కాదా? నేను పాత రికార్డు చెబుతున్నాను, దాంట్లో తప్పేమి ఉంది? ఇది నేను, మీరు ఒప్పుకున్న వాస్తవమే. ఈ సంవత్సరానికి సంబంధించి చెప్పేదేమంటే, ఈ నాలుగు సంవత్సరాలలో యావరేజ్‌గా జరిగిన ప్రక్రియలో రియాలిటీ చూస్తే, మీరు ఎస్టిమేట్స్‌లో పెట్టిన రూ.1.83 లక్షల కోట్ల రెవెన్యూ రిసీట్స్‌లో సహజంగానే 19 నుంచి 20 శాతం రాబడి తక్కువగా ఉంటుంది. ఇది రియాలిటీ కదా. పరిస్థితి ఈవిధంగా ఉన్నప్పుడు, రియాలిటీలో అది రూ. 1.55 లక్షల కోట్లకన్నా ఎక్కువ రాదని తెలియజేసేందుకు చెబుతున్నాను. ఇది వాస్తవం కాదా? ఈ రియలైజేషన్ కోసం మనం ముందుకు పోవాలంటే అప్పు పెంచుకోవలసి ఉంటుంది. అప్పు పెంచుకున్నా, తగ్గించుకున్నా మనం అనుకున్న వ్యయాలకు, మనం పెట్టుకున్న లెక్కలు సరిపోవాలనే ఉద్దేశ్యంతో చెప్పాను. ఇది వాస్తవమే. మిమ్మల్ని తప్పు పట్టడం కాదు. దయచేసి దీన్ని అర్థం చేసుకోవలసిందిగా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. మిగతా రాష్ట్రాలలో కానీ, ఎక్కడైనా బడ్జెట్ ఎస్టిమేట్స్ ఇలాగే ఉంటాయి. ఈ రకంగా ఉన్నప్పుడు మనం చేయవలసిందేమిటి? ఇక్కడ ఉన్న రాబడులను ఏ రకంగా పెంచుకోవాలో ఆలోచించాలి. రాష్ట్ర రాబడులను పెంచుకోవడం ఒక మార్గం. ఈ రాష్ట్రానికి హక్కు ద్వారా సంక్రమించిన నిధులను కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి తెచ్చుకోవడం రెండో మార్గం. అలాగే ఇతరత్రా మార్గాలను ఎంచుకోవడం, మనం ఇచ్చిన హామీలను పూర్తి చేయడం, తెచ్చుకున్న రాష్ట్రలక్ష్యాలను నెరవేర్చడం మాత్రమే మన ముందున్న ప్రధాన కర్తవ్యం. మన రాష్ట్రం బ్రహ్మాండంగా ఉందని కేంద్ర ప్రభుత్వం అభినందిస్తోందని మీరన్నారు. నేను మొదట్లోనే చెప్పాను, మేము కూడా అభినందిస్తున్నామనే చెప్పాను.

12.40 మ. కానీ కొన్ని పారామీటర్సులో దేశ స్థాయిలో మనం అంత అద్భుతంగా లేము. ఉదాహరణకు విద్యా రంగానికి సంబంధించి 20 శాతం ఖర్చు పెట్టమంటే మన రాష్ట్రంలో ఎంత ఖర్చు పెడుతున్నాము? మనం అంత అద్భుతంగా ఏమీ లేము కదా? కేర్ కమిటీ సూచనల మేరకు రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 20 శాతం విద్యా రంగానికి ఖర్చు చేయాలని సూచించినప్పటికీ, విద్యా రంగానికి కనీసం 9 శాతం కేటాయించాలని పేర్కొన్నప్పటికీ 2014-15లో 10.88 శాతం కేటాయించాం. 2018-19లో 7.6 శాతానికి తగ్గిందని చెబుతున్నారు. ఇప్పుడు ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రకారం చూస్తే 6.81 శాతానికి వచ్చింది. విద్యా రంగానికి నిధులు అవసరమే కదా? దీనికి సంబంధించి నిధులు ఏ రకంగా పెంచుకుంటాము, ఏ రకంగా ముందుకు పోతాం, కావలసిన నిధులను ఏ రకంగా సమకూర్చుకుంటాం అనే దాని గురించి చర్చ జరగాల్సిన అవసరమున్నదని భావిస్తూ మీ దృష్టికి కూడా తీసుకొస్తున్నాను.

అట్లాగే ఎస్.సి, ఎస్.టి సబ్ ప్లాన్‌కు సంబంధించి గత కొన్ని సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో మనం అనుకున్నది అనుకున్నట్లుగా చేస్తున్నామా అంటే చేయలేకపోతున్నాము. ఎందుకు చేయలేకపోతున్నాం, ఈ రాష్ట్రానికి చిత్తశుద్ధి లేదా అంటే ఈ రాష్ట్రం చట్టం చేయడమే కాకుండా రూల్స్ కూడా ఫ్రేమ్ చేసుకొని బడ్జెట్‌లో నిధులు కూడా కేటాయించింది. అవి అందుకోవడానికి అనేక దశాబ్దాలుగా దళిత, గిరిజనులు కూడా ఎదురు చూస్తున్నారు. అయినా గానీ ప్రతి సంవత్సరం లెక్కలు చూస్తే చాలా బాధాకరం అనిపిస్తున్నది. 2014-15లో 57 శాతం ఖర్చు పెట్టలేదు. 2015-16లో 40 శాతం ఖర్చు పెట్టలేదు. 2016-17లో 34 శాతం తక్కువ ఖర్చు చేసినట్లుగా కనబడుతున్నది. ఇటువంటి పరిస్థితులలో ఈ సంవత్సరం ఏ రకంగా ఖర్చు చేస్తారని అడుగుతున్నాను. అసలు సబ్‌ప్లాన్ కింద కేటాయించిన నిధులు ఖర్చు చేస్తారా? ప్రతి సంవత్సరం కేటాయింపులు మాత్రం పెద్దగా ఉంటున్నాయి. ఖర్చు విషయానికొచ్చేసరికి ఆ స్థాయిలో ఉండటం లేదు. దానిమీద సీరియస్‌గా దృష్టి పెట్టాలని కోరుతున్నాను. అట్లాగే అప్పుల గురించి మాట్లాడుతూ ....

(బెల్)

అధ్యక్షా, నేను ఈ రాష్ట్రానికి ఉపయోగపడే విషయాలు మాత్రమే చెబుతున్నాను తప్ప ఎవరినీ విమర్శించడం లేదు. అప్పులు సహజంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆర్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ కోసం అప్పులు తెచ్చుకున్నప్పుడు ఆ అప్పులను ఇన్వెస్ట్ చేసేటప్పుడు కాస్ట్ బెనిఫిట్ అనాలసిస్ కూడా చూసుకుంటాము. నిన్న సభ్యులు శ్రీధర్‌బాబు గారు మాట్లాడుతూ మిషన్ భగీరథకు సంబంధించి జగిత్యాల మునిసిపాలిటీకి పెద్ద బిల్లు వచ్చింది, ఆ బిల్లు చెల్లించమని అన్నారని చెబితే దాని మీద ముఖ్యమంత్రి గారు బరాబర్ మేం బిల్లు వసూలు చేస్తామని అన్నారు, చాలా

సంతోషం. మిషన్ భగీరథ కోసం ఈ ప్రభుత్వం వివిధ బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొచ్చింది. గౌరవ ముఖ్యమంత్రి గారు గతంలో మెదక్ శాసనసభ్యులుగా ఉన్నప్పుడు కూడా తాగునీటి పథకాన్ని తీసుకొచ్చారు. నేను కూడా నా నియోజకవర్గమైన మధిరలో తీసుకొచ్చాను. మిగతా శాసన సభ్యులు కూడా రూరల్ వాటర్ సప్లై శాఖ నుంచి తీసుకొచ్చారు. ఎవరో మీటర్లు పెట్టి డబ్బులు వసూలు చేసిన సంఘటనలు లేవు. చాలా ఆవాసాలలో పాత స్కీములే నడుస్తున్నాయి. కొన్ని చోట్ల కేవలం మిషన్ భగీరథ కోసమే జరుగుతున్నటువంటి పాత స్కీములను ఆపేసి మిషన్ భగీరథను ముందుకు తీసుకుపోయే క్రమంలో మేం బిల్లులు వసూలు చేస్తామని అంటే నిజంగా బిల్లులు వసూలు చేసే అంశాన్ని ఈ ప్రభుత్వం అప్పులు తీసుకొచ్చేటప్పుడే ఆ కార్పోరేషన్‌లు పెట్టేటప్పుడే ఈ రాష్ట్ర ప్రజలకు చెప్పారా?

శ్రీ కె. చంద్రశేఖర రావు:- అధ్యక్షా, సభ్యులు సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఎందుకంటే మేం బిల్లు వసూలు చేస్తామని చెప్పామా? గుడ్డ కాల్చి మీద వేస్తామంటే ఎలాగండీ? నాకు అర్థం కావడం లేదు. వారు ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడుతుంటే మేం వింటూ కూర్చోవాలా? బిల్లులు వసూలు చేస్తామని ఎవరు చెప్పారో భట్టి విక్రమార్క గారు చెబుతారా? ఒకవేళ వారు వారి ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడతామంటే అది ప్రజలు గమనిస్తారు. నిన్న శ్రీధర్ బాబుగారు మాట్లాడుతూ జగిత్యాల మునిసిపాలిటీకి చెందిన రెండు కోట్ల రూపాయల బకాయిలకు సంబంధించిన డిమాండ్ నోటీస్ ఇస్తామని చెప్పారు. అవి మీ కాంగ్రెస్ హయాం నుండి వచ్చిన అక్యూములేటెడ్ డ్యూస్ తప్ప మిషన్ భగీరథలో వచ్చినవి కావు. Un-necessarily, you are trying to mislead the House. అవి మిషన్ భగీరథ డ్యూస్ కానే కావు. అవన్నీ మీ జమానా నుండి ఉన్న పాత బకాయిలు. మేము బిల్ కట్టిస్తామని చెప్పామా? మీకు సమాచారం లేదు. పేపర్లలో వ్రాసినవి చెబుతున్నారు. మిషన్ భగీరథ దేశంలో ఒక స్కీము. మాకు కేంద్ర ప్రభుత్వం మీద రైట్ ఉంది. పదమూడు వందల కోట్ల రూపాయలు గ్రాంట్‌గా ఇవ్వమని ఫైనాన్స్ కమిషన్‌ను ముక్కుపిండి అడిగాము. అదంతా పేపర్లలో వచ్చింది. We never said it.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- సభాపతి గారూ, Government of Telangana, Office of the Executive Engineer, Mission Bhagiratha Grid Divison, Jagithyal. (At this juncture, the Hon'ble Leader of Opposition exhibited the demand notice)

శ్రీ కె. చంద్రశేఖర రావు:- అధ్యక్షా, గతంలోని ఆర్.డబ్ల్యు.ఎస్ విభాగాన్ని మేము మిషన్ భగీరథ పథకంగా పేరు మార్చాము. కాబట్టి, నోటీసు ఆ ప్రకారమే ఇస్తారు. దానిని పట్టుకుని మిషన్ భగీరథ అని అంటున్నారు. మీకు అంత జ్ఞానం లేకపోతే మేమేం చేయాలి?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- ఈ ప్రభుత్వం ఇచ్చిన కాగితాన్నే నేను చూపిస్తున్నాను. నేను జ్ఞానంతోనే మాట్లాడుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర రావు:- భట్టి విక్రమార్క గారూ, మా ప్రభుత్వం ఇచ్చిందే. మేము డినై చేయడం లేదు. డెఫినెట్‌గా మా గవర్నమెంటే ఇచ్చింది. అది మీ కాలంలో ఉన్న బకాయిలకు సంబంధించి ఇచ్చింది. మిషన్ భగీరథ కింద బల్క్ సప్లై చేసిన వాటర్ బిల్లు కాదు. అది చాలా షార్ట్ పోర్షన్ ఉంటుంది. మిషన్ భగీరథ బల్క్ సప్లై ఇప్పుడిప్పుడే మొదలయ్యింది.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- సభాపతి గారూ! అవసరమైతే ఈ కాగితం మీకు పంపిస్తాను. ఈ పేపర్లో నెలలతో సహా ఉంది. ఏ నెల, ఏ సంవత్సరం అనే పూర్తి వివరాలు ఉన్నాయి. ముఖ్యమంత్రిగారు మమ్మల్ని దబాయించి మాట్లాడితే, మేం కూర్చోవాలని అనుకుంటే అది కరెక్ట్ కాదు.

శ్రీ కె. చంద్రశేఖర రావు:- భట్టి విక్రమార్క గారూ, దయచేసి మీరు ముందుగా ఆ వర్డ్ విత్‌డ్రా చేసుకోవాలి. మాకు దబాయించి మాట్లాడే అవసరం గానీ అటువంటి ఆవశ్యకత గానీ లేదు. అలాగని ప్రతిపక్షాలు ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడతామంటే మేం కామ్‌గా కూడా ఊరుకోము. దానిని దబాయింపు కింద భావిస్తే మేం చేయగలిగిందేమీ లేదు.

మిస్టర్ స్పీకర్:- భట్టి విక్రమార్క గారు కంక్లూడ్ చేయండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, నా దగ్గర ఉన్న సంబంధిత పేపర్‌ను మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి పంపిస్తున్నాను. దయచేసి వారిని చూడమని చెప్పండి.

కాళేశ్వరం, సీతారామ కార్పోరేషన్‌లకు సంబంధించి నేను చెప్పే అంశాలు అధికార పక్షానికి నచ్చకపోవచ్చు లేదంటే నేను చెప్పేవి కరెక్ట్ కాదని అనుకోవచ్చు. ఒకవేళ కరెక్ట్ కాదని భావిస్తే సభ దృష్టికి, రాష్ట్రం దృష్టికి తీసుకురండి. కార్పోరేషన్‌లు పెట్టి కమర్షియల్ బ్యాంకుల నుంచి అప్పులు తీసుకొచ్చి పెద్దఎత్తున ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నామని చెబుతున్నారు. కాళేశ్వరం గానీ, సీతారామ గానీ లేదంటే మిషన్ భగీరథలకు కమర్షియల్ బ్యాంకుల నుంచి అప్పులు తీసుకునేటప్పుడు ఇప్పటికే ఈ ప్రభుత్వం డీపీఆర్ తయారుచేసి బిజినెస్ ప్రపోజల్ ఇచ్చి ఉండాలి. కార్పోరేషన్ బ్యాంకుల అప్పులు తీర్చడం కోసం ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చిందని నేను పత్రికలలో చదివాను. కాళేశ్వరం కార్పోరేషన్ గానీ సీతారామ కార్పోరేషన్ గానీ మిషన్ భగీరథ కార్పోరేషన్ గానీ అప్పు తీసుకొచ్చిన డబ్బుతో ఈ ప్రాజెక్టులు పూర్తి చేసి తిరిగి అప్పు కడతామని ఇప్పటికే కమర్షియల్ ప్రపోజల్ ఇచ్చి ఉన్నారు. ఆ రకంగా ఇచ్చిన డీపీఆర్‌కు సంబంధించి చాలా సందర్భాలలో రకరకాల అపోహలు ఉత్పన్నమయ్యాయి. అంటే అప్పు తీసుకొచ్చి ఇన్వెస్ట్‌మెంటు చేసి తరువాత ఆ నీళ్లను అమ్మి అప్పు తీరుస్తారా లేదంటే నీళ్లను అమ్మకుండానే రాష్ట్ర ప్రభుత్వం అప్పు తీరుస్తుందా అనేది రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకోవాలి. కమర్షియల్ బ్యాంకు నుంచి అప్పు తీసుకొచ్చి నీళ్లను అమ్మి అప్పు తీరుస్తామనే విధంగా ఒకవేళ డీపీఆర్ సదరు బ్యాంకులకు సబ్‌మిట్ చేసి ఉంటే ఈ రాష్ట్రాన్ని pledge చేసి మీరు గ్యారంటీ ఇచ్చి ఉంటే definitely, we have a right to know about it. What is the DPR, which is submitted to the commercial banks because it is a public document. వేం చాలాసార్లు అధికారులను అడిగినప్పటికీ వారు మాకు ఇవ్వలేదు. కాబట్టి దయచేసి ఈ సభలోనైనా ఆ డీపీఆర్‌ను పెట్టమని చెప్పండి. ఈ ప్రభుత్వం కమర్షియల్ బ్యాంకులకు ఏ రకమైన ప్రపోజల్స్ ఇచ్చింది. ఏ రకంగా నిధులు తీసుకొచ్చారు, వాటిని తిరిగి ఏ రకంగా కడతామని చెప్పారో అది రాష్ట్రప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది.

12.50 మ. అధ్యక్షా, వాటికి సంబంధించిన డిపిఆర్‌ని సభలో ప్రవేశపెట్టవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర రావు:- అధ్యక్షా, వంద శాతం ఈ డిపిఆర్‌లు ప్రతి సభ్యుడికి సప్లై చేస్తామండి. ఈరోజు సభ ముగుస్తుంది కాబట్టి, వారు చెప్పింది చాలా సంతోషం. అధ్యక్షా, వారికొక అపోహ ఉంది. అపోహ ఏమిటంటే, వారికి తెలియక, అవగాహన లేదు కదా, అదీ పెద్ద సమస్య. మిషన్ భగీరథకు కావచ్చు, సాగునీటి ప్రాజెక్టులకు కావచ్చు బ్యాంకుల నుండి లోన్ తీసుకున్నప్పుడు వారు సర్వసాధారణంగా అడిగేదేమంటే, వీటి రెవెన్యూ స్ట్రీమ్ ఏమైనా ఉందా? వీటి ద్వారా మీకు ఏమైనా ఆదాయం వస్తుందా? మాకు తిరిగి ఏవిధంగా చెల్లిస్తారు అని బ్యాంకు వారు అడుగుతారు. It is the wisdom of the Government. ఎట్లా ఉంటదంటే, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీకి చెందిన డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు అప్పుడు ప్రతిపక్ష నాయకులుగా ఉన్నారు. మేము కూడా అంతర్గతంగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితో వాదిస్తూ, అప్పుడు నేను మంత్రిగా ఉన్నాను. మనం ఉచితంగా విద్యుత్తు ఇవ్వవచ్చు, ఇవ్వాలి, ఎందుకివ్వకూడదని అంతర్గతంగా వాదిస్తున్నాము. ఆ సమయంలో మేము అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్తును అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అట్లానే మీరు ఎట్లయితే ఉచిత విద్యుత్తు ఇస్తామని చెప్పి ఆ హామీని నిలబెట్టుకొని ఇచ్చారో, అదే పద్ధతిలో ఈరోజు ప్రభుత్వం ఏమి చేస్తదంటే, అప్పులు తెచ్చుకోవడానికి ఖచ్చితంగా ఉండే revenue streams చెబుతామండి.

ఉదాహరణకు మిషన్ భగీరథ ఉంది. నేను వారి అవగాహన కొరకు చెబుతున్నాను. మిషన్ భగీరథ అమలులో భాగంగా మున్సిపాలిటీలు డబ్బులు చెల్లించాల్సిందే. గతంలో వారు రాజ్యమేలినప్పుడు కూడా మున్సిపాలిటీలు పుణ్యానికేమి వాటర్ ఇవ్వలేదు. గ్రామ పంచాయితీలైతే బిల్లులు కట్టలేక ఇబ్బందులు పడ్డాయి. Finally, what happens అధ్యక్షా? వారు ఏవిధంగానైతే ఉచిత విద్యుత్తును ఇస్తామని చెప్పారో, అట్లాగే దానికున్నటువంటి రెవెన్యూ స్ట్రీమ్స్ చెప్పాం. మిషన్ భగీరథలోని పది శాతం నీటిని పరిశ్రమలకి కేటాయించాం. ఖచ్చితంగా వారు సంతోషంగా డబ్బులు కడుతున్నారు. They are very happily coming forward to pay the bills. దానికుండే రెవెన్యూ స్ట్రీమ్స్ కొంత ఉంటుంది. పరిశ్రమల నుండి వచ్చేది కావచ్చు, అర్బన్ లోకల్ బాడీస్ నుండి వచ్చేది

కావచ్చు ఆ రెవెన్యూ స్ట్రీమ్ ఉంటుంది. When it comes to the villages, then Government will take a decision. వారికెందుకు ఆ బాధ? It can be a Grant. మేము పంచాయితీల నుండి బిల్లులు తీసుకోము, ప్రజలమీద భారం వేయదలచుకోలేదు. గ్రాంట్ రూపంలో ఇస్తామని, one fine morning we will take a decision. For taking loan definiteగా ఏ రెవెన్యూ హిస్టరీ ఉందో చెబుతాం. అక్కడ ఉచిత విద్యుత్తుకి కూడా బ్యాంకులు ఒప్పుకోరు. కమర్షియల్ బ్యాంక్స్ గానీ, ఇతర బ్యాంక్స్ గానీ ఒప్పుకోరు. కానీ, మనం ఏమంటం, మాకు ప్రభుత్వానికి ఆ కెపాసిటి ఉంది. కాబట్టి, మేం సెటప్ చేస్తాం. We will pay on behalf of the people. Then, there is no problem. వారేదో కన్‌ఫ్యూజన్‌కి గురై, ఒత్తిడికి లోనై, మేమేదో ప్రజలమీద భారం వేస్తామనో, అందులో మేము ఏమైనా చిక్కుతామేమో అని అనుకుంటారు. కానీ, ప్రభుత్వం ఆ విధమైన భారం ప్రజల మీద వేయడానికి సిద్ధంగా లేదు. మాకు చాలా విజ్‌డమ్ ఉంది. రేపు ప్రజల దగ్గర బిల్ తీసుకోవాలా? తీసుకోవద్దా? అనేది భవిష్యత్తులో నిర్ణయిస్తామండి, ఇప్పటికి నిర్ణయించలేదు. మేం చెప్పలేదు, మేం చెప్పని దానిని వారేదో దృష్టిలో పెట్టుకొని చెబితే, మేము ఇక్కడ వినేందుకు సిద్ధంగా లేము.

అది కరెక్ట్ కాదు. ప్రభుత్వం ఇప్పటికీ ఏ నిర్ణయం తీసుకోలేదు. భట్టి విక్రమార్క గారికి నేనొక విషయం చాలా సంతృప్తికరంగా చెబుతాను. I could say it at the end. అదేదో తప్పు అన్నట్లుగా వారు కమర్షియల్ బ్యాంక్స్ అని చెబుతున్నారు. కమర్షియల్ బ్యాంక్స్ ఈరోజు రాష్ట్రప్రభుత్వానికి అప్పు ఇచ్చిందంటేనే అది రాష్ట్రం యొక్క గొప్ప. ఎందుకంటే, ఒక బిజినెస్ చేసే బ్యాంక్స్ ప్రభుత్వానికి అప్పు ఇచ్చాయంటే ప్రభుత్వానికి ఎంత పతారా ఉండాలని నేను నిన్న కూడా చెప్పాను. అయితే ఆ తెచ్చిన అప్పులు ఏవైతే ఉన్నాయో, వాటికి కూడా వారు రెవెన్యూ స్ట్రీమ్స్ అడుగుతారు. ఒక కోటి ఇరవై ఐదు లక్షల ఎకరాల్లో పంటలు పండుతాయని నేను చెప్పాను, పండుతాయి. దాని వర్త్ ఎంత అవుతుందంటే, ఇవి నా లెక్కలు కావు అధ్యక్షా. విజ్ఞులు, ఎకానమిస్ట్‌లు చెబుతున్నారు. ఒక లక్షా ఇరవై ఐదు వేల కోట్ల రూపాయల వ్యవసాయ ఉత్పత్తులు ఈ రాష్ట్రంలో రాబోతున్నాయి. One lakh twenty five thousand crores worth పంటలు కూడా పండబోతున్నాయి. కొంతమంది ఎకానమిస్ట్‌లు ఉంటారు. మొన్న బడ్జెట్‌లో కూడా నేను చెప్పాను. ఫైనాన్స్ కమీషన్ ముందు కూడా నేను చాలా సీరియస్‌గా పాపులిస్ట్ స్కీమ్స్ మీద గట్టిగా వాదించాను. ఏది పాపులిస్ట్ స్కీమండీ? మహారాష్ట్ర వారు ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీం పెట్టినప్పుడు పాపులిస్ట్ స్కీం అని ఎకానమిస్ట్‌లు చెప్పారు. కానీ, ఈరోజు కేంద్ర ప్రభుత్వం వారే నరేగా అమలు చేస్తున్నారు. తమిళనాడు ప్రభుత్వం వారు అనేక స్కీంలు ప్రవేశపెట్టి పాపులిస్ట్ స్కీంలని చెప్పారు. కానీ ఇతరత్రా వాటిని అమలుచేస్తున్నారు.

అదే విధంగా మేము రైతుబంధు పథకం ప్రారంభించినప్పుడు కూడా, ఇది పాపులిస్ట్ స్కీం అని చెప్పారు. కానీ, కేంద్ర ప్రభుత్వమే కిసాన్ సమ్మాన్ అని పెట్టింది, అనేక రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్నాయి. So it is very difficult to define the word populist scheme. What is a populist scheme? What is wrong about the populist scheme? కాబట్టి, ప్రజలు వారి అవసరాలను బట్టి వారి డిమాండ్లను ప్రభుత్వాల ముందు పెడుతూ ఉంటారు. ఆ డిమాండ్‌లను అనుసరించి ప్రజల యొక్క aspirations meet కావడానికి ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకుంటాయి. సమయ, సందర్భాలను బట్టి ఆ నిర్ణయాలు ఉంటాయి. రెవెన్యూ స్ట్రీమ్ మీద మీరంత రంధిపడే అక్కరలేదు భట్టి విక్రమార్క గారు. మీరు తృప్తిగా ఉండవచ్చు. అంత చింతించవలసిన అవసరం లేదు. అప్పు తీసుకున్నప్పుడు అప్పుడు వారికి మనం చెప్పాలి. We can certainly say, రెవెన్యూ స్ట్రీమ్ కూడా ఉండే అవకాశం ఉంటుందని చెబుతాం. ఎంతవరకు ఉంటుందో, ఉంటుంది. ఎక్కడైతే రెవెన్యూ స్ట్రీమ్ లేదంటామో, ఒకరోజు చూసుకొని క్యాబినెట్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. Yes, we will pay this as a grant by the Government. There ends the matter. అదేదో బృహత్తరమైన తప్పైనట్లు, ఏదో అన్యాయం జరుగుతున్నట్లు, అంత కలవరపడాల్సిన అవసరం లేదు. With all consciousness only the Government is moving forward.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, సంతోషం సార్. అదేదో తప్పని నేను అనలేదు. నేను చెప్పేది ఏమంటే,

ప్రభుత్వం కార్పొరేషన్ పేరుమీద అప్పులు తీసుకున్నది. అవసరమైతే ప్రభుత్వం గ్రాంట్ ఇన్ ఎయిడ్‌గా ఇచ్చేస్తుంది అని వారిప్పుడు చెబుతున్నారు. అంటే, ప్రభుత్వమే కదా కట్టేది. అంతే కదా సార్, వారు చెప్పిన లెక్క ప్రకారం అవసరమనుకుంటే ప్రభుత్వం కట్టేస్తుందని చెబుతున్నారు. నాకున్న అనుమానం గానీ, మిగతావాళ్లకున్న అనుమానం ఏమిటంటే, ప్రభుత్వమే కట్టడానికి సిద్ధపడినప్పుడు కార్పొరేషన్ క్రియేట్ చేయడం ఎందుకు? ప్రభుత్వమే డైరెక్ట్‌గా లోన్ తీసుకొని వాటిని పూర్తి చేయవచ్చు కదా అనేది ఒక అనుమానం. దానికి కూడా వారు సమాధానం చెప్పేటప్పుడు చెప్పవచ్చు. అలాగే మిషన్ భగీరథ గురించి చెప్పారు. అట్లాగే, కాళేశ్వరం ఎత్తిపోతల పథకం గురించి, సీతారామ ఎత్తిపోతల పథకం గురించి కూడా అట్లాగే చెబుతారని నేను ఆశిస్తున్నాను. అట్లాగే ఈ డిపిఆర్‌లన్నింటిని కూడా అందరు సభ్యులకు ఇస్తామని చెప్పారు, దయచేసి వాటిని కూడా పంపించవలసిందిగా మీద్వారా వారిని కోరుతున్నాను.

వారు గౌరవ సీనియర్ సభ్యులు, **I know that he has a vast knowledge**. కానీ, సభ్యులుగా ఈ సభలో విషయాలను తెలుసుకోవడం, రాష్ట్రానికి తెలిసేటట్లు చెప్పడం మా బాధ్యత. ఒకవేళ మేము లేవనెత్తిన అంశాలు సరిగా లేకపోతే, వాటిని కరెక్ట్ చేసి ఇది కాదు, ఇదని ప్రభుత్వం చెప్పాలి. ప్రభుత్వం దగ్గర లెక్కలుంటాయి. రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థ మొత్తం సమాచారం వారికి అందిస్తుంటుంది. వారు ఇందాక మాట్లాడుతూ, అన్ని రాష్ట్రాల్లో అట్లాగే ఉంటుందని అన్నారు. నేను ఎందుకు ఆందోళన చెందుతున్నానంటే, కొత్తగా ఏర్పడిన రాష్ట్రం ఈ బడ్జెట్ రాబడి, వీటన్నింటిలో పెంచుకునేటప్పుడు, ఎస్టిమేషన్ వేసుకునేటప్పుడు చూసుకోవాలి. రాష్ట్రాల మొత్తం బడ్జెట్‌లలో ఎక్కువగా, 34శాతం నిధులు ఖర్చు కాకుండా మిగిలిపోయిన రాష్ట్రం దేశంలో మన రాష్ట్రమే.

ఈ సమాచారం అంతా ఈ బుక్ (బుక్ చూపిస్తూ)లో ఉంది. ఈ బుక్ కూడా కేంద్ర ప్రభుత్వం వారు విడుదల చేసినదే. ఈ బుక్‌లో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు వారు వేసుకున్న బడ్జెట్ ఎస్టిమేషన్స్‌లో నిధులు ఎంత కేటాయించుకొని, ఎన్ని నిధులు ఖర్చు పెట్టలేకపోయాయనేది ఉంది. అంటే అన్ని రాష్ట్రాలన్నీ కూడా వాటికి అంత రాబడి లేకున్నా కూడా ఎంత ఎక్కువ ఎక్స్‌పోజ్ చేస్తున్నారనే దానికి ఇదొక ఉదాహరణ. కావాలంటే, ఈ బుక్ కూడా మీద్వారా వారికి పంపిస్తాను. మొన్న వారు మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలకు సంబంధించి గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇస్తామని, గ్రామాల్లో రోడ్లన్ని అద్దాల్లా ఉండాలని అన్నారు. సంవత్సరానికి 8వేల కోట్ల చొప్పున, ఐదు సంవత్సరాలకి 40వేల కోట్ల రూపాయల రాబడి వస్తుందని చెప్పారు. వచ్చే ఆదాయంలో గ్రామపంచాయితీ లకు పంపిణీ చేసినట్లయితే, గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పిన లెక్కల ప్రకారం - **Mahatma Gandhi National Rural Employment Guarantee Scheme** క్రింద 4వేల కోట్ల రూపాయల వస్తాయని చెప్పారు. **Finance Commission** నుంచి కొన్ని నిధులు వస్తాయని, అట్లాగే పన్నుల ద్వారా ఈ రాష్ట్రానికి 700కోట్ల రూపాయలు వస్తాయని చెప్పారు. నాకు తెలిసి **Finance Commission** ద్వారా కొద్దిగా పెరిగిన నిధులు తప్ప, మిగతావన్నీ కూడా గతంలో ఉన్నవే. దీంట్లో అదనంగా కొత్తగా ఇప్పుడు వచ్చేవి ఏమి లేవు. మీరు చెప్పినవన్నీ గతంలో ఉన్నప్పుడు, గత ఐదు సంవత్సరాల్లో మీరు అధికారంలో ఉన్నప్పుడు గ్రామజ్యోతి, తదితర పథకాలు చెప్పి గ్రామాలకు నిధులెన్ని కేటాయించారో వారు చెప్పారు. ఐదు సంవత్సరాల్లో ఎప్పుడైనా ఫండ్స్ వచ్చాయా అండీ? ఏం రాలేదు కదా! చివరికి వారే చెబుతా ఉన్నారు. ఆ గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు ఆ విద్యుత్తు బిల్లులు కట్టడానికి ఫైనాన్స్ కమీషన్ ద్వారా వచ్చిన డబ్బులు కూడా వాళ్ళే బలవంతంగా సెక్రటరీతో సంతకాలు పెట్టి తీసుకున్నారని. రేపు ప్రొద్దున కూడా అదే పరిస్థితి ఎదురవుతుందేమో చూడాలని చెబుతున్నాను. ఈ ప్రభుత్వం నుండి సపరేట్‌గా గ్రామ పంచాయతీలకి అదనంగా నిధులేమైనా కేటాయించేందుకు ప్రభుత్వం ఏదైనా ఆలోచన చేస్తుందా అని మీద్వారా స్పష్టంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

1.00 మ. మన అవసరాలు తీర్చే ప్రభుత్వం రావాలని చెప్పారు. మీరు ఒప్పుకున్నారు. ఐదు సంవత్సరాలుగా అనేక రకాల ఇబ్బందులతో పాటు, ఆశించిన మేరకు రాబడి రాలేదని. రాబడి రావాలి, అక్కడ మన అవసరాలు తీర్చే ప్రభుత్వం వస్తే బాగుంటుంది.

శ్రీ కె. చంద్రశేఖర రావు:- అధ్యక్షా, నేను వారిని ఇంటరప్ట్ చేయాలని కాదు. రాబడి రాలేదని మీరు ఒప్పుకున్నారని అంటున్నారు. ఇప్పుడు నేను ఒప్పుకోవాలా

అధ్యక్షా? నేను ఒప్పుకోలేదు కదండీ? మేము అనని దానిని అన్నట్లు మీరు చెబుతాఉంటే వేంవము ప్రేక్షకుల్లాగా కూర్చుంటామా అండీ? It is going into the records. అలా తప్పులు మాట్లాడకూడదండీ భట్టి విక్రమార్కగారూ. మేము ఒప్పుకోలేదు. నా బడ్జెట్ స్పీచ్‌లో రాబడి రావలసిన దానికన్నా చాలా ఎక్కువగా వచ్చిందని చెప్పాను. ఎఫిషియంట్‌గా ఉన్నాం, అవినీతిని తగ్గించాం, చాలా మంచి చర్యలు తీసుకున్నాం కాబట్టి, రాబడి పెరిగిందని చెప్పాము. మేము చెప్పింది అట్లా ఉంటే, మేము పని చెయ్యలేదు, డబ్బులు రాలేదు అని మేము చెప్పామని, ఒప్పుకున్నామని మీరు చెబుతూ ఉంటే, మేము ప్రేక్షకపాత్ర వహిస్తామండీ ఇక్కడ? నాకు అర్థం కాదు. I am very sorry. ఎందుకు ప్రేక్షకపాత్ర వహిస్తామండీ? What you are telling is not correct. You have to correct yourself.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- సార్, ఇది ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రసంగ పుస్తకం. పేజి నెంబర్ 37 ఇందులో ఏం చెప్పారంటే- ప్రభుత్వం ఈ సారి ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ప్రత్యేక కారణాలు ఉన్నాయి. రాష్ట్ర ఏర్పాటు సమయంలో రాష్ట్రానికి రావలసిన నిధులు, రాబడిని పెంచడం, అవసరాలను తీర్చడం ఎలా అనే అంశాలపైన స్పష్టమైన అంచనాలు లేవు. రాష్ట్రానికి రాబడి పెంచడం ....

(అంతరాయం)

సార్, నేను ఇదేం తప్పు అనడం లేదు. ఈ పుస్తకంలో ఉన్నది మాట్లాడుతున్నాను. దాదాపు ఐదు సంవత్సరాలు, పదవీ కాలం పూర్తయ్యే సమయానికి రాష్ట్ర అవసరాలు, ప్రాధాన్యాలపై పూర్తి అవగాహన ఏర్పడింది. ఇది నేను చెబుతున్నది కాదు. మీరు చెప్పిందే నేను చెబుతూ, చాలా సందర్భాలలో ప్రధానమంత్రిగారికి, కేంద్రానికి అనేక పిటిషన్లు ఇచ్చామని చెప్పారు. వాళ్లు స్పందించలేదు. రాష్ట్రానికి రావలసిన నిధులు ఆశించినంతగా రావడం లేదు. ఇబ్బందిపడుతున్నాం. మన అవసరాలు తీర్చే ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నాం అన్నారు. దానిని నేను కూడా స్వాగతిస్తున్నానని అంటున్నాను. అంతేకాని నేను తప్పు ఉందని అనడం లేదు. నేను కూడా దాన్ని స్వాగతిస్తున్నానని చెబుతున్నాను. మన అవసరాలను గుర్తెరిగి, తీర్చే ప్రభుత్వం రావాలని మీరు అన్నారు. దానికి నేను కూడా స్వాగతిస్తున్నాను. నేను చెప్పేదానిని ముఖ్యమంత్రిగారు ప్రతిదీ నెగెటివ్‌గా తీసుకుంటున్నారు. ప్రతిపక్షంగా మేము constructiveగా సపోర్ట్ చేస్తున్నాము. అంతేగాని మీరు ఎందుకు నెగెటివ్‌గా తీసుకుంటున్నారో నాకు అర్థం కావడం లేదు.

మన అవసరాలు తీర్చే ప్రభుత్వం రావాలని మీరు కోరుతున్నారు. తప్పేం ఉందండీ? దానికి నేను ఏమంటున్నానంటే, ఈ రాష్ట్ర అవసరాలని, ఆకాంక్షలని గుర్తెరిగి వాటిని తీర్చే ప్రభుత్వం రావాలని నేను కూడా కోరుకుంటున్నాను. దశాబ్దాల కాలంగా తెలంగాణ ప్రజలు కోరుకున్న ప్రత్యేక తెలంగాణ వాంఛని తీర్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం, విభజన చట్టంలో పొందుపరచిన ఆ హక్కులన్నింటిని ఈ రాష్ట్రానికి ఇవ్వటానికి, అప్పుడు ప్రారంభించిన ప్రాజెక్టులన్నింటిని పూర్తిచేయడానికి, దీనిని అర్థం చేసుకున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మంచిదని, రాష్ట్రానికి మేలు జరుగుతుందని నేను కూడా కోరుకుంటున్నానని చెప్పడమే నా ఉద్దేశ్యం.

(అంతరాయం)

ఇందులో తప్పేం ఉంది? Why are they laughing? I don't understand why are they laughing?

అదే విధంగా 2018-19 బడ్జెట్‌లో రెవెన్యూ రికార్డ్స్ అప్‌డేషన్ గురించి చెప్పారు. రాష్ట్రం అంతా ఎదురుచూస్తున్నది. దీనిగురించి ముఖ్యమంత్రిగారు సమాధానం చెబితే రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుంది. ఆ బడ్జెట్ ప్రసంగంలో చెప్పింది ఏమిటంటే, భూ రికార్డులను సమగ్ర సర్వే చేయించడం కొరకు మా ప్రభుత్వం ఒక మహత్తర కార్యక్రమం చేపట్టింది. రాష్ట్రంలో 18,883 గ్రామాలకు సంబంధించిన భూ రికార్డులను సవరించడానికి 1.507 బృందాలు 72,13,111 ఖాతాలను పరిశీలించి, కావలసిన మార్పులు చేయడానికి అవసరమైన పనిని మా ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ విషయంలో ఇప్పటివరకు సర్వే ఏమన్నా చేపట్టారాండీ? పోనీ పార్ట్-బి లో ఉన్న నాలుగుశాతం లిటిగేషన్స్‌కి సంబంధించినవో, గట్టు పంచాయతీలో లేదా అసైన్డ్ ల్యాండ్స్ లేదా ఇతరత్రా ఇబ్బందులు ఉన్న మిగిలిన నాలుగు శాతానికి ఏమైనా చేసారా? ఇప్పటికి కూడా గ్రామాలలో ప్రజలు ఆ సమస్యల పరిష్కారానికి ఆఫీసుల

చుట్టూ తిరుగుతున్నారు. ఆల్‌రెడీ కరెక్టుగా ఉన్న 96శాతం కంటే కూడా, ఈ నాలుగు శాతం కొరకు సర్వే చేయాలి కదా? మీరు అలాంటిదేం చెయ్యలేదు. అది చెయ్యకపోవడం వలన ఈ రైతుబంధు పథకం ద్వారా లబ్ధిపొందిన అస్సైన్డ్ ల్యాండ్ ఓనర్స్‌గాని, మిగతావాళ్లుగాని, గట్టు పంచాయతీ ఉన్నవాళ్లుగాని నష్టపోతున్నారు. కాబట్టి ఆ నాలుగుశాతానికి సంబంధించిన సర్వే కూడా ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారు? దానిని ఎప్పుడు టేకప్ చేసి, ఎప్పుడు పూర్తి చేస్తారు? తమరి ద్వారా ఈ విషయాలను రాష్ట్ర ముఖ్యమంత్రిగారిని కోరుతూ, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌కి సంబంధించి, విద్యారంగం గురించి కూడా కొంచెం లోతుగా పరిశీలించి, ఎక్కువ కేటాయింపులు చేయాలని కోరుతూ, తమరి ద్వారా నేను లేవనెత్తిన అంశాలను ఈ సభ ద్వారా నివృత్తి చేస్తారని కోరుకుంటున్నాను. అదే విధంగా ఆర్మూర్ రైతులు ఎర్రజొన్నల పంట విషయంలో పెద్ద ఎత్తున ఆందోళన చెందుతున్నారు. దయచేసి ఈ అంశం పై వెంటనే స్పందించాలని కూడా కోరుకుంటున్నాను. పంటను ప్రభుత్వమే కొనడమా లేక కొనేటటువంటి సంస్థల ద్వారా కొనిపించడమా ఏదో ఒకటి చేసి, రైతులకు నష్టం లేకుండా చూడాలని కోరుతున్నాను.

చివరగా, ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క అవసరాలు తీర్చే ప్రభుత్వం కేంద్రంలో రావాలని, తద్వారా ఈ రాష్ట్రం బాగుపడాలని, పెద్ద ఎత్తున రాష్ట్రానికి నిధులు రావాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

1.10
ము.

جناب سید احمد پاشاہ قادری (JANAB SYED AHMED PASHA QUADRI): جناب اسپیکر صاحب! تلنگانہ مسودہ قانون تصرف، 2019 پر بات کرتے ہوئے میں آپ کے سامنے چند باتیں رکھنا چاہتا ہوں۔ 2014 کے عام انتخابات کے بعد ٹی آر ایس پارٹی نے جو انتخابی وعدے کئے تھے، ٹی آر ایس حکومت نے اقتدار کی باگ ڈور سنبھالنے کے بعد ان پانچ سالوں کے دوران بیشتر وعدوں کو پورا کیا۔ کئی فلاحی اسکیمات اور ترقیاتی پراجیکٹس شروع کئے گئے جن میں ڈبل بیڈروم مکانات، آسرا وظائف، رعیتو بندھو، کے سی آر کٹ جیسے فلاحی اسکیمات، مشن بھگیرتھا، مشن کاکتیہ، کالیشورم پراجیکٹ، یہ ترقیاتی کام انجام پائے۔ اقلیتوں کے لئے بھی اقامتی اسکولس کو قائم کیا، شادی مبارک اسکیم، بیرون ممالک میں تعلیم حاصل کرنے کے خواہشمند طلباء کے لئے اوورسیز اسکالرشپ جیسی فلاحی اسکیمات کا آغاز ہوا۔ بہت سارے مسائل کو حل ہوتا ہوا دیکھ کر عوام نے دوبارہ ٹی آر ایس پارٹی کو اقتدار سونپا۔ ابتدائی پانچ سال میں لوگوں میں قیاس آرائیاں ہورہی تھیں کہ یہ حکومت کیا کرسکتی ہے اور کیا نہیں کرسکتی، لیکن میں یہ بتانا چاہتا ہوں کہ جن مسائل کو حل کیا گیا ہے، وہ مسائل یقیناً دیرینہ مسائل تھے، اور ان مسائل کو حل کرنے کے لئے ٹی آر ایس حکومت نے موثر اقدامات کئے۔ اس نے ریاست تلنگانہ کی خوشحالی کے لئے، عوام کی ترقی کے لئے اور ترقیاتی پراجیکٹس کے لئے اپنی صلاحیتوں کو پیش کیا اور عوام کا اعتماد حاصل کیا۔ یقیناً 2014 میں جب ٹی آر ایس حکومت قائم ہوئی تو مسائل کا ایک انبار اور بہت بڑے چیلنجس کا سامنا تھا۔ ٹی آر ایس حکومت ان چیلنجس کا مقابلہ کرنے کے لئے کمربستہ تھی اور آہستہ آہستہ اس میں کامیابی حاصل کرتی گئی۔ ساٹھ سال کی ناانصافیوں کے بعد اس ریاست کو انصاف کا راستہ بتانے کے لئے موجودہ حکومت نے تمام طبقات کے مسائل کو حل کرکے دوبارہ اعتماد حاصل کرتے ہوئے اقتدار حاصل کیا۔ یقیناً پورے کے پورے مسائل چار، ساڑھے چار سال میں حل نہیں ہوسکتے۔ بہت سارے مسائل ابھی بھی باقی ہیں، لیکن جو کچھ بھی کیا گیا، وہ کم مدت میں بہت زیادہ کیا گیا۔ ہم کو توقع ہے کہ آئندہ بھی مسائل اسی طریقہ سے حل کئے جائیں گے۔

اسپیکر صاحب! بجٹ کی جانب توجہ مبذول کرواتے ہوئے میں بتانا چاہتا ہوں کہ گزشتہ سال کا ہمارا جو بجٹ تھا، ہمیشہ کی طرح اس کو صحیح اور مکمل طور پر خرچ نہیں کیا گیا۔ بہت ساری اسکیمات کے سلسلہ میں جی اوز جاری کئے گئے، لیکن اس کے باوجود بجٹ جاری نہیں ہوا۔ چودہ سو کروڑ روپے کے جی اوز جاری ہوئے، لیکن ان میں صرف آٹھ سو کروڑ روپے ہی جاری کئے گئے جبکہ چار سو چھپن کروڑ روپے ڈیش بورڈ میں رکے ہوئے ہیں۔ اگر کم از کم اس رقم کو مکمل طور پر جاری کردیا جائے تو بہت سارے مسائل حل ہوسکتے ہیں اور اس طرح سے اقلیتوں کا ایک بہت بڑا ہدف استعمال کے قابل ہوسکتا ہے۔

فلک نما اور چنچل گوڑہ جونیئر اور ڈگری کالجس کے افتتاح کرنے کا وعدہ کیا گیا تھا، وہ کام ابھی تک رکا ہوا ہے۔ چارمینار پیدل راہرو پراجیکٹ کا کام بہت سست چل رہا ہے۔ اس کو جلد مکمل کیا جانا چاہئے۔ عوام کو کافی مشکلات ہیں۔ سالار جنگ میوزیم کے پاس پلوں کی تعمیر کے لئے حکومت نے منظوری دی۔ اس کام کا آغاز جلد کرنا چاہئے۔ میں آپ کو یہ بھی بتانا چاہتا ہوں کہ پرانے شہر حیدرآباد میں سڑکوں کی توسیع کے مسائل کئی سالوں سے رکے ہوئے ہیں اور ان کو حل کرنے کے لئے حکومت کو چاہئے کہ وہ ان پر زیادہ توجہ دے کہ جن لوگوں کی جائیدادیں حاصل کی گئیں اور جن کو چیکس دئے گئے، آٹھ آٹھ، بارہ بارہ سال ہونے کے باوجود ان کی جائیدادوں کو منہدم نہیں کیا جارہا ہے۔ مسلسل توجہ دلانے کے باوجود پرانے شہر حیدرآباد میں سڑکوں کی توسیع آہستہ کی جاتی ہے اور کئی سالوں سے یہ کام زیر التواء ہیں۔ زیر زمین کیبلس ڈالنے کا وعدہ کیا گیا تھا، لیکن وہ کام بھی آج تک نہیں ہوا۔ اسی طرح چارمینار یونانی دواخانہ اس وقت زبوں حالی کا شکار ہے، نہ وہاں پر مناسب اسٹاف ہے، نہ کوئی علاج برابر ہوتا ہے اور نہ دوائیوں کی تیاری ہوتی ہے۔ حکومت کو اس جانب خاص توجہ دینے کی ضرورت ہے۔ اس عمارت کی تعمیر و ترمیم کی گئی، حکومت کی جانب سے ساڑھے چار کروڑ روپے منظور کئے گئے، لیکن ان کاموں کو مکمل نہیں کیا گیا۔ چارمینار یونانی دواخانہ ہندوستان کا وہ پہلا مرکزی دواخانہ ہے جو نظام سرکار نے نظامیہ طبی کالج یا نظامیہ شفاخانہ کے نام سے قائم کیا تھا۔ یہاں پر بہت سارے غیر اردو داں لوگوں کا تقرر کیا گیا جو نہ اردو پڑھ سکتے اور نہ سمجھ سکتے۔ سی ایم صاحب سے میری خصوصی درخواست ہے کہ وہ اس یونانی دواخانہ پر خصوصی توجہ دے۔ اسلامی ریسرچ سنٹر کے لئے زمین خریدنے کا اعلان کیا گیا تھا، لیکن اس کام کی بھی پیش رفت نہیں ہوئی۔ انیس الغرباء یتیم خانہ یتیموں کو فائدہ پہنچانے کے لئے حکومت کی جانب سے ایک بہت اچھا اقدام ہے۔ اس یتیم خانہ کی زمین سڑک کی توسیع میں چلی گئی تھی تو بازہ آر اینڈ بی کی زمین کو حاصل کرکے وہاں تعمیری کام کا آغاز کیا گیا۔ لیکن اس کی تعمیر کا کام بھی بہت سست رفتار چل رہا ہے، اس میں تیزی پیدا کرنے کی ضرورت ہے۔ اکبرالدین اویسی صاحب کا یہ ایک دیرینہ مطالبہ تھا جس کو حکومت نے منظور کیا۔

میں شامل ہو جائیں گے۔ میں توقع کروں گا کہ سی ایم صاحب نے جیسے ماضی میں اعلان کیا تھا، اب بھی اسی طریقہ سے اعلان کرکے غریب اور بے روزگار لوگوں کو راحت پہنچائیں گے۔ ٹاؤن پلاننگ کے عہدہ دار آتے ہیں اور فٹ پاتھ پر دوکان لگانے والوں سے پیسے وصول کرتے ہیں۔ پانچ، چھ سال کے بعد جب ان کا کاروبار مستحکم ہو جاتا ہے تو اس وقت آکر ان کو اپنے کاروبار سے بے دخل کر دیتے ہیں۔ آج فٹ پاتھ پر کاروبار کرنے والوں کو بے دخل کرنے کے لئے بلدیہ کی مہم چلائی جا رہی ہے۔ ہم فٹ پاتھوں پر ناجائز قبضوں کی تائید میں نہیں ہیں۔ ہم کہتے ہیں کہ آپ خود غریب کو وہاں پر بٹھاتے ہیں، پھر آکر وہاں توڑ پھوڑ کرکے اس کے کاروبار کو نقصان پہنچاتے ہیں اور اس کو بے روزگار کرتے ہیں۔ ہمارا مطالبہ ہے کہ غریب لوگوں کو بے روزگار نہ کیا جائے بلکہ ان کے لئے متبادل انتظام کرکے ان کے کاروبار کو جاری رکھا جائے۔ میری حکومت سے درخواست ہے کہ شہر کے ان تمام علاقوں میں جہاں غریب کاروبار کر رہے ہیں، ان کو وقتِ واحد میں بے روزگار نہ کیا جائے، بلکہ ان کے روزگار کا متبادل انتظام کرکے ان کو کسی دوسری جگہ کاروبار کرنے کا موقع فراہم کیا جائے۔ اس طرح سے اس غریب کا روزگار بھی باقی رہے گا اور وہ آپ کو دعائیں بھی دے گا۔ میں آپ سے یہ بھی کہنا چاہتا ہوں کہ تلنگانہ میں جس طریقہ سے ترقی کی گئی ہے، وہ ایک مثالی ترقی ہے۔ ہندوستان بھر میں لوگ اس ریاست کی مثال دیتے ہیں۔ ساڑھے چار سال میں ساٹھ سال کی ناانصافیوں کو دور کرتے ہوئے جو انصاف کیا گیا، خصوصاً اقلیتوں اور پسماندہ طبقات وغیرہ کے جو مسائل حکومت نے یکساں طور پر حل کرنے کی کوشش کی، یقیناً وہ حکومت کے لئے لائقِ ستائش ہے۔ تمام مذاہب کے تیوہاروں کے موقع پر امداد دیتے ہوئے خوشیاں فراہم کرنے والی یہ پہلی حکومت ہے۔ میں اس موقع پر یہی کہوں گا کہ ٹی آر ایس حکومت نے جہاں دوبارہ انتخابات جیت کر اقتدار حاصل کیا ہے وہیں میں اس سے امید کرتا ہوں کہ ہمارے جو مسائل رکے ہوئے ہیں، جیسے تعلیمی اداروں کے مسائل ہیں، انیس الغرباء اور اسلامی ریسرچ سنٹر وغیرہ کا مسئلہ ہے، ان تمام مسائل کو حل کرنے کی ضرورت ہے۔ اسی طرح مکہ مسجد کے کام جاری ہیں۔ تعمیر مکہ مسجد سے لے کر آج تک کسی حکومت نے اتنے بڑے پیمانہ پر اس کے کام نہیں کئے۔ ٹی آر ایس حکومت نے اس کی منظوری دیتے ہوئے کاموں کا آغاز کروایا۔ اٹھارہ مہینے کا اس کا کنٹراکٹ ہے۔ ایک سال ہونے کے باوجود اس کا کام آہستہ ہو رہا ہے۔ میں چاہتا ہوں کہ کام پختہ ہونا چاہئے۔ ماضی میں کسی حکومت نے بھی ان کاموں پر توجہ نہیں دی۔ آج موجودہ حکومت اس پر توجہ دیتے ہوئے پورے نقشے منگوا کر آثارِ قدیمہ کے اسٹاف سے کام کروا رہی ہے۔ اس کام میں تیزی پیدا کئے جانے کی ضرورت ہے۔ ایک رمضان تو گزر گیا، اور دوسرا رمضان بھی کام کے دوران ہی گزرے گا۔ کوئی پرواہ نہیں، لیکن کام میں عجلت کرکے اس کو مکمل کیا جانا چاہئے۔ یہ کام اس بات کا ثبوت ہے کہ ٹی آر ایس حکومت آثارِ قدیمہ کی عمارتوں کا تحفظ کرنا چاہتی ہے۔ یقیناً ہر اچھے کام میں ایم آئی ایم حکومت کے ساتھ ہے۔ جو حکومت سب کے ساتھ انصاف کرتی ہے، اس حکومت کے ساتھ سب کو تعاون کرنا چاہئے اور ہم یہ کرتے رہیں گے۔ بہت سارے مسائل جن کا میں نے ابھی ذکر کیا، وہ رکے ہوئے ہیں، ان کی جلد یکسوئی کے لئے حکومت توجہ دے اور ان کو حل کرتے ہوئے مزید اپنے اعتماد میں اضافہ کرے۔ شکریہ۔

اسپیکر صاحب! میں یہ بھی کہنا چاہتا ہوں کہ آج پرانے شہر حیدرآباد میں ہمارے بہت سارے بلدی مسائل رکے ہوئے ہیں۔ سب سے بڑا مسئلہ وہاں پر برقی کی سربراہی کا ہے۔ روزانہ وہاں پر برقی میں کٹوتی کی جاتی ہے اور برابر سربراہی نہیں کی جاتی۔ جب رمضان کا مہینہ آتا ہے تو اس میں برقی مسدودی کا کوئی وقت ہی مقرر نہیں ہوتا۔ یہ مسئلہ تقریباً بارہ سال سے جاری ہے۔ اسی طرح کچرے کی صفائی کا مسئلہ بھی ہے۔ جب سے گریٹر حیدرآباد بنا ہے، اس وقت سے صفائی کا مسئلہ ہمارے پاس ٹھپ ہو کر رہ گیا ہے۔ 2014 کے انتخابات کے بعد سی ایم صاحب نے شہر کے ایم ایل ایز کا ایک خصوصی اجلاس طلب کیا تھا اور معلوم کیا تھا کہ صفائی کے کام کو کس طریقہ سے انجام دیا جائے، لیکن وہ کام ابھی تک رکا ہوا ہے۔ پرانے شہر میں کچرے کی صفائی و نکاسی برابر نہیں ہوتی ہے۔ اس لئے نہیں ہوتی کہ صفائی کرنے والا عملہ موجود نہیں ہے۔ جب کسی ملازم یا عہدہ دار کا تبادلہ ہوتا ہے یا اس کے کام کی میعاد ختم ہو جاتی ہے یا وہ مر جاتا ہے تو اس کی خالی جگہ کو پُر نہیں کیا جا رہا ہے۔ یہ سنگین مسائل بنے ہوئے ہیں۔ میرا حکومت سے مطالبہ ہے کہ وہ ان مسائل کی فوری یکسوئی کرے اور ان کو حل کرے۔

جو طلباء اسکالرشپ کے لئے اپلائی کئے، ان کی اسکالرشپ جاری نہیں کی گئی اور اسکولوں و کالجوں میں ان کے اسناد روک دئے گئے ہیں کیونکہ اسکولوں و کالجوں والے مجبور ہیں۔ ان کے پاس اخراجات کے لئے پیسہ نہیں ہے۔ اسکالرشپ کی جتنی بھی درخواستیں رکی ہوئی ہیں، ہم ان اسکالرشپ کی رقومات کی اجرائی کی حکومت سے درخواست کرتے ہیں۔

تاریخی حیدرآباد میں حلقہ اسمبلی چارمینار میں صفائی اور سیوریج کے مسائل ہیں۔ ان پر بھی حکومت کو توجہ دینے کی ضرورت ہے۔ میں یہ بھی کہوں گا کہ آج حیدرآباد میں ٹرافک کا مسئلہ دن بہ دن سنگین صورت اختیار کرتا چلا جا رہا ہے۔ آج چارمینار کو دیکھنے کے لئے روزانہ ہزاروں سیاح آتے ہیں، لیکن وہاں پر دن کے اوقات میں کوئی ٹرافک کانسٹبل نظر نہیں آتا۔ صبح میں دو گھنٹے اور شام میں دو گھنٹے ڈیوٹی کرتے، ٹھیلہ بنڈی اور فٹ پاتھ والوں کو چالان کرتے اور چلے جاتے۔ چارمینار کے اطراف پتھر گٹی، گلزار حوض اور مدینہ بلڈنگ کے پاس مین روڈ پر کوئی کانسٹبل کام نہیں کرتا۔ ایک سال پہلے اسی ہاؤز میں میں نے سی ایم صاحب کو بتایا تھا کہ فٹ پاتھ پر کاروبار کرنے والوں کو دو دن کے لئے جیلوں میں ڈالا جا رہا ہے۔ غریب مجبور ہو کر فٹ پاتھ پر روزگار اختیار کر رہا ہے اور حلال کما رہا ہے تو اس کو چالان کرنے کے بجائے جیلوں میں ڈالا جا رہا ہے۔ آج لوگوں کو جیل بھیجنا آسان بنا دیا گیا جس کی وجہ سے ایک بچہ، اس کے والد اور دادا بدنام ہو جاتے ہیں، جبکہ اس شخص نے نہ چوری کی اور نہ ڈاکہ ڈالا۔ غربت نے اس کو فٹ پاتھ پر کاروبار کرنے کے لئے مجبور کیا۔ جرم چھوٹا ہے، سزا بہت بڑی ہے، کیا یہ صحیح ہے؟ سی ایم صاحب نے ہاؤز میں اعلان کیا تھا کہ آئندہ ایسا نہیں ہوگا اور وزیر داخلہ کو پابند کیا تھا، لیکن اب بھی وہ سلسلہ جاری ہے۔ بے شمار لوگوں کو جیلوں کو بھیجا جا رہا ہے۔ اب تو حد یہ ہوگئی کہ کار چلاتے ہوئے ایک شخص موبائل پر بات کر رہا تھا تو اس کو بھی جیل بھیج دیا گیا۔ ہائی کورٹ نے اس اقدام کو مسترد کرتے ہوئے پانچ ہزار روپے جرمانہ عائد کیا اور اس کی جیل کی سزا کو منسوخ کر دیا۔ میری سی ایم صاحب سے درخواست ہے کہ آپ ان پر جرمانے کیجئے لیکن ان کو جیل کی سزا مت دیجئے ورنہ وہ وہاں جا کر جرائم پیشہ لوگوں

1.20 మ. **MR. SPEAKER:-** Discussion is over. Now, I request the Hon'ble Chief Minister to give reply.

శ్రీ కె. చంద్రశేఖర రావు:- అధ్యక్షా, గౌరవనీయులైన...

శ్రీ ఆర్. కాంతారావు (పినపాక):- అధ్యక్షా, మొట్ట మొదటిసారిగా శాసనసభలో మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియ జేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- గౌరవ శాసనసభ్యులు క్లారిఫికేషన్ల సమయంలో అడగండి.

శ్రీ ఆర్. కాంతారావు:- సార్, చిన్న విషయం చెప్పదలచుకున్నాను. తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాల కోసం సుదీర్ఘ కాలం పాటు పోరాటం జరిగిన తర్వాత సోనియాగాంధీ గారి ఆశీస్సులతో ఏర్పడిన ఈ ప్రభుత్వంలో అనేక వర్గాలకు కులాల వారీగా అనేక కేటాయింపులు జరిగిన తర్వాత ప్రత్యేకంగా ఏజెన్సీ ప్రాంతాల్లో వెనుకబడిన ఆదివాసులకు మాత్రం నిరాశే మిగిలింది. రెండవసారి ఏర్పడిన ఈ ప్రభుత్వంలో ప్రత్యేకంగా ఆదివాసుల కోసం విద్యా, వైద్యం, సాగునీరు కోసం ప్రత్యేక కేటాయింపులు కేటాయించాలని కోరుకుంటున్నాను. ఏజెన్సీ ప్రాంతంలో బఫర్ జోన్లుగా, వన్యప్రాణ సంరక్షణ కేంద్రాలుగా, ఎలిఫెంట్ జోన్లుగా, టైగర్ జోన్లుగా ఏర్పాటు చేసిన పరిస్థితుల్లో అడవులను నమ్ముకొని జీవించిన ఆదివాసులపైన సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు హిరోషిమా, నాగసాకి పైన అణుబాంబు పడ్డ విధంగా, ఆదివాసుల బ్రతుకుల మీద, ఆదివాసుల సంస్కృతి, సాంప్రదాయాలను పరిగణనలోకి తీసుకోకుండా అటువంటి నిర్ణయాన్ని తీసుకుని ఆదివాసులను అడవుల నుంచి ఖాళీ చేయమని చెప్పడం సరైన నిర్ణయం కాదు. అందుకు వారి సంరక్షణ కోసం ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా నిధులను కేటాయించాలని కోరుకుంటున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర రావు:- అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లుపై ప్రతిపక్షనాయకులు స్వయంగా మాట్లాడుతున్నారంటే, కొంత నాణ్యమైన సలహాలు వస్తాయని చాలా ఆశపడ్డాను. అదే అయిదు సంవత్సరాల పాత దందా తప్ప ఏమీ లేదు. కనీసం, ఒకటుంటే, ఒకటి కూడా నిర్మాణాత్మకమైన సూచన గానీ, సలహా గానీ ఏ యొక్క ఫ్రంట్‌లో లేదు. సభను తప్పుదోవను పట్టించి, సత్యదూరమైన విషయాలను మాత్రం చాలా చెప్పే ప్రయత్నం చేశారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ఆరు నెలలు ఎందుకు అని అన్నారు. ఇది పూర్తి అసంబద్ధమైన, హేతురహితమైన వాదన. ఒక వైపు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులైన రాహుల్‌గాంధీ గారే బాహాటంగా బయట ప్రతిరోజు ప్రకటన చేస్తున్నారు. మొత్తం జిఎస్‌టి స్వరూప స్వభావాన్నే సమూలంగా మార్చి వేస్తాము, ఇప్పుడున్న జిఎస్‌టిని తీసివేస్తామని ప్రతిరోజు స్టేట్‌మెంట్ వస్తుంది. ఇంకా వారు చాలా విషయాలు చెప్పారు. ఒక్క జిఎస్‌టి విషయంలో కాక, కేంద్రం అవలంభించే విధానాలు అనేకమైన విషయాలు మారుస్తామని రోజూ బహిరంగ ప్రకటనలు చేస్తున్నారు. అటువంటి సందర్భం వచ్చిందని నిన్నకాక మొన్న కూడా చెప్పాను. యుపిఏ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన మోడల్ స్కూళ్లను నిర్దాక్షిణ్యంగా తీసివేశారు. ఏం చేస్తాము. కేంద్రంమే అల్టిమేట్ గవర్నమెంట్. It is our policy అని చెప్పిన తర్వాత, అది రాంగ్ పాలసీనా, కరెక్ట్ పాలసీనా అని రేపు ఎన్నికలు వస్తే ప్రజలు తీర్పు చెప్పాలి. మౌనంగా భరించడం తప్ప, మనం కూడా చేయగల్గిందేమీ లేదు. అది దేశంలోని అన్ని రాష్ట్రాల పరిస్థితి. కేంద్రంలో ఏ ప్రభుత్వం వస్తుందో ఎవరికి తెలిసే పరిస్థితి లేదు. ఎవరి గవర్నమెంట్ వస్తుందో, ఏ పాలసీ ఉంటుందో, ఏమి ఉంచుతారో, ఏమి తేలుస్తారో ఎవరికి తెలియదు.

రెండవది విక్రమార్కగారు దీన్ని ఏదో పెద్దవిషయం అని అనుకున్నారు. పేజి నెం 37 కేసీఆర్ గారు ఏదో చెప్పారు అని అన్నారు. ఏముందీ, ఏమీ లేదు. ఉన్నది ఉన్నట్లే చెప్పాము. రాష్ట్రం ప్రారంభమైన కొత్తలో 5 సంవత్సరాలు కన్‌ఫ్యూజన్ ఉండేది. ఇప్పుడు కన్‌ఫ్యూజన్ లేదు. కంప్లీట్ అవగాహన, పట్టు వచ్చింది. కేంద్ర ప్రాధాన్యతలు చూసి మనం బడ్జెట్ పెట్టుకుంటామని చెప్పాము. ఇంకొకటి ఏమైందంటే, మూడు, నాలుగు నెలలకు బడ్జెట్ తీసుకుంటే సరిపోతుంది కదా అని డిస్కషన్స్‌లో మేము కూడా అనుకున్నాము. ఓట్ ఆన్ అకౌంట్ అంటే సింపుల్ ఇందులో ఏమి లేదు. మన దేశంలో చట్టాల కంటే కన్వెన్షియల్ మెథడ్స్ ఎక్కువగా ఉన్నాయి. ఓట్ ఆన్ అకౌంట్ అంటే దానికి అసలు డెఫినేషనే లేదు. It is nothing

but budget. పరిమిత సమయానికి ఎక్స్‌పెండీచర్ కోసం సభ ఆమోదం తీసుకోవడమే ఓట్ ఆన్ అకౌంట్. అంతకు మించి అందులో ఇంకేమి లేదు. బడ్జెట్ అంటే కచ్చితంగా యాన్యువల్ ప్రొజెక్షన్స్ చూపెట్టాల్సిందే. వంద శాతం తప్పదు, కేంద్రప్రభుత్వం కూడా అదే చేసింది, ఎవరైన ఆ పద్ధతినే అవలంభిస్తారు. ఎక్స్‌పెండీచర్ మాత్రం లిమిటెడ్ పీరియడ్ కోసం తీసుకొని ప్రాధాన్యతల క్రమం మారినట్లయితే మళ్లీ అప్పుడు ఫుల్ బడ్జెట్ రూపంలో హౌస్ ముందుకు వస్తారు. రెండు కారణాల వల్ల మేము ఆరు నెలలకు బడ్జెట్ తీసుకున్నాము. మొదటిది కేంద్రంలో ఏర్పడబోయే ప్రభుత్వం వారి ప్రాధాన్యతలు, వారి ఆలోచనా సరళిని గురించి ఆలోచించాల్సి ఉంటుంది. రెండవది మన రాష్ట్రంలో కూడా కొనసాగుతున్న అనేక అరాచకాలు, దుర్మార్గాలు , అక్కడక్కడ ఉండే కొన్ని లికేజీలు చాలా కఠినంగా అరికట్టాలని అనుకున్నాము.

1.30 మ. పరిపాలనా విషయంలో చాలా పెనుమార్పులు చూడబోతారు. చాలా కఠినమైన పద్ధతిలో వ్యవహారం చేస్తాం. అందులో ఎవరికి ఎటువంటి అనుమానం అవసరం లేదు. అధ్యక్షా, మొన్ననే నా పుట్టిన రోజు జరిగింది. 65 సంవత్సరం నుండి 66 సంవత్సరంలోకి అడుగుపెట్టాను. పూర్తికాలం పని చేస్తే 71 సంవత్సరాలకు నా వయసు పోతుంది. ఇటువంటి పీరియడ్‌లో నేను ఎవరికి భయపడాలి, ఎందుకు భయపడాలి. నూటికి నూరు శాతం, ఆరు నూరైనా సరే, రాష్ట్రప్రజల యొక్కమంచి కాంక్షించి వంద శాతం ప్రజలకు మేలు జరిగేటటువంటి పనులు un-compromisedగా, ఎవరు ఏమైనా అనుకొనీ, అవి చేస్తాం. తాత్కాలికంగా ఇప్పటివరకు జరుగుతూ వచ్చింది కానీ, ఖచ్చితంగా చాలా నిర్మాణాత్మకంగా ముందుకు పోతాము.

అధ్యక్షా, సభ్యుల అవగాహన కోసం నేను ఒక మాట చెబుతాను. మొన్న చీఫ్ సెక్రటరీ గారు, మేమందరం కూర్చొని ఉన్నాం. కాంగ్రెస్ నాయకులు ఆయన పేరు ఏదో ఉన్నది. ఆయన ఓటర్ లిస్ట్ అంతా గల్లంతైపోయిందని, గందరగోళం అయిపోయిందని కంప్లైంట్ ఇచ్చారు. ప్రతి ఎన్నికల సందర్భంలో, ప్రతి ఊర్లో ఇది ఎప్పుడూ ఉండే పంచాయితీ. నా పేరు ఎలా తీసేశారు, నేనేమైనా చనిపోయారనుకున్నారా, ఊర్లో లేననుకున్నారా, అని పోలింగ్ రోజు వచ్చి మా అందరిని గడబిడ చేస్తూ ఉంటారు. సర్పంచ్ ఎలక్షన్స్ గాని, ఎంఎల్ఏ ఎలక్షన్స్ గాని, దీనికి ఎవరు బాధ్యులు? నేను అడిగాను, అయ్యా! కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు ఐఏఎస్ అధికారులే, రాష్ట్ర ఎలక్షన్స్ చీఫ్‌గా ఉండేది ఐఏఎస్ అధికారే, జిల్లా ఎన్నికల అధికారి ఐఏఎస్ అధికారే, అక్కడి నుండి ఇక్కడి దాకా మీరే ఉన్నారు, ఈ తప్పెందుకు జరుగుతుంది, అసలు మా ఇంటర్‌ఫియరెన్సే లేదు. Why things are going wrong? You are the Chief Election Commissioner, you are the Chief Electoral Officer and you are the District Election Officer then why these things are happening? జవాబు లేదు అధ్యక్షా. అక్కడ చాలా ఉన్నాయి.

మొత్తం భూ రికార్డులు మీరే చేస్తున్నట్లు కాదు, మేము కూడా చాలా చేసినాం అని బట్టి విక్రమార్క గారు అన్నారు. చేశారు ఏం లాభం. లెక్క లేదు, పత్రం లేదు. అంతా జరుగుతున్నట్లే ఉంటుంది. కాని ఎక్కడ ఏమి లేదు. ఇవి ఒక ఆనవాయితీగా జరుగుతూ పోతూ ఉన్నాయి. వందశాతం వాటన్నింటిని అరికట్టాలని నిజాయితీగా ప్రజలకు రిలీఫ్ వచ్చే కథ చేయాలనే దృఢమైన సంకల్పంతో ఉన్నాం. ఆ విషయంలో ఎవరు ఏమనుకున్నా మేము లెక్కపెట్టదలచుకోలేదు. అంతిమ లక్ష్యం ప్రజలకు మేలు జరిగే విధంగా, పూర్తి పారదర్శకంగా ప్రజలకు చెబుతూ, చేస్తూ పోవాలని అనుకున్నాం.

అధ్యక్షా, కొన్ని విషయాలలో కఠినంగా ఉంటాం. కొంతమంది రాజకీయాలకు వాడుకునే ప్రయత్నం చేయవచ్చు. అది వాళ్ల ఛాయిస్, వాళ్ల విజ్ఞత. నేను వద్దని కూడా అనను. చిన్న చిన్న విషయాలను కూడా వాడుకునే ప్రయత్నం చేయవచ్చు. కానీ ప్రజలు చాలా నిశితంగా గమనిస్తూ ఉంటారు. పోయిన ఐదు సంవత్సరాలలో ఇదే పార్టీ వారు మా మీద నిందలు వేశారు. చాలా యాత్రలు చేశారు. మేము ఖమ్మంలో రైతులకు బేడీలు వేయించామని చెప్పారు. చాలా విషయాలు ప్రచారం చేశారు. మాకంటే ఒకడుగు ముందుకు వేసి రూ.2.00 లక్షల రుణమాఫీ ఇస్తామన్నారు. ఇంకేదేదో చెప్పారు. మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టులను విమర్శించారు. ఇప్పుడు కూడా బట్టి విక్రమార్క గారు విమర్శించారు. వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను. వారికే అధిక విజ్ఞానం ఉందనుకుంటే ప్రజలే నిర్ణయిస్తారు. మాకు తక్కువ విజ్ఞానం ఉంటే మమ్మల్ని శిక్షిస్తారు. కానీ మొన్న ఎన్నికలలో తేలింది ఏమిటంటే అధ్యక్షా, వారు

చెప్పింది తప్పని, మేము చెప్పింది ప్రజలు ఒప్పుకున్నట్లుగా తేలింది.

(అధికార పార్టీ సభ్యుల హర్షధ్వానాలు)

ప్రజా కోర్టును మించిన కోర్టు ఇంకేది ఉండదండి. అన్నింటిని మించిన కోర్టు the largest, biggest and highest Court is people's Court. ప్రజాస్వామ్యం కాబట్టి మన అత్యున్నత న్యాయస్థానం మొన్న తీర్పు ఇచ్చింది. వారు చేసిన వాదనంతా తప్పని, పసలేనిదని తీర్పు ఇచ్చింది. అయినప్పటికీవారు అదేవాదన పట్టుకొని ఊగులాడుతున్నారు. ఎంత చెప్పినా కూడా వారు అర్థం చేసుకునే పరిస్థితుల్లో లేరు. ప్రభుత్వం కూర్చుకున్న నిధులను వారు అప్పులు అంటున్నారు, మేము leveraging the economy అంటున్నాము. మేము చేయగలిగింది ఏమీ లేదు. దానికి మేము నిస్సహాయులం. అంటే మా కథ గింతే అని నేను చెబుతున్నాను.

It is leveraging of the economy. If you are not able to understand, I cannot help it. వారు అన్ని లెక్కలు తీసుకోనట్లు ఉన్నారు. వారు విద్య కోసం ఖర్చు 6 శాతమే అన్నారు. అది కరెక్ట్ కాదు. He has to correct himself. బడ్జెట్‌లో దాదాపు రూ.19,482 కోట్లు కేటాయించడం జరిగింది. నేను ఆ విషయంలో వారిని తప్పు పట్టడం లేదు. వివిధ పద్దుల క్రింద మేము చూపించాం. రెసిడెన్షియల్ స్కూల్స్, స్కాలర్‌షిప్స్, విద్యానిధి డబ్బులు ఉన్నాయి, స్టడీ సర్కిల్స్ ఉన్నాయి. అట్లా రకరకాల వర్గాల క్రింద చేసినవి పద్దుల క్రింద వస్తాయి. విద్య మీద దాదాపు 11.2 శాతం నియోజకవర్గాలకు మేము కేటాయించాం. అది వారు సరిచేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అలాగే ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు డైవర్ట్ అయినాయని వారు చెప్పారు. వారి పీరియడ్‌లోనే డైవర్ట్ అయినాయి. అందులో ఏమి అనుమానం లేదు. వారి పీరియడ్‌లోనే ఎస్సీ సబ్‌ప్లాన్, ఎస్టీ సబ్‌ప్లాన్ ఫండ్స్ డైవర్ట్ అయినాయి. 2004 నుండి 2014 వరకు మొత్తం 10.99 శాతమే వారు ఖర్చు చేశారు. తమరు అప్పుడు వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్నప్పుడు మేము లెక్కలు కూడా ఇచ్చాం. అప్పుడు అందరూ ఉన్నారు. ఒకరిద్దరు కొత్త వాళ్లు గాని, చాలా మంది పాత వారే ఉన్నారు. 1,46,000 పనులకు సంబంధించింది పెన్‌డ్రైవ్‌తో సహా అందరి సభ్యులకు సభలో నేనే స్వయంగా ఇచ్చాను. ఎక్కడా ఏ జిల్లాలో, ఏ మండలంలో, ఏ గ్రామంలో, ఏ గల్లీలో, ఏ పంచాయతీ పెట్టినం, దానికి జరుగుతున్న ఖర్చు ఏమిటనేది లెక్కతో సహా పెన్‌డ్రైవ్ ఇచ్చాం. చరిత్రలో ఏ ప్రభుత్వం ఇవ్వలేదు. We have submitted it to the House. We have submitted it for the knowledge of the Hon'ble Members.

2017-18లో 16.34 శాతం ఖర్చు పెట్టడం జరిగింది. ఇవన్నీ మేము చెప్పే లెక్కలు కాదు కాగ్ ఫైనల్ చేసిన అకౌంట్స్ ఇవి. 2018-19లో 15.7 శాతం ఖర్చు పెట్టడం జరిగింది. ట్రైబల్ సబ్‌ప్లాన్, ఎస్సీ సబ్‌ప్లాన్‌లో ప్రతిపాదించిన దానికంటే ఎక్కువగా ఖర్చు చేస్తున్నాం. వీటన్నింటికి ఆధారాలు ఉన్నాయి. కావాలంటే వారికి మరొకసారి పెన్‌డ్రైవ్ కూడా ఇస్తాం. మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. ఇప్పుడు 2019-20లో 15.71 శాతంగా ఖర్చును ప్రతిపాదించాం. ఆ ఫిగర్ కూడా వారు కరెక్ట్ చేసుకోవాలి. ఎస్సీ, ఎస్టీల ఫండ్స్ డైవర్షన్ అయి వేరే దిక్కుకు పోయిన మాట వాస్తవమే. అది వాళ్ల ప్రభుత్వాల హయాంలోనే జరిగింది, మా ప్రభుత్వంలో కాదు. మేము చట్టాన్ని చాలా పకడ్బందీగా అమలు చేస్తున్నాము.

భూ రికార్డుల విషయంలో మొత్తం చేశామని చెప్పడం లేదు. ఇప్పుడు చెబితే విమర్శించానని అనుకుంటారు. కానీ చరిత్ర, వాస్తవం. తమరు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు నిజామాబాద్ జిల్లాలో చెప్పారు. వారి ప్రభుత్వ హయాంలోనే అటవీ భూములకు పట్టాలు ఇచ్చారు. ఎన్నికల ముందు అటవీ భూమి అని తెలిసి కూడా ఇవ్వడం, ఇప్పుడు మాకు హక్కు ఉందని వారు అనుకోవడం. లాభాలు రాకపోవడం. ఇవన్నీ జరుగుతూ ఉన్నాయి. అధ్యక్షా, అసలు జరిగిన చరిత్ర ఏమిటంటే, సభ్యుల యొక్క అవగాహన కోసం చెబుతున్నాను. చాలా మంది యువ శాసన సభ్యులు కూడా ఉన్నారు. అసలు ఎందుకు ఈ వాదన ఇంత కఠినంగా ఉంది, ఈ అడవుల చట్టం ఏంది, ఈ కథేంది, ఎందుకు ఈ సమస్య ఉన్నది?

1960లో జవహర్‌లాల్ నెహ్రూగారు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో దేశ వ్యాప్తంగా మొత్తం కాంగ్రెస్ ముఖ్యమంత్రులే ఉండేవారు. ఇక ఢిల్లీలో తుమ్మితే ఈడ తుమ్మాలి, ఢిల్లీలో దగ్గితే, ఈడ దగ్గాలి. ఇదీ జరిగిన చరిత్ర. ఆ ప్రభుత్వం కాబట్టి తప్పదు. ట్రైబల్ శాసనసభ్యులు వస్తే వాళ్ల ముందు అదే చెప్పినా, అసలు

చరిత్ర ఇది అని. ఏమి చేశారంటే అధ్యక్షా, అప్పుడు ఒక కమిటీ స్టడీ చేసి నెహ్రూ గారికి రిపోర్టు ఇస్తే, వారు అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు ఇచ్చారు, అటవీ భూములు నోటిఫై చేయండని, అప్పుడు భూముల మీద ఇంత చర్చ లేదు, పట్టింపు లేదు, ఇంత వ్యవహారం లేదు. అప్పటికి ఇంకా ఫీలింగ్స్ రాలేదు. అప్పుడు జాగీర్దారి మరియు జమీందారి వ్యవస్థ ఎక్కువగా ఉన్న దేశమిది.

ఆరోజు రాష్ట్ర ప్రభుత్వాలు పోటీలు పడి, ప్రభుత్వ అవసరాలేంది, ప్రజా అవసరాలేంది, భవిష్యత్తు అవసరాలేందని పరిగణనలోకి తీసుకోకుండా అప్పుడు కంబైండ్ ఆంధ్రప్రదేశ్‌లో అరువులు పెట్టి, పోటీలు పడి ఇష్టమొచ్చిన భూములన్ని రాసి ఇచ్చేశారు. నోటిఫై చేశాం. కొన్ని సెమీ నోటిఫై అయినవి, కొన్ని ఫైనల్ నోటిఫై అయినవి, కొన్ని ప్రాథమిక దశలో ఉన్నాయి. అసంబద్ధంగా, అసమగ్రంగా ఆ రికార్డులు ఉన్నాయి. పంచాయతీ ఏంది అధ్యక్షా, మనం ఇలా పోగానే లేదు, లేదు ఇది ఫారెస్ట్ భూమి, నోటిఫై అయిందని ఫారెస్ట్ అధికారి ఒక రికార్డు పట్టుకొని వస్తాడు. అసలు మేము ఇవ్వలేదని రెవెన్యూ అధికారి అంటాడు. వీళ్లు గవర్నమెంటే, వాళ్లు గవర్నమెంటే. దాంట్లో తగాద చాలా పెద్దగా ఉంది. పోడు భూములని గిరిజన మిత్రులు, ఎమ్మెల్యేలు చెప్పిన మాట వాస్తవం. మంచో, చెడ్డనో పాపం 15, 20 ఏళ్ల నుండి వాళ్లు అక్కడ బ్రతుకున్నారు.

1.40 మ. అటవీ ఉత్పత్తులైన పండ్ల తోటలు పెట్టుకోవచ్చని అటవీ చట్టంలో ఉంటుంది. వారు అక్కడ ఎకరం, అరఎకరం వరి, మొక్కజొన్న, పచ్చజొన్న మొదలైనవి వేసుకొని జీవనం సాగిస్తున్నారు. వారిని కాపాడే బాధ్యత మన మీద ఉంది. మిత్రులు కాంతారావుగారు అదేవిషయాన్ని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పుకు మనం భయపడాల్సిన అవసరం ఏమి లేదు. సుప్రీంకోర్టు తీర్పులో ఏముందంటే రాష్ట్ర ప్రభుత్వాలు RoFR క్రింద గానీ, పోడు భూముల కోసం గానీ, గిరిజన బిడ్డలు ధరఖాస్తు చేసుకుంటే వాటిని రాష్ట్ర ప్రభుత్వాలు తిరస్కరించినటువంటి ధరఖాస్తుదార్లు అన్యాక్రాంతంగా ఉన్నట్లుగా లెక్క, వారిని ఖాళీ చేయించమని ఆదేశాలిచ్చింది. మన దగ్గర గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడే కొన్ని RoFR పట్టాలిచ్చారు. అంతకు ముందు ప్రభుత్వాలు వన సంరక్షణ సమితి అని కొన్ని రకాల పేరిట వారు కొన్ని పట్టాలిచ్చారు. మా ప్రభుత్వం హయాంలో కొద్దిమేరకే పట్టాలిచ్చాం. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన బిడ్డలకు తమరి ద్వారా నేను హామి ఇస్తున్నాను. ఏక్కడనో దీనికి ఒక ముగింపు రావాలి, అటవీ అధికారులు వారిని కొట్టడం, పోలీసు వారు అధికారులకు సహాయం చేయడం. అధికారుల అదేశాల మేరకు వారికి సహాయం చేయక తప్పదు. అడవి నరకవద్దు స్మగ్లర్లను అరికట్టాలని ప్రభుత్వం అర్డర్ ఇవ్వగానే అధికారులంతా ఒక్కటై అలా చేస్తారు. అధికారులని కూడా మనం తప్పుపట్టలేము. కొంత అక్కడక్కడ విచక్షణా రహితంగా కూడా జరుగుతోంది. ఇదంతా పోయి గిరిజన బిడ్డలకు ఆ బాధ పోవాలంటే రెండు విషయాలు స్పష్టంగా జరగాలి. ఫలానా వారు ఫలానా నెంబరు సర్వేలో వాస్తవంగా ఉన్నారని చెప్పి, ఒక కటాఫ్ తేది పెట్టి ముగిస్తే మున్ముందు అటవీ భూములు అన్యాక్రాంతం కాకుండా ఉంటాయి. గ్రీన్ కవర్ కూడా బాగుంటుంది. MLC ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. మార్చి నెల నుంచి పార్లమెంట్ ఎన్నికల కోడ్ కూడా అమల్లోకి వస్తోంది. దేశం మొత్తం ఎన్నికలు పూర్తి అయ్యేవరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉండే అస్కారం ఉంది. ఆ సమయంలో CEC పర్మిషన్ తీసుకొని పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు పూర్తి చేసుకుంటే మిగిలిన నాలుగున్నర సంవత్సరాలైనా పనులు చేసుకోవచ్చని చెప్పినాము. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నంతవరకు ఏ పని చేయడానికి వీల్లేదు. గిరిజన శాసన సభ్యులు మరియు గిరిజనేతర శాసన సభ్యులకు చెప్పేదేమంటే మీ మీ ప్రాంతాలలో ఉన్న అడవి బిడ్డలకు సంబంధించిన పోడు భూముల సమస్యను పరిష్కరించడానికి 10,15 రోజుల తర్వాత నేనే స్వయంగా పోతాను.

(ట్రెజరీ బెంచీల నుంచి హర్షాధ్వానాలు)

ముఖ్యమైన శాఖలన్ని ముఖ్యమంత్రి దగ్గరే ఉన్నాయని ఒక పత్రికలో ప్రచురితమైనది. భూ రికార్డుల ప్రక్షాళన, పోడు భూముల సమస్య పరిష్కారం చేయడం కోసం రెవెన్యూ శాఖను నా దగ్గర పెట్టుకున్నాను. రెవెన్యూ శాఖ నా దగ్గర ఉంటే పకడ్బందిగా పనులు చేయవచ్చనే ఉద్దేశ్యంతో దగ్గర పెట్టుకున్నా, చేసి చూపిస్తా ఎంత పకడ్బందిగా చేస్తాననేది. పట్టాదారు పాసు పుస్తకాల గురించి కూడా సభ్యులు భట్టి విక్రమార్క గారు చెప్పినారు. దానిని వందకు వంద శాతం యావత్ భారతదేశం మన దగ్గర నుంచి నేర్చుకునే విధంగా, ఇప్పటికే చాలా విషయాలు

మన దగ్గర నుంచి నేర్చుకుంటున్నాయి. ఇవన్నీ స్థానిక కాంగ్రెస్ నాయకులకు కన్పించడం లేదు దానిని మనం ఏమి చేయలేము. వారు చూసి కూడా ఒప్పుకోమంటే మనం చేయగల్గింది ఏమి లేదు.

తెలంగాణ మోడల్ అని జాతీయ పత్రికల్లో ప్రచురితమవుతున్నాయి. డిబేట్స్ కూడా జరుగుతున్నాయి. భూ రికార్డుల ప్రక్షాళన విషయంలో కూడా ఎలాంటి పరిస్థితులు ఎదురైనా వందకు వంద శాతం వాటిని చేసి తీరుతాం. ఒక సంవత్సర కాలంలో పూర్తి స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో భూ రికార్డుల సమస్య లేకుండా చేస్తాం. అలాగే సభ్యులు భట్టి విక్రమార్క గారు మంచి సూచన చేసినారు. గతంలో భూమి సర్వే చేయాలంటే గొలుసు పట్టి కొలవడం పెద్ద గందరగోళంగా ఉండేది. భారతదేశంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా రైతులకు రైతు బంధు పథకాన్ని ప్రవేశపెట్టినాము. రైతుకు షరతులు పెట్టకుండా రైతు బంధు కార్యక్రమం ద్వారా మొట్టమొదట నాలుగువేల రూపాయలతో ప్రారంభించాము. ఈ బడ్జెట్‌లో దానిని అయిదు వేల రూపాయలకు పెంచిన విషయం మీకు కూడా తెలుసు. కిసాన్ సమ్మాన్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి ఎకరాకి పదివేల రూపాయలు ఇస్తే, కేంద్ర ప్రభుత్వం వెయ్యి రూపాయలు కూడా ప్రతిపాదించలేదు. మనం చేయగల్గిందేమి లేదు, అది వారి విజ్ఞతకే వదిలేద్దాం. నిన్న గౌరవ సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డిగారు అడిగితే నేను చెప్పాను కేంద్ర ప్రభుత్వం ఇచ్చేది మన దానికి అదనమే తప్పా, దాని మేము తీసుకోము, ఒక రూపాయి రైతుకు వస్తే మంచిదే. కాబట్టి పదివేల రూపాయలు ఎకరానికి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. పదివేల రూపాయాలు ఇవ్వాలంటే భూ రికార్డులు సరిగ్గా లేవు. అందువల్ల భూ రికార్డుల ప్రక్షాళనను మొదలుపెట్టి పూర్తి పారదర్శకంగా కొన్ని టీముల ద్వారా ప్రక్షాళన చేసి ఫలానా వ్యక్తి పేరు మీద 3ఎకరాలు 17గుంటలు ఇది నిజమేనా, ఆ సదరు వ్యక్తి యొక్క పడమర, తూర్పు, దక్షిణ రైతులను అడిగి తెలుసుకొని రికార్డులను సరిపోల్చి గ్రామ పంచాయతీ నోటిసు బోర్డులో పెట్టినాము. ఆ విధంగా ప్రతి గ్రామ పంచాయితీలో భూ రికార్డుల ప్రక్షాళన చేశాము. ఇంకా ఏవైనా వివాదాస్పదమైన భూములు ఉంటే, ఏవైనా చిన్న చిన్న సర్వేలు ఉంటే పూర్తిచేసి తర్వాత పాసు బుక్‌లు జారీ చేశాము. దాని తర్వాత రైతుబంధు డబ్బులు ఇవ్వడం వల్ల ఎటువంటి వివాదాలు తలెత్తలేదు. కొన్ని పార్ట్-బి లో రైతు క్లెయిమ్ ఉన్నా అటవీ శాఖవారు మా భూములు అని అంటున్నారు. రైతు క్లెయిమ్ ఉంది అవి శిఖం భూములని రెవెన్యూ శాఖ వారు అంటున్నారు. కొన్ని భూములు కోర్టుల పేర్ల మీద ఉన్నాయి. సబ్ స్టేషన్ ఉంది కానీ రైతు పేరు మీద భూమి ఉంది. ఇరిగేషన్ కెనాల్ ఉంది కానీ రైతు పేరు మీద భూమి ఉంది. ఈ సమస్యలన్ని సమైఖ్య రాష్ట్రపాలకులవల్ల, వారి మతిలేని విధానాల వల్ల మనకు సంక్రమించాయి. వాటన్నింటిని అధిగమించడానికి భూ రికార్డుల ప్రక్షాళన చేసి, నవీకరించి అతి సరళీకృత పహాణీ కేవలం రెండు మూడు కాలమ్స్‌లో తెచ్చామో, మరింత సరళీకృతం చేసి రిజిస్ట్రేషన్ అఫీసుల్లో గానీ, రెవెన్యూ కార్యాలయాల్లో గానీ, రూపాయి ఖర్చు లేకుండా కేవలం వెబ్‌సైట్ ద్వారా పని జరిగే విధానాన్ని తేవాలని తీవ్రంగా సంకల్పించాము. చాలా వరకు పని జరిగింది దానిని ఖచ్చితంగా పూర్తి చేస్తాము.

సర్వే అని గౌరవ సభ్యులు భట్టి విక్రమార్క గారు అన్నారు. మొన్ననే ఆ విషయాన్ని చర్చించాము. సర్వే చేసే విషయంలో ఒక అండర్‌టేకింగ్ తీసుకుంటాము. కేంద్ర ప్రభుత్వం సహాయం, మినిస్ట్రీ అఫ్ రూరల్ డెవలప్‌మెంట్ వారి నుంచి డబ్బు తీసుకుని అత్యంత అధునాతన టెక్నాలజీ సహాయంతో గొలుసు పట్టి కొలిచే అవసరం లేకుండా జీఐయస్ అనే పరికరం సహాయంతో చాలా సులభంగా ఖచ్చితత్వంతో కొలిచే పరికరాలతో సర్వే చేయిస్తాము. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే మాకు ఒక లక్ష్యం ఉంది. అనేక మంది రైతులు, భూ యాజమానులు ఇబ్బందులు పడుతున్నారు. కోర్టులలో వివాదాలు దశాబ్దాల తరబడి పెండింగ్‌లో ఉండి ప్రజల జీవితాలు గందరగోళంగా మారింది. ఆ బాధలు ప్రజలకు ఉండవద్దని Conclusive title ప్రజలకు ఇవ్వాలని మా ప్రభుత్వం ఆలోచిస్తోంది. Conclusive title ఒకసారి జారీ చేస్తే they will have the full ownership. ఆ టైటిల్ డిస్ప్యూట్ అయ్యి ఇబ్బంది జరిగినప్పుడు దానికి పరిహారం ప్రభుత్వం ఇవ్వాల్సి ఉంటుంది.

1.50 మ. ఆ స్కీము ఒక సంవత్సరంలో తేలకపోవచ్చు. రెండు సంవత్సరాలు పట్టవచ్చు. ఎందుకంటే న్యాయ నిపుణులను అడుగుతున్నాం, కేంద్ర ప్రభుత్వాన్ని

అడుగుతున్నాం, లా డిపార్టుమెంటును అడుగుతున్నాం. Conclusive Title ఇచ్చే దిశగా ప్రయత్నం చేస్తున్నాం. అప్పుడు అది పరిపూర్ణమైన పక్కా దశకు వెళ్లిపోతుంది. ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. కానీ వెబ్‌సైటు మాత్రం ఆరేడు మాసాలలో తీసుకొస్తాం.

విక్రమార్కగారు ఇంకొక సత్యదూరమైన మాట చెప్పారు. బిల్‌కుల్ ఇన్‌కరెక్ట్ విషయం వారు చెప్పారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ పెట్టడం వల్ల మీరు ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోయారు, ఫుల్ బడ్జెట్ పెట్టి ఉంటే నెరవేరి వుండేదన్నారు. ఆ అవసరం లేదు, మేము ప్రతిపాదించినవన్నీ నెరవేర్చాం. మేము చెప్పినట్లుగా పెన్షన్ల మొత్తాన్ని వెయ్యి రూపాయల నుంచి రూ.2016కి పెంచాం, వాటికి నిధులు కేటాయించాం. నిరుద్యోగ భృతికి రూ.1800 కోట్లు పెట్టాం. దాని వివరాలు చెబుతాను. రైతుబంధు మొత్తాన్ని రూ.4000 నుంచి రూ.5000 లకు పెంచాం. దానికి తగిన నిధులు బడ్జెట్లో పెట్టాం. డబుల్ బెడ్ రూమ్ పథకానికి రూ.5000 కోట్లు పెట్టాం. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల గురించి చెప్పాను. పంట రుణాల మాఫీకి బడ్జెట్లో నిధులు కేటాయించాం.

నిరుద్యోగ భృతి గురించి నిన్న శ్రీధర్‌బాబు మాట్లాడారు. వాళ్లు ఆశించేదేమిటంటే, ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇవ్వకుంటే నిరుద్యోగులు అసంతృప్తికి గురైతే పార్లమెంటు ఎన్నికల్లో వాళ్లకి (కాంగ్రెస్) ఒకపది ఓట్లు వస్తాయని అనుకుంటున్నారు. మేము ఆ అవకాశం మీకు ఇవ్వమండీ. ఎందుకంటే you are intelligent, but we are more intelligent than you. That is the proposition here. నేను ఎన్నికల సభల్లో కూడా చెప్పాను. నిరుద్యోగి అంటే ఎవరు? That needs to be defined. Definition కోసం అధికారులకు చెప్పాను. దీన్ని డిఫైన్ చేయాలి. గ్రామాల వారీగా, మండలాల వారీగా, నియోజకవర్గాల వారీగా, జిల్లాల వారీగా, ఖచ్చితంగా దాన్ని సెటిల్ చేయాలి. ఈ విషయంలో చాలా డైనమిక్‌గా కూడా ఉండవలసి వస్తుంది. ఉదాహరణకు 18 నుండి 35 ఏళ్ల మధ్య ఉన్న అభ్యర్థిని నిరుద్యోగి అనుకుంటే, ఆయనకు ఇప్పుడు 34 లేదా 35 ఏళ్లుంటే ఈ సంవత్సరం నిరుద్యోగ భృతి ఇవ్వాలి, వచ్చే సంవత్సరం 36 వస్తే బంద్ చేయాలి. అంటే లెక్క పకడ్బందీగా తయారు చేయాలి, లేకపోతే ఫండ్స్ misappropriate అయ్యే ఆస్కారం ఉంది. Public funds ఆ విధంగా దుర్వినియోగం కాకూడదు కాబట్టి నిరుద్యోగ భృతిని అమలు చేయడానికి టైము పడుతుంది. మేము అబద్ధాలు చెప్పదలుచుకోలేదు. కనీసం నాలుగైదు మాసాలు పడుతుందని ఎన్నికల సభలలో కూడా చెప్పాను. రాబోయే నాలుగైదు నెలల్లో దీన్ని పకడ్బందీగా చేసి ఆ తర్వాత అమలు చేస్తాం. మొన్న పక్క రాష్ట్రం చేసినట్లు, నాలుగు సంవత్సరాలు చప్పుడు చేయకుండా ఉండి చివరి నిమిషంలో ఇంప్లిమెంటు చేసే ప్రయత్నం వాళ్లు చేస్తున్నారు. మేము అలా చేయం. రాబోయే నాలుగైదు మాసాల తర్వాత ఆరో నెలకో, ఏడో నెలకో తప్పకుండా చాలా పకడ్బందీ పద్ధతిలో అమలు చేస్తాం.

ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ అంటే పూర్తి స్థాయిలో మార్పులుండవు. అది కూడా యాన్యువల్ బడ్జెటే. ఎక్స్‌పెండిచర్ మాత్రం మేము పాక్షికంగా తీసుకుంటున్నాం. దీంట్లో ఇబ్బందిపడే అవసరం లేదని మనవి చేస్తున్నాను. గత నాలుగు సంవత్సరాలలో ప్రభుత్వం అద్భుతంగా పని చేసింది. అందులో ఎటువంటి అనుమానం లేదు. చరిత్రలో కనీవినీ ఎరుగని సంక్షేమ కార్యక్రమాలు చేశాం. పేదల బతుకుల్లో కొంత వెలుగు నింపాం. ఇండియా మొత్తంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా బీడీ కార్మికులకు పెన్షన్ ఇవ్వడం లేదు. ఇండియాలో బీడీ కార్మికులకు పెన్షన్ ఇచ్చే ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. వాళ్లకి పెన్షన్లు ఇచ్చి ఆదుకున్నాం. ఎన్నికల సందర్భంలో చాలా విజ్ఞప్తులు వచ్చాయి. 2014 వరకు పి.ఎఫ్. ఖాతా నెంబరు ఉన్న వారికే వర్తించేలా కటాఫ్ పెట్టారని చెప్పారు. తమరు కూడా ఎన్నికల సందర్భంగా చెప్పారు. కటాఫ్ ఈరోజు వరకు ఉండేలా చేస్తాం. లేటెస్ట్ పి.ఎఫ్. కార్డుని పరిగణనలోకి తీసుకుంటాం. బీడీ కార్మికులకు బాధ లేకుండా చేస్తాం. వాళ్లకి ఇచ్చే భృతి రూ.1000 నుంచి రూ.2016 లకు పెంచాం. దానికి కూడా నిధులు పెట్టాము. ఇబ్బంది పడే అవసరం లేదు.

మనం సంక్షేమంలో, అభివృద్ధిలో నెంబర్ వన్‌గా ఉన్నాం, అందులో సందేహం లేదు. విద్యుత్తు తలసరి వినియోగంలో నెంబర్ వన్‌గా ఉన్నాం. ఇవన్నీ మేము ప్రకటించం. విద్యుత్తులో తెలంగాణ నెంబర్ వన్ అని Central Electricity Authority తెలిపింది. శ్రీధర్‌బాబు గారు మాట్లాడుతూ, సోలార్ విద్యుత్తు ఉత్పత్తిలో మీరు ఒక్క మెగావాటైనా పెంచారా అన్నారు. ఒక్క

మెగావాట్ కాదు, **more than 5000 MWs.**, పెంచాం. దాదాపు పది వేల మెగావాట్ల సోలార్ విద్యుతును సమకూర్చాం. అది మీకు కనబడకపోతే మేము చేయగలిగిందేమీ లేదు. మాకు కనబడనే కనబడదు అంటే అది మీ ఇష్టం. 24 గంటల కరెంటు మీ ఇంట్లో కూడా వస్తుందో లేదో మీరు తెలుసుకోవాలి. నేను చెప్పేది మీ కుటుంబ సభ్యులు, మీ గ్రామాల రైతులు కూడా వింటున్నారు. వస్తున్న దాన్ని మీరు రావడం లేదని అసెంబ్లీలో మాట్లాడడం కరెక్టు కాదని నా అభిప్రాయం. గతంలో అతి భయంకరమైన కరెంటు కష్టాలుండేవి. రైతులు రెండో పంట వేసిన సమయంలో లక్షల సంఖ్యలో మోటార్లు కాలిపోయేవి. మీ ప్రభుత్వంలో వేల సంఖ్యలో ట్రాన్స్‌ఫార్మర్స్ పేలిపోయేవి. కానీ ఈరోజు ఎక్కడా ఒక్క మోటారు కూడా కాలిపోవడం లేదు, ఎక్కడా కూడా ఒక్క ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోవడం లేదు, సాంకేతికంగా కోటికి ఒకటి తప్ప అన్నీ బాగా పనిచేస్తున్నాయి. నేను చెప్పేది బయట ప్రజలు వింటున్నారు. ఒకవేళ నేను తప్పు చెబితే మమ్మల్ని శిక్షిస్తారు, నేను కరెక్టు చెబితే మీకు శిక్ష పడుతుంది. ఎక్కడా మోటార్లు కాలిపోవడం లేదు, ట్రాన్స్‌ఫార్మర్లు పేలడం లేదు. ఎక్కడా కండక్టర్స్ తెగిపోవడం లేదు. బ్రహ్మాండంగా వ్యవసాయం నడుస్తోంది. చాలా విజయవంతంగా 24 గంటల పాటు వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు ఇస్తున్నాం. **In India, Telangana once again stands number one**. విద్యుచ్ఛక్తిని 24 గంటలు పూర్తిగా ఉచితంగా ఇచ్చే ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. ఇండియాలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వదు. ఈరోజు దేశంలో కాంగ్రెస్ గవర్నమెంట్లు ఉన్నాయి, బిజెపి గవర్నమెంట్లున్నాయి, వేరే గవర్నమెంట్లున్నాయి, కానీ ఏ గవర్నమెంటూ ఇవ్వదు. ఒకే ఒక గవర్నమెంటు - టిఆర్‌యస్ గవర్నమెంటు, ఒకే ఒక తెలంగాణ ప్రభుత్వమే నూరు శాతం ఉచితంగా 24 గంటల కరెంటు ఇచ్చే ప్రభుత్వం, ఒకే ఒక తెలంగాణ రాష్ట్రం, ఇది సత్యం. ఇది జరుగుతున్న విషయం.

నిమ్జ్ మీద వాళ్లు మాట్లాడారు. దాని మీద మేము చట్టం రూపొందించి, దాదాపు 2375 ఎకరాల భూమిని కూడా అక్వైర్ చేశాం. మిగిలినవి ప్రాసెస్‌లో ఉన్నాయి. నేను అంటే అలిగేషన్ అవుతుంది, సత్వరమే కాకుండా వాళ్ల పార్టీ వాళ్లే కోర్టుకెళ్లారు. వాళ్ల పార్టీ ఆఫీసు బేరర్సే కోర్టుకెళ్లారు. కోర్టు ఆదేశాలు పాటించి మళ్లీ పబ్లిక్ హియరింగ్ జరుపుతున్నాం. కొన్ని విషయాల్లో బాధ కలుగుతుంది అధ్యక్షా! వీళ్లే అక్కడ అడ్డుపడతారు, వీళ్లే మళ్లీ మాట్లాడుతారు. నాకు ఇక్కడ చెప్పక తప్పదు, గ్యారంటీగా చెప్పాలి. నేను నిన్న సభలో లేను. తమరు బడ్జెట్ ఆమోదింపజేసిన తర్వాత లంచ్ చేయాలని నేను వెళ్లిపోయాను. బిల్స్ ఉంటే సంబంధిత మంత్రుల ద్వారా తమరు పాస్ చేశారు. ఆ సందర్భంగా కాంగ్రెస్ వాళ్లు వాకౌట్ చేశారు. ఆ సబ్జెక్ట్ ఏమిటి? పంచాయతీరాజ్ చట్టానికి సంబంధించి మేము ఆర్డినెన్స్ తెచ్చాం. ఎందుకు తేవలసి వచ్చింది? పంచాయతీరాజ్ పదవుల్లో మొత్తం 34 శాతం బిసిలకు రిజర్వేషన్స్ ఉండేవి. ఆ రిజర్వేషన్స్‌ను మేము యథాతథంగా అమలుచేసే ప్రక్రియలో భాగంగా కలెక్టర్స్‌కి ఆదేశాలిచ్చాం. రిజర్వేషన్స్ అమలు ప్రక్రియ పూర్తి చేశాము. అయితే 50 శాతం కంటె మించి రిజర్వేషన్స్ ఉండకూడదంటూ కాంగ్రెస్ వాళ్లు హైకోర్టుకు వెళ్లారు. మేము ఇచ్చిన ఆదేశాన్ని హైకోర్టు కొట్టేసింది. మేము గవర్నమెంటు తరపున సుప్రీంకోర్టుకి అప్పీల్‌కి వెళ్లాం. సుప్రీంకోర్టు కూడా కొట్టేసింది. ఇంతలోపు మరొక కాంగ్రెస్ నాయకుడు టైము లోపల పంచాయతీ ఎన్నికలు ఖచ్చితంగా పెట్టాలంటూ హైకోర్టుకు వెళ్లాడు. ఆ ఆదేశం వచ్చి మా నెత్తిన పడింది. రికార్డులున్నాయి, కోర్టు విషయం కాబట్టి మిస్‌లీడ్ చేయం. కేసు వేసిన వ్యక్తి ఎవరు, ఆయన ఎక్కడ ఆఫీసు బేరర్ అనే వివరాలున్నాయి. ఆయన సర్పంచుల సంఘం అధ్యక్షుడు, వాళ్ల పార్టీ మెంబరే. ఒకవైపు రిజర్వేషన్స్ 50 శాతానికి మించకూడదని హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులిచ్చాయి. ఇంకొక వైపు హైకోర్టు ఫలానా డేటు లోపల ఎన్నికలు పెట్టాలని చెప్పడం జరిగింది. **Within so and so date, you shall complete Panchayatraj elections** అని డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. అప్పుడు మేము ఏమి చేయాలి? ఆ టైములో మేము ఆర్డినెన్స్ జారీ చేశాం. సుప్రీంకోర్టు ఆదేశాన్ని పాటించడం ఒకటైతే, సమయం లోపల ఎన్నికలు పెట్టాలని హైకోర్టు చెప్పింది. రెండు కోర్టుల ఆదేశాలు పాటిస్తూ మేము చర్యలు తీసుకున్నాము.

2.00 మ. | SRI MALLU BHATTI VIKRAMARKA:-

Speaker sir, with all respects to Hon'ble Chief Minister, రెండు అంశాలకు సంబంధించి వివరణ ఇవ్వాలి. ఒకటేమో నిన్న మేం సభ నుంచి వాకౌట్ ఎందుకు

చేశామనేది. రెండవది సుప్రీం కోర్టు ఇచ్చిన జడ్జిమెంటుకు సంబంధించి స్పష్టంగా మీ ద్వారా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొస్తాను. సుప్రీం కోర్టు ఇచ్చిన జడ్జిమెంటు ఏమిటంటే వెనుకబడిన తరగతులకు సంబంధించి 50 శాతం మించి రిజర్వేషన్‌లను పెంచుకోవాలనుకుంటే దానికి కావలసిన సపోర్టింగు డాక్యుమెంట్లు సబ్‌మిట్ చేయమని అడిగింది తప్ప రిజర్వేషన్‌లు 50 శాతం లోపలే ఉండాలని ఎక్కడా చెప్పలేదు. I have gone through it. కావాలంటే సదరు కాపీని ముఖ్యమంత్రి గారికి పంపిస్తాను. సుప్రీం కోర్టు ఏం చెప్పిందంటే 50 శాతం రిజర్వేషన్‌లను పెంచుకోవాల్సిన ఆవశ్యకత, అవసరం ఉందని భావిస్తే దానికి సపోర్టింగ్‌గా మన దగ్గర ఉన్న జనాభాను సర్వేచేసి నిష్పత్తి ప్రకారం జస్టిఫై చేయాలని చెప్పినా మనం లెక్కలు పంపలేదు, జస్టిఫై చేయలేదు. మన రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎవరూ రెప్రజెంట్ కూడా చేయలేదు. ఇంకొక అంశానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే కోర్టుకు వెళ్లారని అన్నారు. న్యాయస్థానాలకు వెళ్లడం నేరమా అని అడుగుతున్నాను. న్యాయస్థానాలకు న్యాయం కోసం వెళ్లడం సహజం. ఒకవేళ ఈ ప్రభుత్వం కరెక్టు చేస్తుంటే జడ్జిమెంటు కూడా ఈ ప్రభుత్వానికి ఫేవర్‌గానే ఉంటుంది. ఇందులో తప్పు పట్టాల్సిన అవసరం లేదు.

నిన్న మేము సభ నుంచి వాకౌట్ చేశామని అన్నారు. సభాపతిగా మీరు బిల్లు ప్రవేశపెట్టారు. మేం ఏమన్నామంటే బిల్లు మీద చర్చిద్దామని అన్నాము. అంతే గాని దానిని వ్యతిరేకిస్తామా లేదంటే మద్ధతిస్తామా అనేది చెప్పలేదు. సభాపతి గారు వినకుండానే ట్రెజరీ బెంచీలవైపు చూసి బిల్లు పాస్ చేశారు. కాబట్టి ఇది అన్ డెమోక్రటిక్‌గా ఉంది, సరిగ్గా లేదని చెప్పి మేం ప్రొటెస్ట్ తెలిపాము. I do not say anything wrong.

MR.SPEAKER:- Bhatti Garu, yesterday I have allowed Mr.Venkata Ramana Reddy from your party to discuss.

శ్రీ కె. చంద్రశేఖర రావు:- అధ్యక్షా, ఏది మాట్లాడినా చరిత్ర ఉన్నది. భట్టి విక్రమార్క గారు మాట్లాడుతూ వారి పార్టీకి చెందిన వారే కోర్టుకు వెళ్లారని అంగీకరించినందుకు చాలా సంతోషం. సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆఫీసు బేరర్ మరియు సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోర్టుకు వెళ్లారు. దీనికి సంబంధించిన రికార్డులు కూడా ఉన్నాయి. దీని గురించి రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. పత్రికలు కూడా ఈ విషయాన్ని రాశాయి.

బి.సిలకు రాజ్యాధికారం రావాలనే ప్రయత్నం గతంలో ఎవరూ చేయలేదు. కాంగ్రెస్ పార్టీ అసలే చేయలేదు. బి.సిలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్‌లు తెచ్చిన మొట్టమొదటి వ్యక్తి స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు. ఆ సమయంలో సభాపతి గారు, నేను ఇద్దరం టి.డి.పిలోనే ఉన్నాము. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఎందుకు చెయ్యలేదని అడుగుతున్నాను. మాజీ సంస్థానాధీశులు, గడీల దొరలంతా ఎమ్మెల్యేలుగా వర్ధిల్లారు. కాంగ్రెస్ పార్టీ సభ్యులకు సామాన్య జనం ఎక్కడా కనిపించలేదు. కాంగ్రెస్ పార్టీ మొత్తం చరిత్ర చూస్తే గద్వాల రాజులు, వనపర్తి రాజులు, తపాల్‌పూర్ దొరలు, ఇటిక్యాల దొరలు, మహబూబాబాద్ దొరలు, కొల్లాపూర్ దొరలే మొత్తం గతంలో ఎమ్మెల్యేలుగా ఉండేవారు. ఇంకా చెప్పాలంటే నా దగ్గర పెద్ద లిస్టే ఉన్నది. వాళ్లంతా కిరీటాలు తీసి గాంధీ టోపీలు పెట్టారు. ఇది భారతదేశ చరిత్ర. దీని గురించి పెద్ద, పెద్ద గ్రంథాలే ఉన్నాయి. ఎన్.టి.రామారావు గారి పీరియడ్‌లోనే సామాన్యులకు ఎమ్మెల్యేలుగా అవకాశం రావడం జరిగింది.

మా వంతుగా మేము గత పాలకులు ఎవరూ చేయని ఒక చిరు ప్రయత్నం కింద మార్కెట్ కమిటీలలో 50 శాతం రిజర్వేషన్‌ను అమలు చేసింది టీఆర్ఎస్ ప్రభుత్వం. గతంలో మార్కెట్ కమిటీలలో వారికి అవకాశమే ఉండేది కాదు. మా ప్రభుత్వమే మార్కెట్ కమిటీలలో బి.సిలకు 50 శాతం రిజర్వేషన్‌ను కల్పించిన సంగతి అన్ని వర్గాల ప్రజలకు తెలుసు. అదే విధంగా బి.సిలకు చట్ట సభలలో రిజర్వేషన్‌లు కల్పించాలని ఇదే శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాము. We are on record. ఇదే శాసనసభలో అన్ని రాష్ట్రాలకు బి.సి వెల్ఫేర్ మినిస్ట్రీ ఉంది, మీరు ఖచ్చితంగా కేంద్రంలో బి.సి. వెల్ఫేర్ మినిస్ట్రీ పెట్టాలని మన్మోహన్‌సింగ్ గారికి చెప్పాము. ఇప్పుడున్న మోదీ గారి ప్రభుత్వానికి ఇదే శాసనసభలో తీర్మానం చేసి పంపించాము. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి గత ప్రభుత్వాలు కాంగ్రెస్, టి.డి.పి కలిపి బి.సిలకు ఏర్పాటు చేసిన రెసిడెన్షియల్ పాఠశాలలు కేవలం 19 కాగా, మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బి.సిలకు 280 గురుకుల

పాఠశాలలను ఏర్పాటు చేసిన ఘనత మాకున్నది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అన్ని పార్టీలు కలిపి బి.సిల మీద ఒలకబోసిన ప్రేమ 19 రెసిడెన్షియల్ పాఠశాలలు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగున్నర సంవత్సరాలలో ఏర్పాటు చేస్తున్న రెసిడెన్షియల్ పాఠశాలలు 280. బి.సిల మీద ఎవరికి ప్రేమ ఉందనేది ప్రజలు గమనించాలి. 119 రెసిడెన్షియల్ పాఠశాలలో అతి తొందరలో ప్రారంభించబోతున్నాము.

సభ్యులకు మాట్లాడటానికి పద్ధతులు కూడా ఉండాలి. వారు మాట్లాడుతూ ఐటిఐఆర్ సమకూర్చుకోలేదని అన్నారు. నేను నిన్న కూడా బడ్జెట్ ప్రసంగంలో చెప్పాను. ఐటిఐఆర్ చిట్టచివరి దశలో మన్మోహన్‌సింగ్ గారు కర్ణాటక మరియు అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఫౌండేషన్ వేసి భట్టి విక్రమార్క గారు చెప్పిన విధంగానే లెక్కలు చెప్పారు. దాని తరువాత అనుకోకుండా యూపీఏ ప్రభుత్వం పడిపోయి నరేంద్ర మోదీ గారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఐటిఐఆర్ గురించి అనేకమార్లు అనేక ఉత్తరాలు రాయడమే కాకుండా పర్సనల్‌గా కూడా చెప్పాము. మన పార్లమెంటు సభ్యులు ఐటిఐఆర్ కోసం డిమాండ్ చేస్తూ నిరసన తెలియజేయడమే కాకుండా పార్లమెంటులోని గాంధీ బొమ్మ దగ్గర దీక్షకు కూడా కూర్చున్నారు. మాతోబాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక రాష్ట్రం కూడా ఐటిఐఆర్ కోసం నిరసన వ్యక్తం చేసింది. ఇప్పుడు కర్ణాటక రాష్ట్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటైంది. కర్ణాటక రాష్ట్రంలో గాని, మన రాష్ట్రంలో గానీ ఇప్పటివరకు తట్టెడు మట్టి కూడా పోయలేదు. ఏదైతే కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందో ఆ ప్రభుత్వమే it is our policy అని నాతో నరేంద్ర మోదీగారు అన్నారు.

جاتے جاتے اس وزیر اعظم نے کئی سنگ بنیاد رکھے۔ میں کتنا بول کر کروں؟ یہ ہم نہیں کرنا چاہ رہے ہیں۔

ఇదొక మంచి ప్రోగ్రేసివ్ స్టెప్, ఇందులో మీరెందుకు బదనాం అవుతారని నేను నరేంద్ర మోదీ గారికి చెప్పాను. ఇంకా అన్ని రకాల ప్రయత్నాలు చేశాము. కొత్త క్లస్టర్లను బుద్వేల్, కోకాపేట, కొల్లూరులో ఏర్పాటు చేశాము. We did not sleep. We have taken up new IT clusters. చాలా బ్రహ్మాండమైన పెట్టుబడులు వస్తున్నాయి. ఎక్స్‌పోర్ట్సు కూడా లక్షకోట్లు దాటి పోతున్నాయి, దీనికి మనందరం సంతోషించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం మాకు అధికారాలు అప్పజెప్పినప్పుడు కేవలం రూ.57వేల కోట్లు మాత్రమే ఉండేవి. Now, we are crossing Rs.1.00 lakh crores in IT exports also. మేమేం పడుకోలేదు. వారు చెప్పిన గేమింగ్ టవర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పెట్టినంత అల్లాటప్పగ కాకుండా పకడ్బందీగా with more international standards ఇమేజ్ టవర్ పేరుతో నిర్మాణం జరుగుతున్నది. ఇది ఆల్‌మోస్ట్ 2021 వరకు చాలా ఇన్నోవేటివ్‌గా, చాలా బ్రహ్మాండంగా అమలులోకి రాబోతున్నది.

ఇదే కాకుండా టీ - హబ్‌ను కూడా మొదలు పెట్టాం. మేం ప్రారంభించిన టీ-హబ్‌ను ప్రపంచమంతా ప్రశంసిస్తున్నది. టీ-హబ్ -II ను కూడా ప్రారంభించి ఒకటిన్నర సంవత్సరంలో పూర్తిస్థాయిలో అమలులోకి వస్తుంది. దీంట్లో విమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ గురించి కూడా పెట్టాము. We are not lagging behind. హైదరాబాదు నగరం ఐటి రంగంలో చాలా అద్భుతంగా ముందుకు దూసుకుపోతున్నది. భట్టివిక్రమార్క గారూ, మీరు ఫికర్ చేయకండి. ఐటి గురించి మనకు మనం చెడ్డ పేరు తెచ్చుకునే ప్రయత్నం చేయడం మంచిది కాదని మనవి చేస్తున్నాను. విమర్శ కోసం చేయవచ్చు కానీ ఆ విమర్శలు కూడా సద్విమర్శలుగా ఉండాలి. మన రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతినే విధంగా ఉండకపోతే మంచిదని సలహా ఇస్తున్నాను, పాటిస్తే మంచిది. పాటించకపోయినా మీ ఇష్టమని నేను మనవి చేస్తున్నాను. ఎయిమ్స్ వగైరా సాధించలేకపోయారని మాట్లాడారు, అది చాలా తప్పు. మన రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ఎర్పాటు చేయవల్సిన ఎయిమ్స్ ఇప్పటికే రూ.1020 కోట్లతో మంజూరైంది. దీనికి 200 ఎకరాల స్థలాన్ని కూడా కేటాయించాము. ఈ ఎయిమ్స్ మంజూరు గురించి మా ఎంపీ బూర నర్సయ్య గౌడ్ గారు కావచ్చు ఇంకా ఇతర ఎంపీలు కావచ్చు చాలా పోరాడి చివరికి అది సాధించుకోగలిగాము.

ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి చెబితే చాలా ఇబ్బంది అవుతుంది. తెచ్చిన అప్పులు సక్రమంగా ఖర్చు పెడుతున్నారా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సరిగా ఖర్చు చేయలేదన్నది వాస్తవం. మేం మాత్రం సక్రమంగా ఖర్చు పెడుతున్నాము. కాంగ్రెస్ పార్టీ సభ్యులకు అదే అలవాటు ఉంది కాబట్టి ఇప్పుడు మమ్మల్ని కూడా అదే రకంగా

అనుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో మొబిలైజేషన్ అడ్వాన్సులు, ఇపిసి విధానం వంటివి ఉండేవి కానీ మా పీరియడ్‌లో అవి లేవు. వారి పీరియడ్‌లో గ్యారంటీలు పెట్టలేదు. కానీ వేం గ్యారంటీలు పెట్టాము. మిషన్ భగీరథకు సంబంధించి ఈరోజు పని చేసిన కాంట్రాక్టరు పది సంవత్సరాల వరకు మెయింటెనెన్స్ బాధ్యత వాళ్లదే ఉంటుంది. పది సంవత్సరాల వరకు మనం పది రూపాయలు ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదు. ఎక్కడ మోటరు చెడిపోయినా దానిని రిపేరు చేయించే బాధ్యత ఆ కాంట్రాక్టరుదే. ఎక్కడ పైపులైను లీకేజీ వచ్చినా దానిని బాగుచేసే బాధ్యత ఆ కాంట్రాక్టరుదే. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఇలాంటి నిబంధనలేమీ పెట్టలేదు. కానీ మేం పెట్టాము. వాళ్లకు ఫైనల్ బిల్స్‌కు సంబంధించి కూడా పేమెంట్లు ఇవ్వకుండా మా దగ్గర పెట్టుకుంటున్నాము. వాళ్లు ఈ మధ్యనే నన్ను కలిసి మా బ్యాంకు గ్యారంటీలనైనా విడుదల చేయించమని అడిగితే చెయ్యము, కఠినంగా ఉంటామని చెప్పాము. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఉన్న పద్ధతులే ఇప్పుడు ఉన్నాయని వారు అనుకుంటున్నారు.

2.10 మ. వారివన్నీ కూడా గాలిలోని ప్రాజెక్టులు. భూమి మీదకు నీళ్లు రాలేదు, చాలా తక్కువ. వారి ప్రభుత్వాల హయంలో ఉన్నదే కోల్పోయింది, ఉన్న ఆయకట్టు కోల్పోయింది. ఉన్న మైనర్ ఇరిగేషన్ వ్యవస్థ ధ్వంసమైంది. ఇది సత్యం కాదా! వారు మాట్లాడింది ప్రజలు విన్నారు, మేము మాట్లాడింది కూడా ప్రజలు వింటున్నారు. రేపు పార్లమెంట్ ఎన్నికలు కూడా ఉన్నాయి. ఎవరు తప్పు చేస్తే వారికి శిక్ష విధించాలని నేను ప్రజలను కోరుతున్నాను. వీరందరి సాక్షిగా మొత్తం మైనర్ ఇరిగేషన్ ధ్వంసమైందే కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీల హయాంలోనే ధ్వంసమైంది, ఆ విషయం అందరికీ తెలుసు.

ఈ మధ్య మిషన్ కాకతీయ పేరుమీద 22వేల చెరువులు బాగుచేసుకున్నాం, అవి కళకళలాడుతున్నాయి. భూగర్భ జలాలు పెరుగుతున్నాయి. మళ్లీ ఇప్పుడు దాదాపు నాలుగు వేల కోట్ల రూపాయలతో వాటి యొక్క ఫీడర్ ఛానెల్స్‌ని ఇరిగేషన్ ప్రాజెక్టులకి లింక్ ఇవ్వమని చెప్పి మొత్తం రివర్స్, రివర్‌లెట్స్ మీద కొన్ని వేలకొద్ది చెక్‌డ్యామ్స్ కట్టమని ప్రభుత్వం ఆదేశించింది. సభ ముగిసిన తరువాత బహుశా ఈ రోజు సాయంత్రం అదే అంశంమీద నాకు మీటింగ్ ఉంది. అవి కూడా ఈ వేసవి కాలంలోనే టేకప్ చేయబోతున్నాం. ఈ సందర్భంగా నేనొక మాట మనవి చేస్తున్నాను. వారు ప్రవర్తించినట్లు బాధ్యతారహితంగా మేము ప్రవర్తించడం లేదు. మాకు ఆ consistency ఉంది. ప్రజలకు వాస్తవాలు తెలియాలని ఈమాట నేను కావాలని చెప్పి అంటున్నా.

ఒకటి - మైనర్ ఇరిగేషన్ ధ్వంసమైతే వారు ప్రేక్షక పాత్ర వహించారు తప్ప, ఏమి చేయలేదు, ఇది సత్యం. ఇప్పుడిప్పుడే బాగుపడుతున్నాయి ఇదీ సత్యం. రెండు - మేజర్ ఇరిగేషన్‌లో కూడా కాగితాల మీద ప్రాజెక్టులు కట్టడం జరిగింది, నీళ్లు రాలేదు, చెప్పిన దాంట్లో చాలా తక్కువ. కాంగ్రెస్ ప్రారంభించిన ఎస్ఆర్ఎస్పి అని వారు చెబుతున్నారు. అవును, వారు ప్రారంభించిందే, 1964లో శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ గారు పునాది రాయి వేశారు. ఈరోజుకి స్టేజ్-2కి దిక్కుందా? అయిందా? చరిత్రలో నీళ్లు పోయాయా? పోతాయా? జరిగిందా? నీళ్లు వరంగల్ సిటీ దాటినాయా? ఇప్పుడు వీరంతా సర్వ ప్రయత్నాలు చేసి అక్కడున్నటువంటి ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు ఈమధ్య కొంత ప్రయత్నాలు చేస్తున్నారు. వేల కోట్ల రూపాయలు పెట్టి దానిని పునర్నిర్మించే ప్రయత్నం చేస్తున్నాము.

వారు అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును అట్లే చేస్తే బాగుండేదని ప్రస్తావించారు. అట్లే చేస్తే కొంప మునిగేది. అసలు నీళ్లు రావు, వారికి ఆ పరిజ్ఞానం లేకపోతే మేము చేయగలిగింది ఏమి లేదు. అందులో బేసికే లేదండి. వితండ వాదం. 152మీటర్ల ఎత్తులో పెట్టి తమ్మిడిహట్టి దగ్గర తీసుకోవాలనేది అందులో ఉన్న సోర్స్. ఒకటి - అక్కడ ఉండాల్సినంత నీరు లేదు. అది నేను చెప్పడం లేదు, అది నా సెంటెన్స్ కాదది. It is a report of the Central Water Commission. రెండు - మహారాష్ట్ర రాష్ట్రంతో ఒప్పందం లేదు. ఒప్పందం లేకపోగా, నేను ఈ సభకు ఇచ్చాను, సభ రికార్డులో ఉంటుంది, లైబ్రరీలో ఉంటుంది. పోయిన సెషన్‌లో ఎన్నికలకు ముందు ఇదే సభకు నేను సమర్పించాను. మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పృథ్వీరాజ్ చౌహాన్ గారు అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారికి ఆయన ఒక ఉత్తరం వ్రాశారు. ఒప్పందమే కంప్లీట్ కాలేదు, మీరు 152మీటర్లు అని చెప్పి ప్రాజెక్ట్ కడుతున్నారు, అది తప్పు,

మేము 148మీటర్ల కన్నా ఎక్కువగా ఒక్క మీటర్ కాదుకదా, ఒక్కఫీట్ కూడా ఒప్పుకోము, మీరు వెచ్చించే నిధులు గంగలో పోసినట్లు అవుతాయి అని ఆయన మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉత్తరం వ్రాశారు. అక్కడ కాంగ్రెస్ ముఖ్యమంత్రే, ఇక్కడ కాంగ్రెస్ ముఖ్యమంత్రే, కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే. మూడు చోట్ల కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంది. మరి, ఆనాడు ఎందుకు ఒప్పించలేదండి? 152మీటర్లకు ఒప్పించారా? అసలు మహారాష్ట్రతో ఒప్పందం అయిందా? వారు చెప్పిన సృజల స్రవంతి, పట్టి పేరుకు స్రవంతి అధ్యక్షా, కాగితం స్రవంతి తప్ప ఇంకోటి కాదు.

రెండవది - అప్పుడు మేము ఈ సభలో, బయట వాదించాం. ఒక్కరమో, ఇద్దరమో ఉన్నా పార్లమెంట్‌లో కూడా వాదించాం. ఇది అన్యాయమని ఆనాడున్న ప్రధానమంత్రికి లేఖలు వ్రాయడం జరిగింది. కాపీలు ఉన్నాయి. కావాలంటే సభలో పెడుతాం. ప్రతిపాదిత పోలవరం ప్రాజెక్టులో వారు చెప్పిన ఇందిరాసాగర్-దుమ్ముగూడెం కొట్టుకుపోయింది. రుద్రమకోట ఇన్‌టేక్ వెల్స్ అందులో కలిసిపోతుంది, పోలవరం ప్రాజెక్టులో మునిగిపోతుంది. ఎట్ల కడుతారండి మరి? పోలవరం రియాల్టీనా, వారు చెప్పిన ఇందిరాసాగర్ రియాల్టీనా? ఏది రియాల్టి, ఏది నమ్మాలి?

వారు అన్యదా భావించవద్దండి. అందుకే అధ్యక్షా, చాలా బాధ్యతతోని రీడిజైన్ చేసిన తరువాత గౌరవనీయమైన సభకు సమగ్రంగా నేను చూపెడుతామని చెప్పాను. అట్లా ఎవరు ధైర్యం చేయరు. చేస్తానని నేను ముందుకు వచ్చాను. వారు విజ్ఞులై ఉంటే, పరిజ్ఞానంతోని, వారికున్న విశేషమైన అనుభవంతోని ఏదైనా చెప్పి ఉండాలి. ఎందుకో వారు సభనుండి వెళ్లిపోయారు. నాకు ఇప్పటికీ అర్థం కాదు. అది వారి విజ్ఞత. ఆరోజు వారు ప్రజెంటేషన్ కూడా చూసి జీర్ణించుకునే పరిస్థితిలో లేరు. వారు సభనుండి ఎందుకు వాకౌట్ చేశారో ఈరోజుకి నాకు అర్థం కావడం లేదు. అక్కడనేమో ఉండరు. ప్రజెంటేషన్ చూపిస్తామంటే పాత్ర వహించరు, వెళ్లిపోతారు. మేము ముందుకు పోతూ ఉంటే వారు మాట్లాడుతారు. ఓ ఒప్పందం లేదు అధ్యక్షా. చాలా విచిత్రం. తమ్మిడిహట్టి దగ్గర తట్టెడు మట్టి త్రవ్వలేదు, ప్రక్కనే చాప్రాల వద్ద వన్యప్రాణి సంరక్షణ కేంద్రం. కానీ, ఎక్కడికో తీసుకుపోయి చేవెళ్లలో కాలువలు త్రవ్వుతారు, అసలు తమ్మిడిహట్టి దగ్గర తట్టెడు మన్నులేదు. ఇదీ వారు కట్టిన తీరు. మేము అట్లా కడుతాలేమండి. రెండవది - మనకు రాష్ట్రం వచ్చింది, మాకు ఆ కన్‌సర్న్ ఉంది. వారు తలపెట్టింది ఎక్కువలో ఎక్కువ 160టిఎంసీలు. మేము అట్ల చేస్తలేం. గోదావరిలో మనకున్న అలొకేషన్‌లో పూర్తి పొటెన్షియల్‌తో చివరి డ్రాప్ వరకు కూడా తీసుకునే దానికి మేము ఇవాళ ఏర్పాటు చేసినాం. ఎస్, ఈ సంవత్సరం కూడా ఎక్కడైతే మేడిగడ్డ ప్రాజెక్ట్ బ్యారేజ్ నిర్మాణం జరుగుతున్నదో, 15-20 రోజుల్లో కంప్లీట్ కాబోతున్నదో అక్కడ 1475 టిఎంసీల నీరు ఇప్పటికే సముద్రంలో కలిసిపోయింది. **Every day we are tracking.** ఇప్పుడు కూడా 8500 క్యూసెక్కుల నీళ్లు మేడిగడ్డ బ్యారేజీ దగ్గర క్రిందకు పోతున్నాయి. **Right now there is 8500 Cusecs of water going down the stream.** ఆవిధంగా వారు నీటి లభ్యత లేనికాడ పెట్టి, మహారాష్ట్రతో ఒప్పందం చేసుకోకుండా, తమ్మిడిహట్టి దగ్గర తట్టెడు మన్ను త్రవ్వకుండా వారు బయట సొరంగాలు త్రవ్వారు. మేము అట్ల త్రవ్వలే.

అధ్యక్షా, పూర్తి అవగాహన చేసుకొని, ఆ ప్రతిపాదిత 160 టిఎంసీలు కాదు. ప్రతిరోజు 3టిఎంసీల చొప్పున తీసుకోవడానికి, అవసరమైతే 400టిఎంసీలు తీసుకోవడానికి-**Yes, we have right in Godavari River.** అలా 400 టిఎంసీలు తీసుకోవడానికి మేము ప్రణాళిక వేసినాం. భవిష్యత్తు తెలంగాణ మీద, భవిష్యత్ తెలంగాణ రైతాంగం యొక్క శ్రేయస్సు మీద సంపూర్ణంగా గుండెలనిండా మాకు అవగాహన ఉంది కాబట్టి, అది సాధించాలనే తపన ఉంది కాబట్టి అది చేసినాం. స్టోరేజి కెపాసిటి క్రియేట్ చేసినాం. వారి పార్టీ వారు ఈరోజు అనేకమైన కేసులు మామీద వేసినారు. గ్రీన్ ట్రిబ్యునల్ వెళ్లినారు. స్టేలు తెచ్చినారు, వాటిని చాలా క్రూరంగా అడ్డుకున్నారు. ఎస్, డెఫినెట్‌గా, **we are alleging.** వారి పార్టీ ఆఫీస్ బేరర్స్‌గా ఉన్నవారు కూడా కోర్టులకు పోయారు. ఒక కాళేశ్వరం ప్రాజెక్టు మీద రెండు వందల కేసులు వేసినారు. ఇదే శ్రీధర్‌బాబు గారు గోలివాడకు పోయి దీక్షలు వహించారు. ఎకరానికి యాభై లక్షలు ఇవ్వాలి, డెభై లక్షలు ఇవ్వాలి, చరిత్రలో ఎప్పుడూ ఇవ్వనటువంటి కంపెన్‌జేషన్ ఇవ్వాలని చెప్పి వితండవాదాలు పెట్టి వారు దీక్షలు చేసినారు. మేము ఆ పనులు చేయలేదు. ఎస్, ఇవన్నీ నిజాలు, రికార్డులో

ఉన్నాయి. ఫోటోలు ఉన్నాయి, టీవీలు ఉన్నాయి, విజువల్స్ ఉన్నాయి.

పెద్దపల్లిలో పబ్లిక్ హియరింగ్ జరిగితే నీళ్లు వెళ్లి అక్కడ అడ్డుకున్నారు. మందిని తీసుకుపోయి సభ మీద దాడి చేశారు. ఇదా అధ్యక్షా వారు ప్రాజెక్టుల మీద అవలంభించిన నీతి? ఈరోజు మేము వాటన్నింటినీ ఓవర్‌కమ్ అయి, అన్ని అనుమతులు తెచ్చినాం. వారు డిజైన్ చేసిన 160 టిఎంసీల డిజైన్ కాదండి, ఈరోజు 400 టిఎంసీల నీరు తీసుకునే దిశగా ముందుకు పోతున్నాం.

అధ్యక్షా, వారు చెప్పిన అంబేద్కర్ సృజల స్రవంతి ప్రాణహిత చేవేళ్ల ఏదైతే ఉందో దానిద్వారా 16లక్షల ఎకరాలకు నీళ్లిస్తామంటరు. అంబేద్కర్ సృజల స్రవంతి ప్రాణహిత చేవేళ్ల ఏదైతే ఉందో దానిక్రింద ప్రతిపాదించిన మొత్తం స్టోరేజ్ కెపాసిటి 14 టిఎంసీలు. అంటే, నీళ్లు పడాలి, పొలంల పడాలి. మల్టీ స్టేజ్‌డ్ లిఫ్టు, మధ్యలో ఒక్క పంప్ ఆగిపోయినా మొత్తం ప్రాజెక్ట్ కుప్ప. ప్రాజెక్ట్ అట్ల ఎవరైనా కడుతరా అధ్యక్షా? అట్ల కట్టింద్రు, వారు ప్రేక్షక పాత్ర వహించారు. మేం ప్రశ్నించామండి. ఇదే ఈటల రాజేందర్, ఇదే హరీష్ రావు, ఇతర సభ్యుల ప్రేగులు తెగేదాక ఇక్కడ కొట్లాడారు. వారు ఆరోజు పట్టించుకోలేదు. నేను బయట ఉన్నాను, ప్రొసీడింగ్స్ వాచ్ చేస్తున్నాను. వీళ్లను ప్రిపేర్ చేసి పంపించి కొట్లాడండి అని చెబితే వీళ్లు ప్రేగులు తెగేదాక కొట్లాడితే వారు పట్టించుకోలేదు, ప్రేక్షక పాత్ర వహించారు. నేను ఆవేదనతో చెబుతున్నాను ఈమాట. ఈ కన్సర్న్ ఇవాల్టిది కాదు. ఉద్యమ కాలం నుండే ఇది అన్యాయం, ఇది అన్యాయమని మేము ఆక్రోశించాం.

2.20 మ. అధ్యక్షా, సోనియా గాంధీ గారికి స్వయంగా వెళ్లి చెప్పాను. అమ్మా, మా కొంప మునుగుతుందని. భట్టి విక్రమార్క గారు... మీరు అన్యదా భావించవద్దు. మీ ఇందిరా సాగర్, మీరు చెప్పిన **the so called** రాజీవ్ సాగర్, అంబేద్కర్ సుజల స్రవంతిని ఎందుకు పెట్టారండి? ఎందుకు పెట్టారో మాకు తెలియదా, మేము అమాయకులమా? ఆ నాడు దుమ్ముగూడెం టెయిల్‌పాండ్ ద్వారా ఒక చుక్క నీటిని మనకివ్వకుండా నాలుగు వేల ఎకరాల ఖమ్మాన్ని ముంచి ఖమ్మం భూములను కబ్జా పెట్టుకొని నీళ్లు తీసుకెళ్లి నాగార్జునసాగర్‌లో పడేయడం కోసం, దుమ్ముగూడెం టెయిల్‌పాండ్ కోసం అగ్గిమీద నీళ్లు చల్లినట్లుగా మనలను మైమరపించడానికి మీరు పెట్టిన దుమ్ముగూడెం, మీ ఇందిరాసాగర్–రాజీవ్‌సాగర్. యస్, దుమ్ముగూడెం టెయిల్‌పాండ్‌కు మనం వ్యతిరేకంగా పోకుండా ఉండటానికి ఆనాడు సమైక్య రాష్ట్ర ముఖ్యమంత్రులు పన్నిన కుట్ర. పోలవరానికి ఐవాష్ అంబేద్కర్ సుజల స్రవంతి. **It is an eye wash**. ఈరోజు మీరు చెప్పే ఇందిరాసాగర్, రాజీవ్‌సాగర్ పూర్తి కాలేదు. అయితే, గియితే మీరు చెప్పిన రెండు లక్షల ఎకరాలు. ఇవ్వాళ మేము 8.5 లక్షల ఎకరాలకు ప్రతిపాదిస్తున్నాం. మీ జిల్లాకు సీతారామ ప్రాజెక్టు ద్వారా ప్రతిపాదించే 7.5 లక్షలు నుంచి 8.50 లక్షలు మీరు వద్దంటున్నారా? రెండు లక్షలే కావాలా మీకు? దానికే తృప్తి చెందుతారా? దీనిని ఖమ్మం జిల్లా ప్రజలే నిర్ణయించాలి. **Yes, definitely.** ఈవేళ మేము పెట్టిన కెనాల్ సైజ్ 9,000 క్యూసెక్కు. ఖర్చు ఎక్కువ అవుతుందని అన్నా నేను చెప్పాను. ఖమ్మం గోదావరి నీళ్లు పారే జిల్లా. ఖమ్మంలో 50 శాతం అటవీ భూములున్నాయి. మిగిలిన 50 శాతానికి ఇంత పొటెన్షియల్ ఉంది. దుమ్ముగూడెం దగ్గర మే నెలలో కూడా 5 వేలు, 6వేల క్యూసెక్కుల నీళ్లు ప్రవహిస్తాయి. ఆ నీళ్లన్ని గంగలోకి పోతున్నాయి. అటు ఆంధ్రా వాడుకోదు, ఇటు తెలంగాణ వాడుకోదు. ఈరోజు దానికి సంపూర్ణంగా పొటెన్షియల్ ఎక్స్‌ప్లాయిట్ చేసి ఒక ఇంచ్ కూడా మిగలవద్దని భావించాం. కృష్ణా నీళ్లు పోకుండా ఈవేళ ఆంధ్రా వాళ్లు పట్టిసీమ ప్రాజెక్టును కడుతున్నారు. పట్టిసీమ ప్రాజెక్టును కట్టుకుని కృష్ణా డెల్టాకు నీళ్ల ఇబ్బంది లేకుండా వాళ్లు చేస్తున్నారు. అదే ఖమ్మం జిల్లాలో 2.5 లక్షల ఎకరాల యన్‌యస్‌పి భూములున్నాయి. ఈ 2.5 లక్షల ఎకరాలకు నీళ్లు పారాలి. మీ నియోజకవర్గం కూడా దానిలోనే ఉంది. ఈ రోజు నేను ఛాలెంజ్ చేసి చెపుతున్నాను అధ్యక్షా. మొన్ననే నేను రెవ్యూ చేసి సీరియస్‌గా ఆదేశాలు కూడా ఇచ్చాం. సరే, సీతారామ మెయిన్ కాలువ పూర్తి అయినా, మిగిలిన కాల్వలకు టైం పడుతుంది. కాని, ఎన్ఎస్‌పి ఆయకట్టుదారులకు కొంత ఇబ్బంది ఉంది. కృష్ణాలో నీళ్లు లేవు. ప్రొద్దునే లేస్తే పంచాయితీ ఉంది. వాళ్లు పట్టిసీమను ఏ విధంగా అయితే కృష్ణా డెల్టాకు తెచ్చుకున్నారో, తక్షణం నాగార్జున సాగర్ కాల్వను ఖమ్మం జిల్లాకు కలపండి అని చెప్పాం. యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతా ఉన్నాయి. మొన్ననే 1500 హెక్టార్ల అటవీ

భూములకు క్లియరెన్స్ కూడా ఇచ్చారు. దాని మీద స్టే కోసం వెళ్లారు. అవన్నీ పోయాయి. అనుమతులు తెచ్చాం. ఈ వర్షాకాలంలో జూన్, జులై మాసాలలో మీ జిల్లాలో నాగార్జున ఆయకట్టుకు గోదావరి నీళ్ల ఇవ్వబోతున్నామని నేను సంతోషపూర్వంగా చెబుతున్నాను.

(ట్రెజరీ బెంచీల నుండి హర్షధ్వానాలు)

ఆ రైతులు ఎంతసేపూ సాగర్ ఎడమ కాల్వ వైపు, నాగార్జునసాగర్ వైపు ఎదురుచూసే దుస్థితి లేకుండా మీ నాగార్జునసాగర్ ఆయకట్టుకు, మీ మధిర నియోజకవర్గానికి కూడా నీళ్లు ఇవ్వబోతున్నాం. As a Chief Minister, this is a challenge. This is our commitment. విస్తృతమైన ప్రయత్నాలు చేస్తున్నాం. మేము గాలిలో, ఆకాశంలో మాట్లాడడం లేదు.

అధ్యక్షా, ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో– నేను ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్‌ను కాదు. నేను లిటరేచర్ చదువుకున్నాను, పొలిటికల్ సైన్స్ చదువుకున్నాను. కాని నాకు తెలియని టెర్మినాలజీ, నాకు తెలియని విషయాలను కూడా తెలుసుకొని కొన్ని రాత్రిళ్లు, పగళ్లు కష్టపడి టోపోగ్రఫీనంతా అధ్యయనం చేసి పెట్టాం. కాబట్టి, దయచేసి బాధ్యతారాహిత్యమైన రగడ చేయద్దని వారిని కోరుతున్నాను. ఇవ్వన్నీ మంచి ప్రాజెక్టులు. తెచ్చిన ప్రతి పైసా సద్వినియోగం అయ్యే విధంగా ప్రయత్నం చేస్తున్నాం. ఎక్కెడెక్కడ నీళ్ళు మిగులున్నాయో చిన్న చిన్న లిఫ్టులను పెడుతున్నాం. అధ్యక్షా, తమరి నియోజకవర్గంలో కూడా. దీంతో నిజాంసాగర్ పునరజ్జీవమవుతుంది. శ్రీరాంసాగర్ పునరుజ్జీవమవుతుంది. పాత ఆయకట్టు మొత్తం స్థిరీకరించబడుతుంది. మిగిలిన గ్యాప్ ఉంటే చెప్పినాం. వరద కాల్వను ఒక వనరు లాగా వాడుతున్నాం. దానిని రిజర్వాయర్‌గా కన్వర్ట్ చేస్తున్నాం. 365 రోజులూ ఫ్లడ్‌ఫ్లో కెనాల్‌లో నీళ్లుంటాయి. ఫ్లడ్‌ఫ్లో కెనాల్‌కు కాకతీయ కెనాల్‌కు మధ్యలో ఉండే గ్యాప్‌లో కంప్లీట్‌గా ఆయకట్టును తీసుకువస్తున్నాం. చెరువులకు నీళ్లను నింపుతున్నాం. ఇదంతా మా కమిట్‌మెంట్. వీటన్నింటిని పూర్తి చేయాలని ఆదేశాలిచ్చాం. బడ్జెట్ సమకూర్చాం. అప్పులు తెస్తున్నాం. Yes, we are bringing loans from various financial agencies.

అధ్యక్షా, రూ.1,25,000కోట్ల విలువ చేసే పంటలు తెలంగాణ రైతాంగం పండిస్తే అద్భుతంగా లాభిస్తుంది. అటు ట్యాక్స్ పెరుగుతుంది, జిఎస్‌డిపి పెరుగుతుంది. రీ-పేమెంట్ ఆఫ్ లోన్ అసలు ఇష్యూనే కాదు. ఒక సంవత్సరం పండే పంట విలువ కాదు ఇవ్వాళ మేము ఈ ప్రాజెక్టుల మీద తెచ్చే అప్పులు. One year crop value కాదు. అధ్యక్షా, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ గారు మొన్న మాట్లాడారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌కు ముందు మాట్లాడారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ తరువాత కూడా మాట్లాడారు. చంద్రశేఖరరావు గారూ.. నేను కూడా ఇరిగేషన్ కోసం మంచి చేసి దెబ్బ తిన్నానని ప్రస్తావించారు.

భట్టి విక్రమార్క గారూ! నిజామాబాద్ జిల్లాలో మీ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడే అన్వేష్ రెడ్డి గారని చెప్పి, ఆయన రోజూ పండుకున్న రైతాంగాన్ని లేపి ధర్నాలు చేయిస్తుంటాడు. అయ్యా, కొంపలు అంటుకుంటున్నాయని ప్రతివాళ్లకు చెప్పుతున్నాడు. పసుపు, ఎర్రజొన్న పంట రైతుల పట్ల మాకు కూడా కన్సర్న్ ఉంది. దాని గురించి చేసే వాళ్ళు చేస్తున్నారు. అంత హీనమైన ధరలు లేవక్కడ. అది కావాలని చెప్పి రాజకీయంగా వాడుకుందామని చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకురావడానికి నా బడ్జెట్ ప్రసంగంలో చెప్పడం జరిగింది.

అధ్యక్షా, పంటలు పండుతాయి. ఆ పంటలు ఎక్కడకు పోవాలి? ఈరోజు ఉదయాన్నే చెప్పాను. మూడు ప్రధానమైన పంటలు ఈ రాష్ట్రంలో పండుతాయి. ఒకటి, వరి పంట. రెండు, మొక్కజొన్న. మూడవది పత్తి. మాగ్జిమమ్ పండించే పంటలు ఈ మూడే. అందువల్ల ఈ పంటలు వేస్తూ, ఈ పంటల కాలనీలను నిర్ణయించి, రైతు సమన్వయ కమిటీలను యాక్టివేట్ చేసి నిర్ణీత పంటలే పండించాలి. ఆన్ డిమాండ్ అమ్ముడు పోయే పంటలే పండించాలి. వట్టి శుష్క ప్రియాలు, శూన్య హస్తాలు, కాంగ్రెస్ అధికారంలో ఉంటే తెలుగుదేశం వాళ్ళు ధర్నా, తెలుగుదేశం ప్రభుత్వం ఉంటే కాంగ్రెస్ వాళ్ళు ధర్నా. ఇది ఇంతకు ముందు ఆనవాయితీ. గిట్టుబాటు ధరల మీద ధర్నా. అసెంబ్లీలో చాలా సార్లు చూసాం మనం. కాంగ్రెస్ గవర్నమెంట్‌లో చూశాం. తెలుగుదేశం గవర్నమెంట్‌లో చూశాం. ఏమి కనబడుతుంది అధ్యక్షా. కందిళ్లు, వరి కంకులు,

ఎండిపోయిన మొక్కజొన్న కంకులు. ఇప్పుడు ఐదు ఏళ్లు అయింది. అన్ని మాయమైపోయినాయి. ఇక్కడకు రావడం లేదు అధ్యక్షా. అంతకు ముందు వీళ్లు అధికారంలో ఉంటే వాళ్ళు కంకులు తెస్తారు. వాళ్లు అధికారంలో ఉంటే వీళ్లు ఎండిపోయిన కంకులు తెస్తారు. ఇది మనం చూసిన పాత చరిత్ర. ఇదే హౌస్‌లో అధ్యక్షా. మేము దానిని మాయం చేసినాం. ఈరోజు నేను చెపుతున్నాను. గిట్టుబాటు ధరల విషయంలో రైతులు ఆందోళన చెందకుండా ఉండే విధంగా మంచి పద్ధతిని తీసుకువస్తున్నాం. మేం దానిని కూడా మాయం చేస్తాం. ఈ ధర్నాలు భవిష్యత్తులో ఏమైనా మూడు నెలలకో, ఆరు నెలలకో తప్ప తదనంతరం మీకు ఆ అవకాశం ఉండనీయం. అది లేకుండా చేస్తామని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇంకో మాట అన్నారు. అప్పులు తీసుకుంటే గవర్నమెంట్ నుండి తీసుకోవాలి కాని, కార్పొరేషన్ దగ్గర ఎందుకని ప్రశ్నించారు. ఎట్లాతెస్తే వాళ్లదేమి పోయింది? ఎట్లాతెస్తే వాళ్ళకు బాధ ఎందుకు? నాకు అర్థం కాదు. అది ప్రభుత్వ వ్యూహం. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు డబ్బులు కావాలి. FRBM పరిమితి ఉంది. అక్కడ ఇంకొక వెసులుబాటు ఉంది ప్రభుత్వానికి. అది మేము పెట్టింది కాదు. కేంద్రం పెట్టిందే. మీరు FRBMకి లోబడి బడ్జెట్‌కి సంబంధం లేకుండా డైరెక్ట్‌గా లోన్స్ రెయిజ్ చేసుకోవచ్చు. అధ్యక్షా, ఇప్పుడు వారు ఒక మాట అన్నారు. రూ.1.50, 1.55 వేల లక్షల కోట్లకు మించి రాదు కదా అని అన్నారు. అది కరెక్టే. I too agree. రెండు, మూడు వేల కోట్ల రూపాయల తేడాతోని ప్రాజెక్టుల మేరకు అప్పులు తీసుకోవచ్చు. We agree. but at the same, time government will spend more than Rs.30,000 to Rs.35,000 crores of money which is not in the purview of the budget. తమకు మనవి చేసినటువంటి కార్పొరేషన్ల ద్వారా తీసుకువస్తున్నాం. తప్పు ఏమిటి? ప్రభుత్వానికి కేంద్రం విధించే నిబంధనల మేరకు నిధుల కూర్పు చేసుకునే వెసులుబాటు ఉంది. ఆ పరిమితిలోనే మన రాష్ట్ర జిఎస్‌డిపికి లోబడి మేము కార్పొరేషన్ స్థాపిస్తాం. ఇంకొక స్పెషల్ పర్మిషన్ వెహికల్ పెడుతున్నాం. వారికి అభ్యంతరం ఏమిటి? నాకు అర్థం కాలేదు. అదేదో తప్పు జరిగినట్లు. ఏదో చేయరాని పని చేసినట్లు. ఏదో నిబంధనను అతిక్రమించినట్లు.

(అంతరాయం)

విక్రమార్కగారూ.. వినండి. నేనేం విమర్శించడం లేదు. మీకు అభ్యంతరం ఏమిటి అని అడుగుతున్నాను. What is your pain there? Where there is no need for an objection. అది అర్థరహితంగా ప్రభుత్వమే తీసుకోవచ్చు కదా. ప్రభుత్వం తీసుకునే వెసులుబాటు ఉంది కదా. ప్రభుత్వం తీసుకునే చోట్ల ప్రభుత్వం తీసుకుంటుంది. ప్రభుత్వం డైరెక్టుగా తీసుకోలేనప్పుడు తప్పనిసరిగా ప్రభుత్వేతర సంస్థ అయిన కార్పొరేషన్ ద్వారా తీసుకుంటుంది. అది కూడా కేంద్ర చట్టాలకు, FRBM కు లోబడే. కాబట్టి ఆ పరిమితిలోనే ఉన్నాం.

అధ్యక్షా, వారి పార్టీ ప్రభుత్వాలు ఉన్న దగ్గర జిఎస్‌డిపిలో 26 శాతం మేర లోన్స్ ఉన్నాయి. 28 శాతం లోన్స్ ఉన్నాయి. మన పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో 28.5 శాతం, 29 శాతం లోన్స్ ఉన్నాయి. తెలంగాణ వచ్చినప్పటి నుండి, తెలంగాణ రాష్ట్రసమితి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి లెక్కవేసినా కూడా అన్ని లోన్స్ కలిపితే 21.25 శాతం లోన్స్ మాత్రమే ఉన్నాయి. Whereas, the permissible loan can go upto 25%. 25 శాతానికి పోయే ఆస్కారం ఉంది. మనం దానికి చాలా లోబడి 21.25 శాతంలోనే ఉన్నాం. మేము ఏదో రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి గంగపాలు చేయడం లేదు విక్రమార్కగారూ.. మీరు ఆందోళన చెందవద్దు. రాష్ట్రం మీద మీకన్నా ఎక్కువ కన్సర్న్ మాకు ఉంది. భవిష్యత్తు తరాల మీద అప్పు చేస్తున్నామంటున్నారు. మేము భవిష్యత్తు తరాలను బంగారం చేస్తున్నాం. అప్పులు చేయడం లేదు. అప్పు చేసి పప్పు కూడా తినడం లేదు. మేము తెచ్చిన అప్పులు మంచి నీళ్ల కోసం. ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఇస్తున్నాం. అటువంటి ఆలోచన ఎవరైనా చేశారా? ఈ విధంగా ఆలోచించే వాళ్లు ఈ దేశంలో ఎవరైనా ఉన్నారా? అధ్యక్షా, మేము చెపుతున్నాం. ఈ దేశంలో ఈ సంప్రదాయ పరమైన ఆలోచనా పద్ధతులు బద్దలు కావాలి. అవును, మేం నొక్కి చెబుతున్నాం. భగవంతుడు కావచ్చు, ప్రకృతి కావచ్చు భారతదేశానికి ఇచ్చినటువంటి నీళ్లు 70 వేల టిఎంసీలు. అంతర్జాతీయ నదులలో ఇంకా నాలుగైదు టిఎంసీల నీళ్లున్నాయి. నేపాల్, భూటాన్ నుండి వచ్చే నదులు-స్నో ఫాల్ వల్ల ఇంకొంక 1000 టిఎంసీల నీరు వస్తోంది. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కాని, భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కాని దారుణంగా విఫలమయ్యాయి. అధ్యక్షా, మొన్న చెప్పాను. మరల కూడా

చెపుతున్నాను. ఈ రెండు పార్టీల ప్రభుత్వాలు అవలంభించిన విధానాల వల్ల రెండు దశాబ్దాలైనా ఒక ట్రైబ్యునల్ తీర్పు లేదు. ప్రాజెక్టు ఎప్పటికి కడతారు?

2.30 మ. ట్రైబ్యునల్స్ ప్రాజెక్టులకి క్లియరెన్సులు ఎప్పటికి ఇస్తాయండీ? కాంగ్రెస్, బిజెపి రెండు ప్రభుత్వాలు కూడా చాలా దుర్మార్గమైన విధానాలు పెట్టారు. **Yes, as a responsible Chief Minister I am alleging it.** మన రాష్ట్రం తరఫున, మన సభ తరఫున ప్రధానమంత్రిగారికి మొన్ననే చెప్పాను. మా నిరసన కూడా తెలియజేసాము. నిన్నగాక మొన్న మా ఎం.పి.లు కూడా నిరసన తెలియజేసారు. **We are on record.** ఐదేళ్లవుతున్నా రిఫర్ చెయ్యరు. ఇరవై ఏళ్లు గడుస్తున్నా ట్రైబ్యునల్ తీర్పు రాదు. ట్రైబ్యునల్ తీర్పు వచ్చినా, సిడబ్ల్యుసి క్లియరెన్సులు, అనుమతులు, కథలు, కార్ఖానాలకు మరొక ఐదు, పదేళ్లు. ఎవడన్నా కోర్టుకి పోతే మరొక ఐదేళ్లు. అంటే తాత కడితే, నీళ్లు మనవడు తాగుతాడా? ఎన్ని తరాలు పోవాలి? 70 వేల టిఎంసిల నీళ్లు భగవంతుడు ఈ దేశానికి ఇస్తే మంచినీళ్లకు కరువు ఉంటుందా అధ్యక్షా? ప్రజలు దేశంలో మంచినీళ్లకు అలమటించాలా?

మొన్న శ్రీధర్‌బాబుగారు అన్నారు- ఎండాకాలం సమీపిస్తున్నది, నీటి ఎద్దడి తలెత్తబోతున్నది అని. అది గతంలో, మీ జమానాలో ఉంది. ఆ పరిస్థితి ఇప్పుడు ఉండదండీ. ఇప్పుడు భగీరథ వచ్చేసింది. భగీరథ కవర్‌కాని వన్ పర్సెంట్, హాఫ్ పర్సెంట్ ఉంటే చెప్పలేం కాని, ఆ పనులు కూడా యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. ఎండాకాలం వస్తే మంచినీళ్ల బాధలు గత చరిత్రండీ. ఇక మీదట ఉండవు. **Mission Bhagiratha will answer.** లాస్ట్ ఇయరే నీటి ఇబ్బంది లేదు, ఈ సంవత్సరం అసలే ఉండదు. ప్రతి నివాస గృహానికి ట్రీటెడ్ వాటర్ సప్లై జరుగుతుంది. అంతకు ముందు మంచినీళ్లే లేవా అన్నారు. ఉన్నాయి. ఎందుకు లేవు? వాళ్ల పరిపాలన సాక్షిగానే నల్గొండలో లక్షా యాభై వేల మంది నడుములు వంగిపోయినాయి. అప్పుడు ఉన్నది ఎవరి ప్రభుత్వం అధ్యక్షా? కేంద్రంలో కాంగ్రెస్, రాష్ట్రంలో కాంగ్రెస్. **Even** వాజ్‌పేయిగారు ప్రధానమంత్రిగా ఉండగా కూడా, సత్యనారాయణగారిని ఒక ఫ్లోరైడ్ బాధితుణ్ణి తీసుకువెళ్లి, ప్రధానమంత్రిగారి టేబుల్ మీద పడుకోబెట్టాము. కానీ వాళ్లు కనికరించలేదు. డబ్బులు ఇవ్వలేదు. అప్పుడు ప్రజాప్రతినిధులు ఒత్తిడి పెట్టగా, పెట్టగా ఒక ఏడెనిమిది వందల గ్రామాలకు నీళ్లు ఇవ్వాలని చెప్పి ఒక స్కీమ్ పెడితే, అది పాక్షికంగా అమలు జరిగింది. దాన్ని పూర్తిగా పరిష్కరించడం కొరకు మేము శాశ్వతంగా ఉండే వనరుల నుండి **19 intake wells** పెట్టి, **minimum brought down levels** అనే నిబంధన పెట్టి, జీ.ఓ.లు విడుదల చేశాము. ప్రతీ ఇంటికి ట్రీటెడ్ వాటర్ సప్లై ఉంటే ఏ సమస్యా ఉండదు. మనందరం ఈ రోజు బాటిల్స్‌లో నీళ్లు తాగుతున్నాము.

అమెరికా, యూరప్‌లో ఈ రోజు పరిస్థితి రివర్స్ అయిపోయింది. బాటిల్ వాటర్ తాగితే ఇబ్బందవుతున్నది, సర్ఫేస్ వాటర్ మాత్రమే తాగాలని నిర్ణయం తీసుకున్నారు. మన దగ్గర అటువంటి పథకమే తీసుకువచ్చాము. ఏప్రిల్ చివరినాటికి పూర్తయిపోతుంది. ప్రతి ఇంటికి నల్లా ఇచ్చి, ట్రీటెడ్ వాటర్ సప్లై చేసిన ఘనత ఇండియాలో ఇంకెక్కడన్నా ఉందా? అది మనకు గౌరవం కాదా? మీరేం కట్టలేదని మేం అన్నామాండి? మీ పీరియడ్‌లో, టిడిపి పీరియడ్‌లో కలిపి 16 వేల ట్యాంకులు ఉన్నాయి. మేము దానికి మరో 22 వేలు కలిపి, మొత్తం 38 వేల ఓవర్‌హెడ్ ట్యాంకులు ఈ నెలాఖరుకల్లా ఏర్పాటు చేయబోతున్నాము. మంచి టెక్నాలజీతో, ప్రతి ఇంటికి నీళ్లు వచ్చే విధంగా పెట్టాము. ప్రతీ ఇంటికి సమాన ప్రెషర్‌తో నీళ్లు వచ్చే విధంగా ఏర్పాటు చేసాము. ఒక మంచి, మోడర్న్ టెక్నాలజీతో పెట్టాం తప్ప, మాకు వేరే దురుద్దేశ్యం లేదు. అటువంటి పథకాన్ని కూడా విమర్శిస్తామంటే, నేను చెప్పగలిగేది ఏమీ లేదు.

వారు గ్రామజ్యోతి గురించి చెప్పారు. అది కూడా తప్పేనా అధ్యక్షా? ఆలోచన చేసే విధానంలో పాజిటివ్ థింకింగ్ ఉంటుంది, నెగెటివ్ థింకింగ్ ఉంటుంది. అన్ని నిధులు కలిపి ఇంతవుతుందని చెప్పాను తప్ప, వాస్తవానికి ఇంకా పెద్ద మొత్తమే ఉంటుంది. 14వ ఫైనాన్స్ కమీషన్ నిధుల ప్రకారం చెప్పాం. నేను చాలా స్పష్టంగా చెప్పాను- 14వ ఫైనాన్స్ కమీషన్ ఇంత ఇస్తున్నది, మేము స్టేట్ ఫైనాన్స్ కమీషన్ నుండి మళ్లీ అంతే మొత్తం జమ చేస్తున్నాము, రూ.1628 కోట్లు కేంద్ర ప్రభుత్వం, రూ.1628 కోట్లు రాష్ట్రప్రభుత్వం, ఇది కాకుండా వాళ్ల స్వంత నిధులు, నరేగా నిధులు, ఇవన్నీ కలిపి, ఒక బొకేగా చేసి, పిల్ఫరేజ్ లేకుండా, విలేజ్ అసిస్టెంట్ల విచక్షణకు వదిలేయకుండా, గ్రామ

పంచాయతీలకే సంపూర్ణంగా పెత్తనమిచ్చి, అలాగే మండల మరియు జిల్లా పరిషత్తులకే పూర్తిగా పెత్తనమిచ్చి, ప్రతి నయాపైసా ఎక్కడికక్కడే పాసయ్యే విధంగా మేం చెయ్యబోతున్నాము.

అది పనికిరాదని వారనుకుంటే అది వారి విజ్ఞత. మేము ఏమి చెయ్యలేం. నరేగా ఇప్పటివరకు ఫీల్డ్ అసిస్టెంట్ల చేతుల మీదగా నడిచింది. ఇక మీదట పూర్తి స్థాయిలో గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తులు మరియు జిల్లా పరిషత్తులు ఇన్‌వాల్వ్ అయ్యే విధంగా మేము చేస్తాము. మేము పాజిటివ్ దృక్పథంతో చెప్పాము తప్ప, మాకు నెగెటివిటీ లేదు.

అలాగే రుణాల విషయంలో వారు చెప్పింది పాత విషయమే. కొత్తది ఏమీ లేదు. రుణాల విషయంలో మనం పరిమితికి లోబడే ఉన్నాం. 25 శాతం వరకు మనకు ఆస్కారం ఉన్నా, 21.1/4 వరకే ఉపయోగించుకున్నాం. అంతకు మించి పోలేదు. మనకు కొత్త ఫిగర్స్ ఇంకా రావాలి. We are not lagging behind anywhere. విద్యారంగం విషయంలో వారు లెక్కలు చూసుకోవచ్చు. బ్రహ్మాండంగా 11.6 శాతం కేటాయింపులు చేసాము. ఇంకా పెంచాల్సిన అవసరం ఉంది. వారి సలహా పాటిస్తాం.

నేను ముగించేముందు ఒక మాట చెబుతాను. Of course, I have my own doubts. నిరక్షరాస్యత విషయంలో మనకొక మచ్చ మిగిలి ఉంది. మన దగ్గర నిరక్షరాస్యులు ఎక్కువ ఉన్నట్లు చెబుతున్నారు. అది ఎందుకు ఉందో, ఉన్నది. లెక్కలు తీయమని చెబుతున్నాం. బలహీనవర్గాల గృహ నిర్మాణ విషయంలో తమ ద్వారా, సభ ద్వారా, గౌరవ సభ్యులకు, తద్వారా ప్రజలకు కూడా నేను స్పష్టంగా తెలియజేస్తున్నాను. గతంలో చెప్పాను, ఇప్పుడూ చెబుతున్నాను. కాంగ్రెస్ పార్టీ కావచ్చు, తెలుగుదేశం పార్టీ కావచ్చు, ఈ రాష్ట్రంలో వాళ్లు నిర్మించామని చెబుతున్న ఇళ్ల సంఖ్య కరెక్టుగా లెక్కకడితే మేము అసలు ఇళ్లు కట్టే అవసరమే లేదు అధ్యక్షా. అంటే దాని అర్థమేమిటి? ఇళ్లు కాగితాల మీద కట్టారు. ఫీల్డ్‌లో లేవు. అసలు లేవని నేను అనను. ఉన్నాయి. కాని చాలావరకు మేసినారు. అవును అధ్యక్షా. ఊళ్ల పేర్లతో సహా వివరాలు ఉన్నాయి.

పరకాల నియోజకవర్గంలో వరికోలు అనే గ్రామంలో 600 ఇళ్లు కట్టినట్లు ఉంది. కాని అక్కడ ఒక్క ఇల్లు లేదు. బిల్లులు పెట్టి, తినేసారు. అట్ల చాలా ఉన్నాయి. స్టేషన్ ఘన్‌పూర్ దగ్గర ఇప్పగూడెం అనే గ్రామం ఉంది. 712 ఇళ్లు కట్టినట్లు కాగితాల మీద రికార్డు ఉంది. కాని ఇళ్లు లేవు. ఎక్కడికి పోయినాయో భగవంతుడికి ఎరుక. అందుకని మేము ఏమనుకుంటున్నామంటే– వందకు వంద శాతం పారదర్శకంగా చెయ్యాలి. అసలు ఈ విధంగా ఎన్ని ఇళ్లు కట్టాలి? కట్టుకుంటూ పోదామా? దానికో లెక్కా, పత్రం ఉండాలా, వద్దా? గ్రామ పంచాయతీలకు, గ్రామ కార్యదర్శులకు స్పష్టమైనా ఆదేశాలు ఇచ్చి, ఏ ఊరిలో ఇల్లు అవసరమున్న కుటుంబాలు ఎన్ని ఉన్నాయి, అందులో స్వంత జాగా కలిగిన వారు ఎవరు, లేని వారు ఎవరు? అని వారికో 15 రోజుల టైం పెట్టి, గ్రామాలలో లబ్ధిదారుల జాబితాలు తయారు చేయిస్తాము.

పంచాయతీ కార్యదర్శులు అవినీతికి పాల్పడకుండా, పైరవీలకు ఆస్కారం ఉండకుండా చూసేదానికి వాళ్లకు కన్సాలిడేటెడ్ శాలరీ పెట్టాం. అరాచకం తీసివేయాలని, వాళ్లకు మూడు సంవత్సరాల తరువాతనే ఉద్యోగం రెగ్యులరైజ్ అవుతుంది. మూడేళ్ల పాటు వాళ్లకు ప్రొబేషన్ ఉంటుంది. ఏ మాత్రం తప్పుచేసినా, హరిత హారం మొక్కలు 85 శాతం బతకకపోయినా, లెక్కలు సరిగా లేకపోయినా, కుల ధృవీకరణ పత్రాలు సరిగా ఇవ్వకపోయినా, ఒక పైసా అవినీతికి పాల్పడినా, వాళ్లకు ఉద్యోగం రెగ్యులరైజ్ కాదు. ఆ కఠినమైన నిబంధన లేకపోతే ఆశించిన ఫలితాలు రావు. మళ్లీ పాత పాటనే ఉంటుంది. అందుకే కఠినంగా అనిపించినప్పటికీ, చట్టం తెచ్చాము. ఒక్క పంచాయతీ సెక్రటరీలనే కాదు, చట్టం ఉల్లంఘిస్తే సర్పంచ్‌లకు కూడా చాలా తీవ్రమైన శిక్షనే ఉంది. విధులు, నిధులు ఏ విధంగానైతే ఉంటాయో, బాధ్యతలు కూడా ఆ విధంగానే ఉంటాయి. వాటిని విస్మరిస్తే ఎవరికైనా చట్టపరమైన చర్యలు తప్పవు.

రాష్ట్రంలో ఎన్ని ఇళ్ల అవసరం ఉంది, ఎన్ని ఇళ్లు కట్టాలి అనే వివరాలు పారదర్శకంగా ప్రతి ఊరి గ్రామపంచాయతీకి ఆ లిస్టు అంటిస్తాము. ఈ ఊరిలో ఇల్లు అవసరమున్న వారి జాబితా ఇది, ఈ నగరంలో ఇల్లు అవసరమున్న వారి జాబితా ఇది, అని ఇదమిద్ధంగా ఒక లెక్క తేలుస్తాం. దాని ప్రకారంగా మేము ముందుకు పోతామని మనవి చేస్తున్నాను.

భట్టి విక్రమార్కగారు ఏమీ రంధి పడవలసిన అవసరం లేదు. రూ.ఐదు వేల కోట్లు పెట్టాము. రాబోయే ప్రభుత్వం కేంద్రంలో ఏది ఉంటుందో వాళ్ల గృహ నిర్మాణ విధానం ఏ విధంగా ఉంటుందో దాని ప్రకారం అక్కడ నుండి కూడా ఒక మూడు,నాలుగువేల కోట్లు రాబడతాం. ఒక ఏడెనిమిది వేల కోట్ల రూపాయలతో పేద ప్రజలకు బ్రహ్మాండంగా ఇళ్లు నిర్మించే కార్యక్రమాన్ని కొనసాగిస్తామండీ. దానిలో ఎటువంటి అనుమానం అవసరం లేదని కూడా నేను మనవి చేస్తున్నాను.

ఎవరు ఎన్ని విమర్శలు చేసినా, మాకు ఒక కమిట్‌మెంట్ ఉంది. 1350 టిఎంసిల నీళ్లు కృష్ణా, గోదావరి నదులలో మన రాష్ట్ర వాటా ఏదైతే ఉందో, అందులో ప్రతి చుక్కని రాష్ట్ర రైతాంగానికి, పరిశ్రమల కోసం, రాష్ట్రతాగునీటి అవసరాల కోసం వాడతాం. దానికి సంబంధించి ఎవరు ఎన్ని ఆటంకాలు కల్పించినా, ఖచ్చితంగా ప్రాజెక్టుల నిర్మాణం కొనసాగిస్తామని నేను మనవి చేస్తున్నాను. అదే విధంగా ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో మేము నిజాయితీతో ముందుకు పోతున్నాము. ఊరికే డంబాచారానికి పోవడం లేదు. మేము ఒక్క ప్రాజెక్టుని టేకప్ చేయవలసి ఉంది. అధికారులకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చాము. ఈ సంవత్సరమే దానిని కూడా ప్రారంభించబోతున్నాము. వారి ప్రభుత్వ హయాంలో లోయర్ పెన్‌గంగ అనే పేరుతో 50 ఏళ్లు ప్రాజెక్టుని పెండింగ్‌లో పెట్టారు. మేము దాన్ని మార్చివేసాము. మహారాష్ట్రతో ఒప్పందం చేసుకున్నాం. మీరు ఒప్పందాల పేరిట ఐదు దశాబ్దాలు గడిపారు. కాని, మేము దాన్ని పూర్తిచెయ్యబోతున్నాము. మహారాష్ట్రను అంగీకరింపజేసి, ఒప్పందం కుదుర్చుకుని, ఏ నీళ్ల కోసమైతే ఆదిలాబాద్ ప్రజలు ఎదురుచూస్తున్నారో చనాఖా–కొరాటా ద్వారా త్వరలోనే నీళ్లు ఇవ్వబోతున్నాము. అక్కడి లోకల్ ప్రజలకు ఈ విషయం తెలుసు.

2.40 మ. అదే విధంగా తమ్మిడిహట్టి ప్రాజెక్టు ద్వారా ప్రస్తుత ఆసిఫాబాద్, ప్రస్తుత మంచిర్యాల పూర్వ ఆదిలాబాదులోని ఈశాన్య తూర్పు ప్రాంతాలకు, విక్రమార్కగారు ప్రస్తావించిన అంబేద్కర్ సృజన స్రవంతిలో 51వేల ఎకరాలని పెట్టారు. మేము రెండున్నర లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వబోతున్నాము. ప్రాజెక్టు రిపోర్టు సిద్ధమైంది. 48 మీటర్లకే లెవెల్స్ పర్మిట్ చేస్తున్నాయి. అక్కడ అవసరమైన 25 టి.ఎమ్.సి.ల లభ్యత ఉంది. ఆ 25 టి.ఎమ్.సి.లు తీసుకుంటాం. ఖచ్చితంగా రెండున్నర లక్షల ఎకరాలకు కాగజ్‌నగర్, ఆసిఫాబాదు, బెల్లంపలి, చెన్నూరు నియోజకవర్గాలకు ఆ నీళ్లు ఇస్తాము. ఇందులో ఎవరికీ ఎటువంటి అనుమానం లేదని మనవి చేస్తున్నాను. ఈ విధంగా సమగ్రంగా మనకు ఉన్న నీటి హక్కును వినియోగించుకోవడం, మంచినీళ్ల బాధను శాశ్వతంగా తీసేయడం, పేదరికం నిర్మూలన చేయడానికి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగించడానికి ఈ బడ్జెట్ పెట్టాము. కాబట్టి, గౌరవ సభ్యులు ఎటువంటి అనుమానాలు లేకుండా బడ్జెట్ పాస్ చేయాలని తమరి ద్వారా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, చాలా సంతోషం. ముఖ్యమంత్రి గారు సుదీర్ఘంగా చాలా అంశాలపై సందేహాలను నివృత్తి చేశారు. తమరి ద్వారా రెండు, మూడు అంశాలు వారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను.

మొదటిది, మిషన్ భగీరథ పథకానికి సంబంధించి ఇంటింటికి నీళ్లు ఇవ్వడానికి ఎవరూ విమర్శించరు. కానీ, ఆ పేరు మీద పనులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అనే అంశాన్ని వారి దృష్టికి తీసుకువచ్చాను. గతంలోని ఆర్.డబ్ల్యు.యస్ స్కీమ్ ద్వారా అనేక ప్రాంతాల్లో డ్రింకింగ్ వాటర్ రన్నింగ్ స్కీమ్స్‌ని కేవలం సమయంలోపు సప్లై చేయలేకపోవడం వల్లనో, వాటర్ డిస్ట్రిబ్యూషన్ కోసం పని చేసే ఉద్యోగులకు జీతాలు ఇవ్వకపోవడం వల్లనో, రన్నింగ్ స్కీమ్స్‌ను పెండింగ్‌లో పెట్టి త్రాగునీరు ఇవ్వకుండా ఆపిన విషయాలను కూడా వారు ఆర్.డబ్ల్యు.యస్. డిపార్ట్‌మెంటు వారి నుండి వివరాలను తెప్పించుకుని మాట్లాడాలని నేను కోరుతున్నాను. ఈ విషయాలను అనేక సందర్భాల్లో ఇ.ఎన్.సి. గారి దృష్టికి కూడా తీసుకువచ్చాము.

ప్రస్తుతం ఉన్న నిధులను కేవలం మిషన్ భగీరథ పథకం కోసం ఆపే కార్యక్రమం చేపడుతున్నారనే అభిప్రాయం ఉంది. ఆ విధంగా జరగకుండా చూడాలని కోరుతున్నాను. మా ఖమ్మం జిల్లాకు సంబంధించి రుద్రమ కోట అంశం ఒకటి ఉంది. పోలవరం ప్రాజెక్టు వస్తే ఆనాడు వాళ్లు పెట్టిన పాయింట్ ముంపుకు గురయ్యే అవకాశం ఉందని అంటున్నారు. నేను కూడా అందుకు ఏకీభవిస్తున్నాను. కాకపోతే దాంట్లో నేను

కూడా పాలుపంచుకున్నాను. పోలవరం కడితే ముంపుకు గురయ్యే ప్రాంతం ఉన్నప్పుడు ఒక హెడ్, ఒకవేళ పోలవరం రియాలిటీకి కాకపోతే ఇంకొక హెడ్, ఈ విధంగా రెండు పాయింట్లను అక్కడ గుర్తించారు. ఆ రెండు పాయింట్లను గుర్తించడం వలన పోలవరం వస్తుందనే ఆలోచనతోనే, ఆ పర్టిక్యులర్ పార్ట్ వరకు వదిలేసి మిగతా ప్రాంతమంతా పని ముగించేశారు. ఈరోజు పోలవరం రియాలిటీకి వచ్చినప్పుడు, రియాలిటీ అయిపోయిన తరువాత ముంపుకు గురైతే కూడా హెడ్స్ ఎక్కడ కట్టాలని స్థలాన్ని ఆరోజు కేటాయించారు. ఆ స్థలాన్ని వాడుకోవడం వలన ఈ రాష్ట్రానికి ఉండే ప్రయోజనాలను కూడా మీ ద్వారా వారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను.

అక్కడ శబరి అనే నది ఒకటి వచ్చి కలుస్తుంది. 12 మాసాలూ 4 టి.యమ్.సి.ల నీళ్లు పారుతూ ఉంటాయి. మీరు ఆ పాయింట్‌ను వాడుకోవడం వలన ఒక్కొక్కప్పుడు గోదావరిలో నీళ్లు లేకపోయినప్పటికీ, శబరి నది ద్వారా వచ్చే నీళ్లు మన ప్రాంతానికి ఉపయోగపడే విధంగా ఉంటాయి. దయచేసి ఆ పాయింట్‌ను కోల్పోవద్దని, ఈ రాష్ట్రానికి ఉన్నటువంటి హక్కు కాబట్టి, వదులుకోవద్దని మీ ద్వారా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. అది వేరే రాష్ట్రానికి పోయిందని వారు అనవచ్చు. వేరే రాష్ట్రంలోకి పోయినప్పటికీ, అప్పటికే మొదలు పెట్టిన ప్రాజెక్టులేమైనా ఉంటే నాకు కరెక్టుగా గుర్తులేదు. కంటిన్యూ చేసుకోవచ్చని విభజన చట్టంలోని సెక్షన్ 68 లేక 69 ప్రకారం పేజీలో ఉంది.

రెండవది, దుమ్ముగూడెం దగ్గర సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి మనకు వచ్చేది రెండు లక్షల ఎకరాలే అయితే మేము ఎనిమిది లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తుంటే వద్దంటారా అని అడుగుతున్నారు. మేము వద్దని అనడం లేదు. ఎనిమిది లక్షల ఎకరాలకూ నీళ్లు రావాలి, ఆల్‌రెడీ మొదలు పెట్టిన దుమ్ముగూడెం రాజీవ్‌సాగర్ ప్రాజెక్టుకు కేవలం ఐదు వందల కోట్ల రూపాయల అరకొర నిధులతో దాదాపు రెండు లక్షల నీళ్లు అయిపోయాయి. దానిని ముగించుకుని ఇది కూడా చేసుకోవచ్చని చెబుతున్నాము. దాని వలన నిధుల ప్రయోజనం ఉంటూ, అదనంగా ఇంకొక ప్రాజెక్టు కూడా తెచ్చుకోడానికి అవకాశం ఉంటుంది. ఆ రకంగా చేయమని చెప్పాను. అది చేయకుండా మీరు పెంచేసి ఇదొద్దా, అదొద్దా అని అంటే దానికి నా వద్ద సమాధానం లేదు.

కోర్టుకు వెళ్లిన వారి గురించి మాట్లాడారు. దానితోబాటు నేను ఇంకొక విషయం కూడా వారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఫారెస్ట్ రైట్స్ యాక్ట్‌కి సంబంధించి గతంలో ఈ యాక్ట్ ప్రకారం అడవిలో ఉన్న బిడ్డలకు పట్టాలు ఇచ్చిన భూములకు సంబంధించి, ఇప్పటికే కొంత మంది ట్రెంచ్ కొడుతున్నారు. రెవెన్యూ మరియు అటవీ శాఖలు గుర్తించి, పట్టాలు ఇచ్చిన భూములను అనేక సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న వారి వద్ద నుండి భూములను తీసుకోవడం అనేది సరైనది కాదు. దానికి ట్రెంచ్ కొట్టడం కూడా సరైంది కాదు. మళ్లీ రివ్యూ చేసే వరకు ట్రెంచ్ కొట్టొద్దని, ఆ చట్ట ప్రకారం పట్టాలున్న వారు సాగు చేసుకునే విధంగా ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

(బెల్)

మీరు బెల్ కొడుతూ ఉన్నారు. తమరు అనుమతి ఇస్తే, అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు గురించి కూడా నేను చెప్పదలచుకున్నాను.

కోర్టుకు వెళ్లిన సత్యన్నారాయణ రెడ్డి అనే ఆయన పిటీషన్ ఫైల్ చేసే సమయంలో వారు టి.ఆర్.ఎస్. పార్టీలో ఉన్నారు. వారి సతీమణి చేవెళ్ల జెడ్.పి.టి.సి.గా టి.ఆర్.ఎస్. పార్టీలోనే ఉన్నట్టుగా మాకు సమాచారం ఉంది. ఇది మాకు సంబంధించిన అంశం కాదు. అదే విధంగా ముఖ్యమంత్రి గారు ప్రజెంటేషన్ ఇచ్చినప్పుడు, ఇక్కడ ఉన్న కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఎందుకు వాకౌట్ చేసి వెళ్లిపోయారో ఇప్పటికీ నాకు అర్థం కాలేదన్నారు. మీ ద్వారా తప్పనిసరిగా వారి దృష్టికి తీసుకురావాలి. అప్పుడు వారి దృష్టికి వచ్చిందో లేదో నాకు తెలియదు. అప్పటి సభాపతి గారి వద్దకు నేనే స్వయంగా వెళ్లి ఒక లేఖ ఇచ్చాను. గౌరవ ముఖ్యమంత్రి గారు మాకు అర్థం కావడం కోసం చక్కటి ప్రజెంటేషన్ ఇస్తున్నారు. మౌఖికంగా చెప్తే అర్థం కాదు కాబట్టి, మ్యాప్ ద్వారా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్నారు. అది కరెక్టుగా ఉందో లేదో చెప్పడానికి మాకు కూడా అదే రకమైన అవకాశం శాసనసభలో ఇవ్వండి. అప్పుడు మేము వారు చెప్పిన అంశాలను వింటాము. మేము కూడా ప్రజెంటేషన్ ద్వారా కొన్ని అంశాలను తెలిపేందుకు

అనుమతినిమ్మని ఒక లేఖను సభాపతిగారికి సమర్పించడం జరిగింది. ఈ విషయం ఆన్ రికార్డ్ ఉంది. నేనే స్వయంగా సంతకం చేసి ఇచ్చాను.

కానీ, అప్పటి సభాపతిగారు నిరాకరించారు. వారికి అవకాశం ఇచ్చిన విధంగా మాకు కూడా అవకాశం ఇవ్వకపోతే మేము ప్రభుత్వానికి ఏ విధంగా అర్థమయ్యే విధంగా చెప్పగలం?

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

శ్రీ కె. చంద్రశేఖర రావు:- అధ్యక్షా, Once again, he is totally misleading the House. నేను కూడా అదే శాసనసభలో ఉన్నాను కదా. ప్రెజెంటేషన్ ఇచ్చిందే నేను. మీరు చెప్పిందేమంటే – చాలా పెద్ద సాంకేతిక కారణాలు ఉన్నాయి, ఈ శాసనసభ హాల్‌లో పెట్టొద్దండి, పైన కమిటి హాల్‌లో పెట్టమనండని చెప్పారు. పన్ను ఊడగొట్టుకోడానికి ఏ రాయైతే ఏముంది? ఏ హాలైతే ఏమిటి, పనికిమాలిన వితండ వాదం పెట్టి, లిట్రల్లీ చెప్పాలంటే, నేనంటే బాగుండదని అనలేదు. ఇప్పుడు కూడా వారు చెప్తున్న రుద్రమ కోట ఎక్కడ? శబరి ఎక్కడ? శబరికి నీళ్లుంటాయని మీరు చెప్తున్నారు. సభను ఇంత మిస్‌లీడ్ చేయవచ్చునా? మీకు పరిజ్ఞానం లేదని అనుకోవాలా? ఇంకేమనుకోవాలి? శబరి ఎక్కడ ఉంటుందండి? శబరి నీళ్లు అసలు మనకు ఉంటాయా?

2.50 మ. ఈ రోజు కాదు, ముందు కూడా శబరి నది మన ప్రాంతం దాటుకొని పోయి ఆంధ్ర కలిసే చోటనే గోదావరి నదిలో కలుస్తుంది. అసలు ఆ నీళ్లకు మనకు సంబంధం లేదు. మీరు అసలు భౌగోళిక పరిజ్ఞానం లేకుండా మాట్లాడితే ఎలా? ఎక్కడ రుద్రమ కోట? ఎక్కడ శబరి? పాపికొండలకు కొద్దిగ పక్కనే శబరి నది వచ్చి కలుస్తుంది. దాని లెంగ్త్ కూడా నాకు తెలుసు. ఏది పడితే అది మాట్లావచ్చు, చెప్పవచ్చు అని మీరు అనుకుంటున్నారు. మీకు అవగాహన లేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎట్లా?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- సార్, ఆ నది గోదావరి నది వద్దకు వచ్చి పోలవరం దగ్గర కలుస్తుంది. నేను లాంచ్‌లో అక్కడకు వెళ్లి చూసివచ్చాను. దయచేసి ముఖ్యమంత్రిగారు పర్మిట్ చేస్తే నేను తీసుకెళ్లి చూపిస్తాను.

SRI K. CHANDRASHEKAR RAO:- I am sorry to say. గోదావరిలో పాపికొండల మధ్యలో ఒక స్ట్రెచ్ ఉంటుంది. ఆ స్ట్రెచ్ కరెక్ట్‌గా దూరం ఎంత ఉంటుందో నాకు తెలియదు. Exactly పాపికొండలు ప్రారంభమైన తర్వాత ఇవతల ప్రక్కకు శబరి నది కలుస్తుంది. పోలవరం అవతలి ప్రక్కకు ఉంటుంది. పోలవరంలో కలుస్తుందని చెబితే ఎట్లా?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- సార్, వారు అలా చెబితే నేను ఏమి చేయలేను. నేను ఆ రుద్రమ కోట పాయింట్ దగ్గరకు వెళ్లాను, పోలవరం, గోదావరి శబరి సంగమం దగ్గరకు కూడా వెళ్లి చూశాను. వారు దయచేసి మళ్లీ వెరిఫై చేసుకోవచ్చు. రెండవ అంశం, నేను అఫీషియల్‌గా స్పీకర్‌గారికి లెటర్ ఇచ్చాను. రికార్డుల్లో ఉంటుంది. కావాలంటే వెరిఫై చేసుకోవచ్చు. ఇక్కడే వారు ఇచ్చిన ప్రజెంటేషన్ దగ్గరే మేమూ ప్రజెంటేషన్ చేస్తాము, మమ్మల్ని అనుమతించమని అడిగాము. It is on record. మీరు కావాలంటే స్పీకర్‌గారి ఛాంబర్‌లో ఆ లెటర్ కూడా వెరిఫై చేసుకోవచ్చు.

جناب سید احمد پاشاہ قادری (JANAB SYED AHMED PASHA QUADRI): جناب اسپیکر صاحب! میرے چند مسائل تھے جن میں سے ایک راشن کارڈوں کا بھی مسئلہ تھا۔ راشن کارڈ بہت ضروری ہے کیونکہ لوگوں کو راشن کارڈ کے ذریعہ مختلف اسکیموں سے فائدہ اٹھانے کا موقع ملتا ہے۔ میں سی ایم صاحب کو یاد دلانا چاہتا ہوں کہ انہوں نے اپنے جواب میں ان مسائل کے بارے میں کچھ نہیں کہا۔

جناب کے۔ چندرا شیکھر راؤ (SRI K. CHANDRASHEKAR RAO): اسپیکر صاحب! پاشاہ قادری صاحب نے جو باتیں کہی ہیں، ان کی تقریر کے دوران میں کچھ وقت تھا اور کچھ وقت نہیں تھا۔ ہوم منسٹر صاحب نے ان باتوں کو نوٹ کر لیا ہے۔ ہم ضرور ان چیزوں پر غور کریں گے اور آپ کو بلا کر بات بھی کریں گے۔ ان مسائل کے حل کے لئے حکومت پوری کوشش کرے گی۔ میں آپ کو اس کا یقین دلاتا ہوں۔

అధ్యక్షా, భట్టివిక్రమార్కగారు పోడు భూముల విషయంలో మంచి సూచన, సలహా ఇచ్చారు. గతంలో గిరిజన శాసనసభ్యులు నా వద్దకు వచ్చి అడిగినప్పుడు నేను అంగీకరించాను. ఈ ట్రెంచ్‌లు ఏదైతే ఇప్పుడు కొడుతున్నారో, ఈ సమస్య పరిష్కారం అయ్యేదాక ఆపమని చెబుతాము. ట్రెంచ్‌లు తవ్వేదాన్ని బంద్ చేపిస్తాము. వాళ్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తాము.

రెండవది ప్రజెంటేషన్ విషయంలో నేను మాటిమాటికి మాట్లాడదలచుకోలేదు. ప్రజలే తీర్పు చెప్పారు. అయిపోయింది. ప్రజలు బయట చాలా వేరుగా కూడా మాట్లాడారు. వాటిని నేను చెప్పదలచుకోలేదు. నా స్థాయికి కూడా పనికిరాదు. వాళ్లు ఎందుకు వెళ్లిపోయారంటే, ఇప్పటికీ అర్థం కాక చాలా జోకులు కూడా ప్రజలు మాట్లాడుకున్నారు. ఇందాక వారు శబరి నది గురించి చెప్పినట్లే కథ ఉన్నది. రుద్రమకోటకు పైన కలిసేది కిన్నెరసాని, శబరి నది కాదు. కిన్నెరసాని క్రింద రుద్రమకోట ఉంటుంది. ఆ క్రింద చాలా దూరంలో శబరి నది ఉంటుంది.

ఉన్న స్కీములు భగీరథకోసం ఆపారని విక్రమార్కగారు అన్నారు. అది తప్పు. ఎందుకంటే, ఏ అధికారులను మీరు అడిగారో, ఏమి చెప్పారో కానీ, అప్పుడున్న స్కీమ్ ఏదైతే ఉన్నదో వీరి కాలంలో కానీ, తెలుగుదేశం హయాంలో కానీ జరిగిందంతా ఒక సమగ్రమైన మంచి నీటి సరఫరా వ్యవస్థ కాదు. మొన్న శ్రీధర్‌బాబు గారు అంతకు ముందు మంచి నీళ్లే లేనట్లు చెబుతున్నారని అన్నారు. లేవు అని కాదు, అరకొరగా ఉన్నాయి తప్ప సరిపోయేట్లు లేవు. ఇన్ని వేల కోట్ల రూపాయలు పెట్టి లక్షా యాభై వేల కిలోమీటర్ల పైపులైన్లు వేసి ఇస్తున్నాము కాబట్టి రాబోయే 30,40 సంవత్సరాల కోసం ఉద్దేశించిన 3,4 దశాబ్దాల కోసం పెట్టింది కాబట్టి, అందులో అన్నీ రకాలుగా కేర్ తీసుకున్నాము. అంతకు ముందు 10ఎల్‌పిసిడి, 30 ఎల్‌పిసిడి, 40 ఎల్‌పిసిడి per head ఉండేది. బోర్ ఎండిపోతే అసలే లేకుండా ఉండేది. ఇప్పుడు ఆ విధంగా కాదు. ఖచ్చితంగా గ్రామాల్లో వంద ఎల్‌పిసిడి వస్తుంది. ఒక వ్యక్తికి వంద లీటర్లు నీళ్లు వస్తాయి. మున్సిపాలిటీల్లో135 లీటర్లు పర్ హెడ్ వస్తుంది. మున్సిపల్ కార్పోరేషన్ అయినా హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, రామగుండం, నిజామాబాద్, కరీంనగర్‌లో150ఎల్‌పిసిడి పర్ హెడ్ వస్తుంది. వంద లీటర్లు చిన్న గ్రామం ఉన్నా వస్తుంది. గతంలో ఉన్న ఆర్‌డబ్ల్యూఎస్‌కు దీనికి పోలిక, పొంతన లేదు. ఇది పక్కాగా వస్తుంది. గతంలో ఎండాకాలం నీళ్లు రాకపోవడం వల్ల ట్యాంకర్లు పెట్టేవాళ్లము, బోర్లు వేసేవాళ్లము. చాలా ఇబ్బందులు పడ్డాము.

వారన్నట్లు మిషన్ భగీరథ యొక్క భారాన్ని మేము గ్రామాల మీద వేయదలచుకోలేదు. గ్రామ పంచాయితీల మీద అసలే వేయదలచుకోలేదు. ఈ స్కీమ్ ఎటువంటింది అంటే, వేరే వారి నియోజకవర్గం కాకుండా, నా నియోజకవర్గం గురించి చెబుతాను. ఎక్కడో ఎల్లంపల్లిలో గోదావరిలో వంద డెబ్బై, వంద ఎనభై కిలోమీటర్ల అవతల ఇన్‌టేక్‌వెల్ ఉంటుంది. అక్కడ నుంచి వంద కిలోమీటర్లు వచ్చి సిద్ధిపేట ప్రాంతంలోని మల్లారం అనే ఊరి వద్ద దాని ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఉంటుంది. అక్కడ నుంచి మళ్లీ 70, 80కిలోమీటర్లు వచ్చి కోమటిబండ వద్ద టాప్ హైట్‌కు వెళ్లి, అక్కడ నుంచి సభ్యులు రామలింగారెడ్డిగారి నియోజకవర్గం, నా నియోజకవర్గం, హరీష్‌రావు గారి నియోజకవర్గం, భువనగిరి, ఆలేరు, జనగామ నియోజకవర్గం, దయాకర్‌రావు గారి నియోజకవర్గంలో అనేకమైన వందలాది గ్రామాలకు నీళ్లు వెళతాయి. The very design of the scheme is - యాంటి సైకిల్ తక్కువ స్ట్రెచ్ ఉంటుంది. గ్రావిటీలో ఎక్కువగా ఉంటుంది. అందుకే ఇది long lasting scheme. ఇది చాలా కాలం అద్భుతంగా పని చేసే స్కీమ్. నాకు అనుభవం ఉంది కాబట్టి అది కూడా నేనే డిజైన్ చేయించాను. సిద్ధిపేటలో నేనే ఎనభై కోట్లతో తెచ్చుకున్నాను కాబట్టి, ఆ స్కీమ్ అక్కడ బాగా సక్సెస్ అయింది. వారు కూడా మొన్న ఎన్నికల సమయంలో తిరిగారు. మీరు హెలికాప్టర్‌లో ఎక్కడ చూసినా మీకు గుట్టల మీద ట్యాంకులు కనపడుతుంటాయి. ఏ పల్లెల్లోనైనా, లంబాడీ తండాలోనైనా, గిరిజన గూడెంలోనైనా పంపు ఉండదు, సంపు ఉండదు, పంపు కాలిపోయే బాధ ఉండదు. Straight away, గ్రామాల్లో ఉండే ఓవర్‌హెడ్ రిజర్వాయర్లలో టాప్ హైట్‌లో ఉన్న ఓహెచ్‌ఎస్‌ఆర్ నుంచి నీళ్లు వస్తాయి. ఉదాహరణకు నా నియోజకవర్గంలోని ఎర్రవెల్లి అనే గ్రామంలో ఎన్నికలకు ముందు వెంకటరామిరెడ్డి అనే కలెక్టర్‌గారు ఉండేవారు. ఆయన మంచి వర్కర్. ఆయన ఓహెచ్‌ఎస్‌ఆర్ నుంచి కొత్త డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లను కట్టించడం జరిగింది. ప్రతి ఇంటి మీద ఒక సిన్‌టెక్స్ ట్యాంక్ పెట్టించారు. అది ఓహెచ్‌ఎస్‌ఆర్ కోమటిబండ నుంచి నిండుతుంది. ఊర్లో ఉన్న ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంక్ నుంచి అన్ని ట్యాంక్‌లు నిండుతాయి. చిన్న గ్రామానికి కూడా 24గంటల నీటిసరఫరా ఉన్నది. రాబోయే రోజుల్లో కొంత ఎకనమైజ్ చేస్తే, ఇంత మంచి స్కీమ్ ద్వారా ఎక్కువ నీటిని తెస్తున్నాము కాబట్టి ఎందుకు 24 గంటలు మనం లభింపచేయకూడదనే విషయాన్ని ఆలోచించి యాస్కీలో చారీగారని డ్రింకింగ్ వాటర్ నిపుణులు ఉన్నారు. ఈ

విషయాన్ని వారికి అప్పగించాము. వారు స్టడీ చేస్తున్నారు. ఇటువంటి మంచి లక్షణాలతో ఉండే ప్రాజెక్టును పెట్టాము తప్ప దురుద్దేశంతో కాదు. మీరు ఒక సలహా ఇచ్చారు. ఆర్‌డబ్ల్యూఎస్ మిషన్ భగీరథ మొత్తం మెర్జ్ చేసి ఒకటే డిపార్ట్‌మెంట్‌గా పెట్టమని చెప్పాము. అందులో ఏదైనా టెక్నికాలిటీ ఉండి, కొద్దిమందికి శాలరీలు రాలేదని మీరు చెబుతున్నారు. వెంటనే సంబంధిత సెక్రటరీగారికి మేము ఆదేశం ఇస్తాము. ఇఎన్‌సి కృపాకర్‌రెడ్డి గారికి కూడా చెబుతాము. ఉద్యోగులకు ఇబ్బంది లేకుండా చూస్తామని మనవి చేస్తున్నాను. ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బందికి జీతాల విషయంలో ఇబ్బంది రానివ్వము.

నదుల పాయింట్ల సంగతి వదిలేస్తే, నేను చేపట్టిన సీతారామ ప్రాజెక్టు వంద శాతం ఖమ్మం జిల్లా నాగార్జునసాగర్ ఆయకట్టును కూడా పరిరక్షిస్తూ, సాగర్ నీళ్లకోసం ఎదురుచూడకుండా దాన్ని కూడా సంపూర్ణంగా రక్షించుకుంటూ మొత్తం కలిసి పదిలక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే డిజైన్డ్ ప్రాజెక్టు అది, దాన్ని అందరూ స్వాగతించాలి. ఖమ్మం శాసనసభ్యులు గర్వపడాలి. వందశాతం పదిలక్షల ఎకరాలకు నీళ్లు ఎట్టి పరిస్థితుల్లో రెండు సంవత్సరాల్లో ఇచ్చి భట్టిగారిని కూడా నా వెంట హెలికాప్టర్‌తీసుకొని వెళ్లి చూపిస్తానని హామీ ఇస్తున్నాను.

MR. SPEAKER:- L.A.bill number 3 of 2019 ...

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- సార్, నన్ను కూడా తీసుకెళ్తానన్నందుకు ముఖ్యమంత్రిగారికి మీ ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. I welcome him, sir. ఖమ్మం జిల్లాకు రావాలి. అక్కడ గతంలో పెట్టిన పాయింట్లను వారు చూడాలి. వాటిని చూసిన తర్వాత అవి ఫీజిబులిటి లేకపోతే వారు చెప్పిన నిర్ణయానికి నేను ఒప్పుకుంటాను. కనీసం వచ్చి చూడాలని వారిని కోరుతున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర రావు:- అధ్యక్షా, మునిగిపోయినా దాని గురించి చెబితే ఏమి లాభం. ఆ పాయింట్ కాకుండా .... వినండి విక్రమార్క గారు.......

3.00 మ. వారు వార్తా పత్రికల్లో చదివి ఉంటారు. లైడార్ సర్వే చేశాం సార్. అంక్షాశాలు, రేఖాంశాలు మధ్యలో ఉండే నిడివిలు, కొలతలు, మంచి, చెడ్డలను... ఈ విషయాలు ఉత్తమ్‌కుమార్ గారికి బాగా అర్థమవుతాయి. డిఫెన్స్ డిపార్ట్‌మెంట్ వారిని ఒక నెల రోజులు కాళ్లు పట్టుకున్నంత పనిచేసి, ఆ పర్మిషన్ తీసుకొచ్చాం. ఆర్మీ వాళ్లే వాడతారు తప్ప, వేరే వారికి ఇవ్వరు. డబ్బు పోతే పోయిందని లైడార్ సర్వే చేయించాం. వారు అన్నట్లే పంచాయితీలో ఆ స్పాట్ అవన్నీ వస్తాయని, ఇబ్బందులు ఉంటాయని చేశాం. వారు చెబుతున్నటువంటి రుద్రమకోట ప్రాజెక్టు మునిగిపోయింది. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే 30 మీటర్ల నీటి అడుగున ఉంటుంది. 365 రోజులు అదే పరిస్థితి ఉంటుంది. ఇక్కడ పాయింట్ అది కాదండి. అది ఫీజిబుల్ కాదు. అది పోను, ఇంకా ఎక్కువ భూమి కూడా వారు తీసుకున్నారు. అవసరం లేనివి కూడా లాక్కున్నారు. సరే మాట్లాడినాం. ఒక్క భద్రాచలం టౌన్ మినహాయించి మొత్తం లాక్కున్నారు. అసలు వారికి అవసరమే లేదు. నేను అక్కడి ముఖ్యమంత్రి గారితో మాట్లాడాను. ఆయన మొన్నటిదాకా మంచిది, చేసుకుందామని అన్నారు. ఇప్పుడేమో రోజు నన్ను నిందిస్తూ ఉన్నాడు. అప్పటిదాకా ఆయన నరేంద్రమోడీ గారితో సోపతిలో ఉండే, ఈ మధ్య నీళ్ల సోపతి పట్టిండు. అప్పటి నుండి ప్రతిరోజు నన్ను తిడుతుండు అధ్యక్షా. కాబట్టి దానికి మేము మీమాంసకు పోకుండా, నేను సభ్యులు భట్టి విక్రమార్క గారికి హామీ ఏమిస్తున్నానంటే... అల్టిమేట్‌గా అది రుద్రమకోటనా, ఇంకో కోటనా కాదు, దుమ్ముగూడెం కూడా మనకు లైవ్ పాయింట్. అద్భుతమైనటువంటి జీవనది అది. మన వాగులన్నీ కూడా అక్కడే కలుస్తాయి. పాయింట్ గురించి అసలు ఫికర్ చేయకండి అందులో ఎక్స్‌పర్ట్ నేను. కాబట్టి 10 లక్షల ఎకరాలకు నాగార్జునసాగర్ ఆయకట్టు కలిపి, మా కమిట్‌మెంట్ within 2- 2 ½ years to go - 10 లక్షల ఎకరాలకు నీళ్లు పారించి, వారు రాకున్నా సరే, బలవంత పెట్టైనా సరే, తీసుకెళ్లి చూపించే బాధ్యత నేను తీసుకుంటున్నాను. This is my promise to Sri Vikramarka garu. Sir, now let us pass the budget.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- వారు పిలిస్తే నేను వచ్చేస్తాను, అందులో బలవంతమేమి లేదు. Let us be sportive. నేను రాష్ట్ర ప్రయోజనాల గురించి చెబుతున్నాను, నా కోసం ఏమి చెప్పడం లేదు. గతంలో గాని, ఎన్నికల సందర్భంలో గాని పదవి విరమణ కాల పరిమితి పెంపు గురించి, పిఆర్‌సి, ఐఆర్ గురించి గాని ఉద్యోగస్తులకు చాలా హామీలిచ్చారు. దాని గురించి ఈ సభ ద్వారా తెలియజేస్తే బాగుంటుందని నేను

కోరుతున్నాను. మళ్లీ ఒకసారి వారికి నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. నేను అవసరం లేదు, వారైనా ఒకసారి కోట గురించి మ్యాప్ తెప్పించుకొని చూడాలని కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు:- అధ్యక్షా, నేను లైడార్ సర్వే గురించి చెప్పిన తర్వాత మళ్లీ మ్యాప్ చూడమంటే నేను ఏమి చేయాలో నాకు అర్థం కావడం లేదు. సరే, నేను ఆర్గ్యూ చేయదలచుకోలేదు. వారి విజ్ఞతకే వదిలి వేస్తున్నాను. వారికి ఉన్నంత పరిజ్ఞానం నాకు లేకపోవచ్చు. 10 లక్షల ఎకరాలకు నీరందించే పరిజ్ఞానం ఉంది, ఇచ్చి తీరుతాం.

రెండవది, ఉద్యోగస్తులకు సంబంధించి- I am very proud to inform the Hon'ble House that the highest salary paid employees in India are our Telangana State employees. చరిత్రలో ఎప్పుడూ వారి ప్రభుత్వం ఉన్నప్పుడు గాని, టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడు గాని, ఏ ప్రభుత్వం కూడా ఇవ్వనటువంటి 42, 43 శాతం వరకు జీతాలు పెంచిన ఘనత మా ప్రభుత్వానిదే. అధ్యక్షా! వాళ్ల చేసిన సమ్మె రోజులు తీసేశాం, జీతాలు చెల్లించాం, ఎన్ని సదుపాయాలు చేయాలో అవన్నీ చేశాం.

అదే కాకుండా తెలంగాణ ఉద్యమంలో వారు కూడా పాల్గొన్నారు కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక స్పెషల్ ఇంక్రిమెంట్ కూడా ఇచ్చింది. తప్పకుండా వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది. సబబు అయినటువంటిది వారికి ఇస్తాం. రిటైర్‌మెంట్ వయస్సు పెంపు గురించి వారు అడిగారు. ఎప్పుడు కట్ ఆఫ్ డేట్ అనేది మాకు వెసులుబాటు ఉంది. సభ్యులు భట్టి విక్రమార్క గారు, ఎన్నికల హామీలో చెప్పినట్లుగా నెరవేర్చడానికి ఈ ఐదు సంవత్సరాలు సమయం ఉంది. ఎప్పటి నుంచి ప్రారంభించాలి, ఎప్పటి నుంచి ఇవ్వాలనేది ఆర్థికాంశాలతో, పెన్షన్‌లతో కూడుకొని ఉంటుంది. లెక్కలు బేరీజు వేయమని ఆర్థిక శాఖ మంత్రి గారికి చెప్పాము. ఎప్పటి నుండి అయితే ఎవరికి ఇబ్బంది కలుగకుండా ఉంటుందో, వాళ్లసంక్షేమం చేసే అవకాశం ఉంటుందో.... మేము నిన్న మొన్ననే వచ్చాం అధ్యక్షా. కోడ్ మీద కోడ్ వస్తూ ఉంది, ఎలక్షన్ మీద ఎలక్షన్ వస్తా ఉంది. ఇప్పుడు వారు అడిగింది ఏమైనా చెప్పుదామంటే, మా నెత్తిన కోడ్ పడ్డది. జూన్ తర్వాత ఈ విషయాలన్నీ జరగవలసిందే. ఎవరికి ఇవ్వాలి, ఎవరికి ఇవ్వకూడదనే దానిమీద చర్చ జరగవలసిందే. ఆ ప్రకారంగా ఉద్యోగుల సంక్షేమానికి తప్పకుండా కట్టుబడి ఉంటాం.

MR.SPEAKER:- The question is:

"That the Telangana Appropriation (Vote on Account) (L.A. BILL No.3 of 2019), Bill, 2019, be taken into consideration"

(PAUSE)

The motion was carried and the Bill was considered.

Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title:

MR. SPEAKER:- The question is:

"That Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clause 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER:- I shall now request the Hon'ble Chief Minister to move the motion for passing the Bill.

SRI K. CHANDRASHEKAR RAO:- Speaker Sir, with your permission, I beg to move:

"That the Telangana Appropriation (Vote on Account) (L.A. BILL No.3 of 2019), Bill, 2019, be passed."

MR.SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Appropriation (Vote on Account) (L.A. BILL No.3 of 2019), Bill, 2019, be passed."

(PAUSE)

The motion was carried and the Bill was passed.

MR.SPEAKER:- Now. The question is:

"That the Telangana Appropriation Bill, 2019 (L.A. BILL NO.4 OF 2019) be taken into consideration"

(PAUSE)

The motion was carried and the Bill was considered.

Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title:

MR. SPEAKER:- The question is:

"That Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clause 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER:- I shall now request the Hon'ble Chief Minister to move the motion for passing the Bill.

SRI K. CHANDRASHEKAR RAO :- Speaker Sir, with your permission, I beg to move:

"That the Telangana Appropriation Bill, 2019 (L.A. BILL NO.4 OF 2019) be passed."

MR.SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Appropriation Bill, 2019 (L.A. BILL NO.4 OF 2019) be passed."

(PAUSE)

The motion was carried and the Bill was passed.

MR.SPEAKER:- The statistics for the 2nd Session that was held from 22nd February, 2019 to 25th February, 2019 stands as follows:

Number of days for which the Assembly sat	... 3 days
Number of hours for which the assembly worked	... 10 hours 4minutes
Number of speeches made by the members	... 29
Number of Government Resolutions adopted	... 01
Number of Government Bills Introduced	... 04
Number of Government Bills Passed	... 04

Now, with the consent of the House, I adjourn the House *sine die.*

(Then the House adjourned *sine die* at 3.10 p.m.)

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."